


జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

NATIONAL NEWS CHANNEL TV6

సంపుటి : 05 సంచిక : 366 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం - 14 - జున్ - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


# తప్పుడు ప్రచారం మానాలి

- 'తల్లికి వందనంలో రూ. 13 వేలు ఇచ్చి, రూ. 2 వేలు నా ఖాతాలో పడ్డాయన్న వైసీపీ నేతలకు తీవ్ర పరిణామాలు తప్పవు'
- నా ఖాతాలో పడినట్లు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి ప్రకటన పసంహరించుకోవాలి
- అసత్య ఆరోపణలని గతంలో మాదిరి భరించేది లేదు
- నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదు
- ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్




'తల్లికి వందనంలో రూ. 13 వేలు ఇచ్చి రూ. 2 వేలు నా ఖాతాలో పడ్డాయన్న వైసీపీ నేతలకు తీవ్ర పరిణామాలు తప్పవు' అని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్. 'వైసీపీ ప్రచారం చేస్తున్నట్టుగా రూ. 2 వేలు నా ఖాతాలో పడినట్లు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి ప్రకటన ఉపసంహరించుకోవాలి. అలా చేయకుంటే వారిపై చట్ట ప్రకారం ముందుకెళ్తా. అసత్య ఆరోపణలని గతంలో మాదిరి భరించేది లేదు. నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదు'. అని లోకేష్ వైసీపీ దుష్ప్రచార మూకల్ని హెచ్చరించారు. అటు, ఉపాధ్యాయుల బదిలీలు సోమవారం కల్లా పూర్తి చేస్తామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. 'అందరి ఆమోదంతో అద్భుతమైన సంస్కరణలు తీసుకువచ్చాం. 'ఆంధ్రా మోడల్ ఎడ్యుకేషన్' దేశంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలువుతాం. ప్రజలందరూ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని

- మిగతా 2 లో

# అన్నదాత సుఖీభవ

## డేట్ ఫిక్స్

- రైతుల అకౌంట్లలో రూ.7000 వేయడానికి డేట్ ఫిక్స్
- అన్నదాత సుఖీభవ పథకం అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన
- కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ 20వ విడతకు సంబంధించిన నిధులను ఈనెల 20న విడుదల చేసేందుకు సిద్ధం
- అదే రోజున ఏపీ ప్రభుత్వం తొలి విడత అన్నదాత సుఖీభవ నిధులను (రూ.5వేలు) రైతుల ఖాతాల్లో జమ చేయనుంది




ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుతీరి ఏడాది పూర్తయింది. ఈ సమయంలో ఎన్నికల హామీల అమలుపైన వరుసగా నిర్ణయాలు తీసుకుంటుంది. తల్లికి వందనం పథకంను ప్రభుత్వం అమలు చేసింది అందుకు సంబంధించిన నిధుల విడుదలకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రైతులు ఎదురు చూస్తున్న అన్నదాత సుఖీభవ పథకంపై స్పష్టం వచ్చింది. అన్నదాత సుఖీభవ పథకం అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఈనెల 20వ తేదీనుంచి అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేద రైతు కుటుంబాలకు ఏడాదికి

- మిగతా 2 లో

## కుమారుడి అడ్మిషన్ కోసం పటాన్‌చెరు వెళ్లిన పవన్ కల్యాణ్?



**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పటాన్‌చెరు పర్యటన**

**ఇక్రిశాట్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్ సందర్శన**

**కుమారుడి అడ్మిషన్ కోసమే వెళ్లినట్లు వార్తలు**

**పాఠశాల సౌకర్యాలు, వివరాలపై ఆరా తీసిన పవన్**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ శుక్రవారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో పర్యటించారు. ఇక్కడ ఉన్న ప్రఖ్యాత ఇక్రిశాట్ క్యాంపస్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్ (ఐఎస్‌హెచ్)ను ఆయన సందర్శించడం చర్చనీయాంశంగా మారింది. తన కుమారుడు మార్క్ శంకర్ అడ్మిషన్ నిమిత్తమే పవన్ కల్యాణ్ ఈ

- మిగతా 2 లో

# ఎయిర్ ఇండియా ఫ్లైట్ బ్లాక్ బాక్సు లభ్యం

- ప్రమాద కారణాలు తెలిసే అవకాశం!
- అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనలో బ్లాక్ బాక్సు లభ్యం
- బ్లాక్ బాక్సు విశ్లేషణ ప్రారంభించిన విమాన ప్రమాద దర్యాప్తు బృందం
- ప్రమాదం జరిగిన 27 గంటల తరువాత ఓ భవనం పైకప్పు పై బ్లాక్ బాక్స్ గుర్తింపు




గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో కుప్పకూలిన ఎయిర్ ఇండియా విమానానికి సంబంధించిన అత్యంత కీలకమైన బ్లాక్ బాక్సు లభ్యం అయ్యింది. ప్రమాదం జరిగిన 27 గంటల తరువాత ఈ బ్లాక్ బాక్స్‌ను ఓ భవనం పైకప్పు పై గుర్తించినట్లు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) తెలిపింది. విమాన ప్రమాద ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 40 మంది, సిబ్బంది పౌరవిమానయాన శాఖ బృందాలతో కలిసి పనిచేస్తున్నట్లు ఏఏఐబీ వెల్లడించింది. అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి సంబంధించిన దర్యాప్తులో ఈ బ్లాక్ బాక్స్ అత్యంత కీలకం. అందుకే ఇది దొరికిన వెంటనే విమాన ప్రమాద దర్యాప్తు బృందం ఈ బ్లాక్ బాక్స్ విశ్లేషణను ప్రారంభించింది. గురువారం

- మిగతా 2 లో

## పఠాన్‌కోట్‌లో వాయుసేన హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్




ఎమర్జెన్సీగా ల్యాండ్ అయిన వాయుసేన అపాచీ హెలికాప్టర్

సాంకేతిక సమస్య తలెత్తడంతోనే ల్యాండింగ్

హాలెడ్ గ్రామంలోని ఖాళీ ప్రదేశంలో సురక్షితంగా దించిన పైలట్లు

# విమాన ప్రమాదంలో మృతుల గుర్తింపు కోసం డీఎన్ఏ టెస్ట్

- 72 గంటల తర్వాతే బంధువులకు అప్పగింత
- మృతదేహాలను గుర్తించడం కోసం బాధిత కుటుంబీకుల నుంచి డీఎన్ఏ నమూనాలు సేకరణ
- అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రి వద్ద మృతుల బంధువులు
- డీఎన్ఏ టెస్ట్ తర్వాతే తెలుస్తుందని ఆసుపత్రి వర్గాలు వెల్లడి
- ప్రస్తుతం 215 మంది బాధిత కుటుంబాలు తమను సంప్రదించారు



అహ్మదాబాద్‌లో విమానం కూలిన దుర్ఘటనలో మృతుల గుర్తింపు కోసం డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందు కోసం సివిల్ ఆసుపత్రిలో మృతుల కుటుం బీకుల నుంచి రక్త నమూనాలను సేకరి స్తున్నామని అహ్మదాబాద్ ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి ధనుంజయ్ ద్వివేది వెల్లడించారు. డీఎన్ఏ ప్రక్రియ పూర్తిచేసిన మృతదేహాలను బంధువులకు అప్పగి స్తున్నామని తెలిపారు.

**ఇప్పటి వరకు గుర్తించింది ఆరుగురినే!**

ఇప్పటివరకూ ఆరుగురి మృతదేహాల ముఖాలను గుర్తించి, వారి కుటుంబాలకు అప్పగించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ప్రస్తుతం 215 మంది బాధిత కుటుంబాలు తమను సంప్రదించారని, వారి నుంచి డీఎన్ఏ నమూనాలు సేకరిస్తున్నట్లు చిరాగ్ పోలీసు అధికారి గోసాయి వివరించారు. డీఎన్ఏ ప్రక్రియ పూర్తిచేసేందుకు దాదాపు 72 గంటల సమయం పడుతుందని ఆయన స్పష్టం చేశారు. మృతదేహాలను గుర్తించాక, శవపరీక్షలు నిర్వహించిన తర్వాత

- మిగతా 2 లో

# జూలై నాటికి సర్పంచ్ ఎన్నికలు !




స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు

రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది

లోకల్ బాడీ ఎన్నికలపై తాజాగా మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు

సర్పంచ్ ఎన్నికలను జూలైలో నిర్వహించబోతున్నాం, ఇందుకు

సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుంది

కొత్త, పాత నేతలు అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ

సమిష్టిగా పని చేయాలని పార్టీ శ్రేణులకు మంత్రి సీతక్క సూచన

# కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

- ఈ నెల 16న విచారణకు రావాలి
- ఫార్ములా ఈ రేసు కేసులో ఈ నెల 16న విచారణకు రావాలని నోటీసులు
- రెండోసారి కేటీఆర్‌ను ఏసీబీ విచారించనుంది
- మరోవైపు ఈడీ సైతం ఈ వ్యవహారంలో దర్యాప్తు చేస్తోంది



మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ- కేసులో 16న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఫార్ములా ఈ కేసులో రెండోసారి కేటీఆర్‌ను విచారించనుంది ఏసీబీ. ఫార్ములా ఈ- కేసులో గత నెల 28న విచారణకు హాజరు కావాలని మే 26న కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు నోటీసులు

- మిగతా 2 లో

## కేటీఆర్‌కు నోటీసులు, అందాల పోటీలపై స్పందించిన హరీశ్ రావు



**ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని తీవ్ర ఆరోపణ**

**ద్ర్యాప్తు సంస్థలను సీఎం రేవంత్ రెడ్డి దుర్వినియోగం చేస్తున్నారని వ్యాఖ్య**

**ఫార్ములా-ఈ తో రాష్ట్ర ప్రతిష్ఠ పెరిగిందని వెల్లడి**

**కాంగ్రెస్ అందాల పోటీలతో పరువు తీసిందని వ్యాఖ్య**

ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు జారీ చేయడంపై ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆయన

- మిగతా 2 లో

## మొదటిపేజీ తరువాయి

# పఠాన్‌కోట్‌లో వాయుసేన హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్




భారత వాయుసేనకు చెందిన అత్యాధునిక అపాచీ అటాక్ హెలికాప్టర్ పంజాబ్‌లో అత్యవసరంగా ల్యాండ్ అయింది. పఠాన్‌కోట్ సమీపంలోని ఒక గ్రామంలో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది. సాంకేతిక సమస్య తలెత్తినట్లు ప్రాథమికంగా తెలియడంతో, పైలట్లు ముందుజాగ్రత్త చర్యగా హెలికాప్టర్‌ను సురక్షితంగా కిందకు దించారు.పఠాన్‌కోట్ వైమానిక స్థావరం నుంచి గాల్లోకి ఎగిరిన కొద్దిసేపటికే హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో పైలట్లు అప్రమత్తమై, నంగాల్‌పూర్ పరిధిలోని హాలెడ్ గ్రామంలో ఉన్న ఒక ఖాళీ ప్రదేశంలో హెలికాప్టర్‌ను అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఈ ఘటన కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం కానీ వాటిల్లలేదని, అంతా సురక్షితంగా ఉందని అధికారులు స్పష్టం చేశారు.సమాచారం అందుకున్న వాయుసేన అధికారులు, సాంకేతిక నిపుణుల బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. హెలికాప్టర్ ఎందుకు అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చిందనే దానిపై భారత వాయుసేన ఇంకా అధికారికంగా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు.భారత వాయుసేనకు చెందిన హెలికాప్టర్లు అత్యవసరంగా ల్యాండ్ అవడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో గుజరాత్‌లోని జామ్‌నగర్ సమీపంలోని చెంగా గ్రామంలో వాతావరణం అనుకూలించకపోవడంతో వాయుసేనకు చెందిన ఒక హెలికాప్టర్‌ను ఇలాగే అత్యవసరంగా దించాల్సి వచ్చింది.అంతకుముందు, గత ఏడాది ఏప్రిల్‌లో లఢఖ్‌లో జరుగుతున్న సైనిక శిక్షణ విన్యాసాల సమయంలో ఇదే రకమైన అపాచీ హెలికాప్టర్ ఒకటి దెబ్బతినడంతో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అలాగే, 2024 మే నెలలో మధ్యప్రదేశ్‌లోని భింద్ జిల్లాలో ఒక వాయుసేన హెలికాప్టర్ సాంకేతిక సమస్య కారణంగా పొలాల్లో దిగింది.

# అన్నదాత సుఖీభవ డేట్ ఫిక్స్




రూ.15,000 నేరుగా నగదు మద్దతుగా అందించడానికి అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయనుంది. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో జమ చేయనుంది.కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ 20వ విడతకు సంబధించిన నిధులను ఈనెల 20న విడుదల చేసేందుకు సిద్ధమైంది. అదే రోజున ఏపీ ప్రభుత్వం తొలి విడత అన్నదాత సుఖీభవ నిధులను (రూ.5వేలు) రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. దీంతో మొత్తం రూ.7వేలు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి.

# కేటీఆర్‌కు నోటీసులు, అందాల పోటీలపై స్పందించిన హరీశ్ రావు




ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని, కేటీఆర్‌కు ఇచ్చిన తాజా నోటీసులే ఇందుకు నిదర్శనమని శుక్రవారం సామాజిక మాధ్యమం వేదికగా హరీశ్ రావు విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలు గురించి కేటీఆర్ నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని, ఆయన నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకే రేవంత్ రెడ్డి ఈ నోటీసులు పంపించారని హరీశ్ రావు ఆరోపించారు."రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలల పాలనలో డైవర్షన్ పాలిటిక్స్‌ను అమలు చేస్తూ బీఆర్ఎస్‌ను బద్నాం చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఎన్ని ప్రయత్నాలు చేసినా రేవంత్ రాజకీయ అరాచకత్వం గెలిచే ప్రసక్తే లేదు. రేవంత్ రెడ్డి డ్రామా, డైవర్షన్ రాజకీయాలు ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యాయి" అని తన పోస్టులో పేర్కొన్నారు.ఫార్ములా-ఈ రేసింగ్‌తో తెలంగాణ ప్రతిష్ఠ పెరిగిందని, పెట్టుబడులు కూడా వచ్చాయని హరీశ్ రావు గుర్తుచేశారు. ఇది రేవంత్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని ఆయన విమర్శించారు. "2000లో చంద్రబాబు ఫార్ములా వన్ కోసం కృషిచేసి నిర్వహించలేకపోయాడు. అలాంటిది కేటీఆర్ కృషి చేసి ఫార్ములా వన్ వంటి ప్రతిష్ఠాత్మక రేస్‌ను భారతదేశానికి, అందులోనూ హైదరాబాద్‌కి తీసుకొచ్చారు. ఎలక్ట్రిక్ వాహనాల మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తెలంగాణను మార్చేందుకు ఫార్ములా ఈ రేస్‌ను హైదరాబాద్‌లో నిర్వహించి పెట్టుబడులను ఆకర్షించారు. అమర్ రాజా వంటి కంపెనీలు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చాయి" అని హరీశ్ రావు వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించి రాష్ట్ర పరువును, దేశ పరువును మంటగలిపిందని హరీశ్ రావు విమర్శించారు. "అందాల పోటీతో లాభం లేదు కానీ రాష్ట్ర పరువు మాత్రం తీశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు, రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నందుకు కేటీఆర్‌కి ఏసీబీ నోటీసులు ఇచ్చారని స్పష్టమవుతున్నది. రేవంత్ రెడ్డీ.. నువ్వు ఎన్ని రకాలుగా వేధించినా నీ వైఫల్యాలను ఎండగట్టడం మాత్రం బీఆర్ఎస్ పార్టీ ఆపదు" అని హెచ్చరించారు.

# కుమారుడి అడ్మిషన్ కోసం పటాన్‌చెరు వెళ్లిన పవన్ కల్యాణ్?

పాఠశాలకు వెళ్లినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.కాగా, పాఠశాలలో అడ్మిషన్‌కు సంబంధించిన వివరాలను పవన్ అడిగి తెలుసుకున్నారని, అక్కడి సౌకర్యాలను కూడా పరిశీలించారని సమాచారం.ఇటీవల పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్‌లోని పాఠశాలలో అగ్నిప్రమాదం బారినపడిన విషయం తెలిసిందే. ఈ సంఘటన నేపథ్యంలోనే, కుమారుడి చదువుల కోసం హైదరాబాద్‌లోని ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే పటాన్‌చెరులోని ఐఎస్‌హెచ్‌ను ఆయన సందర్శించి ఉంటారని భావిస్తున్నారు.

# కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు



మొదటిపేజీ తరువాయి

జారీ చేశారు. అయితే, నెలాఖరులో అమెరికా, యూకే పర్యటన షెడ్యూల్ ఇప్పటికే ఖరారైనందున తిరిగి వచ్చిన తరువాత హాజరవుతానని, చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తానని కేటీఆర్ తెలిపారు. ఈ కేసులో గతంలోనే కేటీఆర్ సహా అప్పటి మున్సిపల్ శాఖ కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఏసీబీ విచారించింది. మరోవైపు ఈడీ సైతం ఈ వ్యవహారంలో దర్యాప్తు చేస్తోంది.సీఎం రేవంత్?కు కేటీఆర్ సవాల్ : ఏసీబీ నోటీసులపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఫార్ములా ఈ కేసులో ఈనెల16న ఏసీబీ విచారణకు సహకరిస్తానని, బాధ్యత గల పౌరుడిగా విచారణకు హాజరవుతానని తెలిపారు. పాలన చేతకాక ప్రజల దృష్టి మళ్లించే యత్నమని విమర్శించారు. ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్‌రెడ్డిను కూడా ఏసీబీ విచారిస్తోందని గుర్తు చేశారు. ఇద్దరం ఏసీబీ విచారణ ఎదుర్కొంటున్నామని, లై డిటెక్టర్ పరీక్షలకు తాను సిద్ధమని, మీరు సిద్ధమా? అని సవాల్ విసిరారు.జనవరిలో కేటీఆర్?ను విచారించిన ఏసీబీ : కారు రేసింగ్ కేసులో జనవరి 9న మాజీ మంత్రి కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను ఏసీబీ అధికారులు రికార్డు చేశారు. కేటీఆర్ ఇచ్చిన సమాచారం, ఇతరుల విచారణలో వెలుగు చూసిన అంశాలను క్రోడీకరించి తుది దశ దర్యాప్తు చేపట్టారు. అందులో భాగంగానే కేటీఆర్?ను రెండో సారి విచేరించేందుకు నోటీసులు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో 55 కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగినట్లు ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ ఏసీబీ కేసులో ముగ్గురు పేర్లను ఎఫ్ఐఆర్?లో చేర్చింది. ఏ1గా మాజీమంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.ఈ ఏడాది జనవరి 8న సీనియర్ ఐఏఎస్ అర్వింద్ కుమార్, జనవరి 9 మాజీమంత్రి కేటీఆర్, జనవరి 10న హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, జనవరి 18న గ్రీన్‌కో ఏస్ నెక్ట్స్‌జెన్ ఎండీ చలమలశెట్టి అనిల్‌కుమార్?లను ఏసీబీ అధికారులు విచారణ చేశారు. ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థ ప్రతినిధులను, సీఈవోను జూమ్ మీటింగ్ ద్వారా వర్చువల్‌గా అధికారులు విచారణ చేసి సమాచారాన్ని సేకరించారు.ఫైనల్ చర్యలు చేపట్టే దిశగా : రెండోసారి విచారణలో కేటీఆర్?ను ప్రశ్నించే అంశాలపై ఏసీబీ విస్తృత స్థాయి కసరత్తు చేస్తోంది. ఇప్పటి వరకు జరిగిన విచారణలో వెల్లడైన అంశాలు, వివిధ సంస్థలు, అధికారులు చెప్పిన అంశాలను క్రోడీకరించిన కొత్త ప్రశ్నలు రూపొందిస్తున్నారు. ఈ విచారణలో కేటీఆర్ చెప్పే అంశాలు, సమాధానాల ఆధారంగా మొత్తం కేసును ఓ కొలిక్కి తెచ్చేందుకు ఏసీబీ ప్రయత్నిస్తోంది. అందుకు అనుగుణంగానే ఫార్ములా ఈ కార్ రేసు ప్రతిపాదనలు, లండన్ కంపెనీతో సంప్రదింపులు, ఒప్పందాలు, చెల్లింపులకు సంబంధించిన పూర్తి పత్రాలను ఏసీబీ సేకరించింది.గతంలోనే ఈ కేసులో ఫిర్యాదుదారుడైన ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్, నిందితుడైన స్పెషల్ చీఫ్ సెక్రటరీ అర్వింద్‌కుమార్ ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించారు. తర్వాత కేటీఆర్ చెప్పిన సమాధానాలపై కొందరిని క్రాస్ వెరిఫికేషన్ కూడా చేశారు. అసలు ఫార్ములా-ఈ కార్? రేసు నిర్వహణకు ఎవరు ప్రతిపాదనలు తీసుకువచ్చారు? కారు రేసింగ్ వల్ల ప్రయోజనం ఏంటి? అనే కోణంలో కేటీఆర్ నుంచి గతంలో వివరాలు సేకరించారు. అయితే ఆయన చెప్పిన కొన్ని అంశాలను మిగిలిన వారు తోసిపిచ్చినట్లు సమాచారం. వాటిపైనే ఇప్పుడు ఏసీబీ తుది విచారణ చేపట్టింది. కేసులో విభిన్న కోణాలు, ప్రశ్నలు అన్నింటికీ లాజికల్ కంక్ల్యూజన్ తీసుకొచ్చి ఫైనల్ చర్యలు చేపట్టే దిశగా ఏసీబీ విచారణ సాగుతోంది.

# విమాన ప్రమాదంలో మృతుల గుర్తింపు కోసం డీఎన్ఏ టెస్ట్



మొదటిపేజీ తరువాయి

కుటుంబాలకు అప్పగిస్తామని ఆయన చెప్పారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. గురువారం అహ్మదాబాద్ సమీపంలోని వైద్య కళాశాల వద్ద విమానం కుప్పకూలిన వెంటనే భారీ పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి విమానంలోని ప్రయాణికుల మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. విమానంలోని ప్రయాణికులతో పాటు, ఆసుపత్రిలోని ట్రైనీ వైద్యులు, వారి కుటుంబ సభ్యులు సహా ఇతరులు మరణించారు. ఇంకా చాలా మంది గాయపడ్డారు. ఈ నేపథ్యంలో మృతదేహాలను గుర్తించడం కోసం బాధిత కుటుంబీకుల నుంచి డీఎన్ఏ నమూనాలు సేకరిస్తున్నారు.

**ఒక్కొక్కరిది ఒక్కో దీనగాథ**

రషీద్ పటేల్ తన మేనల్లుడు కోసం వెతుకుతున్నారు. ఇందుకోసం అతని సోదరి రక్త నమూనాలు ఇచ్చింది. రక్త నివేదిక వచ్చిన తరువాత మృతుడి మృతదేహం ఇస్తామని వైద్యులు తెలిపారు. భరూచ్ ప్రాంతానికి చెందిన ఆ యువకుడి వయస్సు కేవలం 25 ఏళ్లు. పై చదువుల కోసం అతను లండన్ వెళ్తూ, తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడని రషీద్ పటేల్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పాయెల్ బెన్ నిన్న మధ్యాహ్నం నుంచి తన తల్లి సరళాబెన్, మేనకోడలి కోసం వెతుకుతున్నారు. విమానం కూలిన సమయంలో ఆమె వంట చేస్తూ ఉన్నారు. ఈ సమయంలోనే ఈ విషాధకర ఘటన గురించి పాయెల్‌కు తెలిసింది.ప్రకాశ్ భాయ్ తన అల్లుడి కోసం ఆసుపత్రి వద్ద వేచి ఉన్నారు. నిన్న మధ్యాహ్నం ప్రకాశ్ తన అల్లుడిని విమానాశ్రయంలో దింపి, తరువాత ఇంటికి చేరుకున్నాడు. ఇంటికి రాగానే విమానం కూలిపోయిందనే వార్త వచ్చింది. ఇప్పుడు ఆయన సివిల్ ఆసుపత్రిలో మృతుడి రక్త నమూనాలు ఇచ్చారు. తన అల్లుడు 10 ఏళ్లుగా లండన్‌లో నివసిస్తున్నాడని, నిన్న ఇండియా నుంచి మళ్లీ లండన్ వెళ్తుండగా ఈ ఘోర ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడని ప్రకాశ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.నాగ్‌పూర్‌కు చెందిన మనీశ్ కామ్‌దార్ తన కుమార్తె, మనవడు, కుమార్తె అత్తగారి కోసం ఆసుపత్రి వద్ద నిరీక్షిస్తున్నారు. ఆయన ఇమ్మిగ్రేషన్ అధికారులపై అవినీతి ఆరోపణలు చేశారు. నా మనవడు రుద్ర నాగ్‌పూర్‌లో జన్మించాడు. కానీ పాస్‌పోర్ట్‌లో అతను బ్రిటీష్ పౌరుడిగా నమోదు అయి ఉంది. దీనిని ఆసరాగా తీసుకుని ఇమ్మిగ్రేషన్ అధికారులు మా నుంచి 1000 పౌండ్లు లంచం తీసుకున్నారు. ఆ తరువాత వారిని విడిచిపెట్టారు. అయితే ఇమ్మిగ్రేషన్ అధికారులు చట్టబద్ధంగా వ్యవహరించి, రుద్రను ఆపి ఉంటే, నా మనవడు ఇప్పుడు బతికి ఉండేవాడు అని మనీశ్ కామ్‌దార్ ఆవేదన వ్యక్తం చేశారు.ఎయిర్ ఇండియా కూలిపోయిన ప్రదేశంలో ఒక కుటుంబం టీ షాపు నడుపుతోంది. ప్రమాద సమయంలో 15 ఏళ్ల బాలుడు ఆకాశ్ అక్కడే ఉన్నాడు. దీనితో అతను మంటల్లో చిక్కుకుని మరణించాడు. అతనిని కాపాడడానికి వెళ్లిన తల్లి కూడా మంటల్లో చిక్కుకుంది. ప్రస్తుతం ఆమె ఐసీయూలో చికిత్స పొందుతోంది.ఈ విధంగా ఎవరిని కదిలించినా, వారి నుంచి ఓ కన్నీటి కథ బయటపడుతోంది. అక్కడ వాతావరణం చాలా భయంకరంగా, విషాధకరంగా ఉంది.

# ఎయిర్ ఇండియా ఫ్లైట్ బ్లాక్ బాక్సు లభ్యం

మొదటిపేజీ తరువాయి




గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది సేపటికే ఓ మెడికల్ కాలేజ్ హాస్టల్‌పై కుప్పకూలిపోయింది. దీనితో విమానంలోని ప్రయాణికుల్లో ఒకరు తప్ప అందరూ మరణించారు. మరోవైపు మెడికల్ కాలేజ్?కు చెందిన కొందరు వైద్య విద్యార్థులు సహా ఇతరులు ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈ ప్రమాదానికి గల కారణాలు ఇప్పటి వరకు తెలియరాలేదు. విమానంలో ఉండే బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని విశ్లేషిస్తేనే, ఈ ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు వీలుంటుంది.

బ్లాక్ బాక్స్ అంటే ఏమిటి?

ప్రతి కమర్షియల్ విమానంలో 2 బాక్స్‌లు ఉంటాయి. అందులో ఒకటి విమానం డేటాను రికార్డ్ చేస్తుంది. మరొకటి కాక్‌పిట్ వాయిస్‌ను రికార్డ్? చేస్తుంది. విమానాలకు ఏదైనా ప్రమాదం లేదా ముప్పు వాటిల్లినప్పుడు, అత్యవసర పరిస్థితిని తెలియజేస్తూ సహాయం కోసం 'మేడే మేడే' అంటూ సమీపంలోని ఏటీసీకి పైలట్ సందేశాన్ని పంపుతారు. ఈ సందేశంతోపాటు పైలట్ - కోపైలట్‌ల మాటలన్నీ డిజిటల్ ఫ్లైట్ డేటా రికార్డర్ (డీఎఫ్‌డీఆర్)లో రికార్డ్ అవుతాయి. ఈ డీఎఫ్‌డీఆర్‌నే సింపుల్?గా బ్లాక్‌బాక్స్ అని వ్యవహరిస్తారు.

మేడే కాల్ వచ్చాక ఏటీసీ ఏం చేస్తుంది?

అత్యవసరంగా విమాన ఇంజిన్ పనిచేయనప్పుడు, విమానం మంటల్లో చిక్కుకున్న సమయంలో, గాలిలో ఏదైనా పక్షిలాంటిది ఢీకొన్న సమయంలో, హైజాక్ సమయంలో కూడా మేడే కాల్‌ను పైలట్లు ఏటీసీకి పంపుతారు. మేడే మెసేజ్ అందిన వెంటనే ఏటీసీ స్పందిస్తుంది. విమానానికి ఏదో అత్యవసర పరిస్థితి వచ్చిందని అర్థం చేసుకొని ఎయిర్ పోర్టు రన్ వేను క్లియర్ చేస్తుంది. సమీపంలోని అంబులెన్స్ సర్వీసులు, అగ్నిమాపక దళాలను అప్రమత్తం చేస్తుంది.


# జూలై నాటికి సర్పంచ్ ఎన్నికలు !



మొదటిపేజీ తరువాయి

స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే లోకల్ బాడీ ఎన్నికలపై తాజాగా మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్ ఎన్నికలను జూలైలో నిర్వహించబోతున్నామని, ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుందని చెప్పారు. ఈ ఎన్నికల్లో అన్ని జీపీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని, అందుకోసం పార్టీలో కొత్త, పాత నేతలు అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ సమిష్టిగా పని చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ఎన్నికల నిర్వహణ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనతో భేటీ అయిన ఆయా జిల్లాల నేతలకు హింట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. జూలైలో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు అందుకు సిద్ధంగా ఉండాలని సూచించినట్లు ప్రచారం జరుగుతోంది. అందుకు అనుగుణంగా గత వారం నుంచి రాష్ట్ర మంత్రులు సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై ఫోకస్ పెట్టారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు తాము పాల్గొంటున్న సమావేశాల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల అంశాన్ని పదే పదే ప్రస్తావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించినట్లుగానే లోకల్ బాడీ ఎన్నికల్లోనూ గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. మంత్రుల నోట ఎన్నికల అంశం ప్రస్తావన పెరుగుతుండటంతో ఏ క్షణంలోనేనా నోటిఫికేషన్ రాబోతున్నదనే చర్చ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. ఎన్నికల నిర్వహణ విషయంలో ప్రభుత్వ కసరత్తు సైతం స్పీడప్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అధికారులకు ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం సైతం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తోంది. పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితా, సిబ్బంది కొరత లేకుండా చూసేలా చర్యలు తీసుకుంటోంది.

# తప్పుడు ప్రచారం మానాలి లేదంటే




మొదటిపేజీ తరువాయి

విజ్ఞప్తి. తల్లికి వందనం అర్హులు ఎంత మంది ఉంటే అంత మందికీ లబ్ది చేకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గత ప్రభుత్వం 42 లక్షల మందికి మాత్రమే అమ్మ ఒడి ఇచ్చింది. కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు పథకాన్ని వర్తింప చేస్తున్నాం. అర్హులు ఇంకా ఉన్నా ఇస్తాం'. అని లోకేష్ తెలిపారు.గత ప్రభుత్వం కంటే రూ.3,405 కోట్లు అదనంగా తల్లికి వందనం నిధులు ఖర్చుచేస్తున్నామని చెప్పిన లోకేష్.. 'ఇప్పటి వరకూ 18.55 లక్షల మంది లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అయ్యాయి. 9,600 పాఠశాలల్లో ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు విధానం పెంచాం. గత ప్రభుత్వంలో కేవలం 1,200 పాఠశాలల్లో మాత్రమే ఈ విధానం అమలై%శీ%ది. సాంకేతిక సమస్యలతో నిధులు జమ కాకపోతే వాట్సాప్ కంప్లైయింట్ ద్వారా దానిని పరిష్కరిస్తాం. 2 శాతం మంది తల్లుల అకౌంట్స్ ఇనాక్టివ్‌లో ఉన్నాయి. వారిని మెసేజ్ ద్వారా అప్రమత్తం చేశాం. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర ద్వారా పిల్లలకు స్కూల్ కిట్ అందచేత చేపట్టాం'. అని లోకేష్ వెల్లడించారు. ప్రభుత్వ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం సన్నబియ్యంతో పెడుతున్నామని లోకేష్ ఈ సందర్భంగా తెలియచేశారు.

# సంపాదకీయం

## విద్యాధామాల్లో రెక్కలు తెగుతున్న స్వేచ్ఛ

ప్రతి ప్రశ్నకు సమాధానం కోసం మనం ఎఐను ఆశ్రయిస్తున్నప్పుడు సరైన ప్రశ్న అడిగేందుకు ఎఐ సహాయాన్ని పొందలేమేూ? అశోక విశ్వవిద్యాలయ విద్యా కుటుంబానికి చెందిన బిభ్‌చందాని లేఖను చదివినప్పుడు నా మనసులో మెదిలిన మొదటి ఆలోచన అది. బిభ్‌చందాని బహిరంగంగా వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలతో నేను విభేదిస్తున్నప్పటికీ ఆయన లేఖను సానుభూతితో చదివాను. ప్రథమ శ్రేణి లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధిపరిచేందుకు, నిజంగా లాభాపేక్ష లేకుండా సకల వసతులు, సదుపాయాలు సమకూర్చిన అశోక విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు ప్రతి ఒక్కరి, ముఖ్యంగా దాని నుంచి తమ పిల్లలు లబ్ధి పొందుతున్న నా లాంటి తల్లిదండ్రుల గౌరవానికి సంపూర్ణంగా అర్హులు. బిభ్‌చందాని ఒక అస్పష్టమైన, తప్పుడు తార్కికతతో కూడిన ప్రశ్న అడగడం నాకు విచారం కలిగించింది. 'లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాలు అన్నీ స్వతస్సిద్ధంగా క్రియాశీలమైనవా? క్రియాశీలత వాటి ముఖ్య కర్తవ్యమా?' కాదు అనేదే దీనికి ఇవ్వగల సమాధానం. అన్ని విశ్వవిద్యాలయాలు ఒకేలా ఎలా ఉంటాయి? ఇతర విశ్వవిద్యాలయాలు వ్యవహరిస్తున్న తీరుతెన్నులు 'అశోక'కు ఆదర్శమూ, ప్రమాణమూ ఎలా అవుతాయి? ఏది ఏమైనప్పటికీ ఒక విశ్వవిద్యాలయం స్వాభావిక క్రియాశీలతతో వ్యవహరించడమంటే ఏమిటి? విశ్వవిద్యాలయం ఒక సంస్థగా క్రియాశీల కార్యకర్తగా వ్యవహరించడం హాస్యాస్పదంగా ఉండదూ? బిభ్‌చందాని ఈ ప్రశ్నను, తాను ధర్మకర్తగా ఉన్న విశ్వవిద్యాలయంలోని వందలాది అధ్యాపకుల%-% దేశంలోనే అత్యుత్తమమైనవారు%-% ను కాకుండా ఒక చాట్ బాక్స్‌ను అడగడం నన్ను విస్మయపరిచింది. బిభ్‌చందాని అడగవలసిన ప్రశ్నలు: లిబరల్ ఆర్ట్స్ విద్య తన స్వభావ రీత్యా ఏదో ఒక విధమైన క్రియాశీలతను ప్రోత్సహిస్తుందా? అయినప్పుడు లిబరల్ ఆర్ట్స్ విద్యను బోధించే విశ్వవిద్యాలయం ఆ క్రియాశీలతతో ఎలా వ్యవహరించాలి? సమాజాన్ని బాధిస్తున్న సమస్యలను విశ్వవిద్యాలయ పాఠ్యాంశాలు, బోధనా పద్ధతులలో చేర్చడం ద్వారా వాటి పరిష్కారానికి క్రియాశీలంగా పని చేయాలా? అటువంటి నిమగ్నతను కేంపస్ సంస్కృతిలో ప్రోత్సహించాలా? కేంపస్‌లోను, కేంపస్ వెలుపల అటువంటి క్రియాశీల కార్యకలాపాలలో పాల్గొనేందుకు అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బందిని అనుమతించాలా? ఇవన్నీ ఏ సంస్థకు అయినా, ముఖ్యంగా ఏ విద్యా సంస్థకు అయినా సాధారణ ప్రశ్నలే. ఉత్తమ విద్య ఏదైనా విద్యార్థులలో జిజ్ఞాసను పెంచాలి. ఉత్సుకత, ప్రశ్నించడం, విశాల దృక్పథం, విమర్శనాత్మక ఆలోచన, శ్రద్ధ, సృజనాత్మకతతో కూడిన విచారణ స్ఫూర్తిని పెంపొందించాలి. గ్రహించిన జ్ఞానాన్ని ప్రశ్నించడాన్ని, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అధికారాన్ని నిలదీయడాన్ని నేర్పాలి. విద్య స్వతస్సిద్ధంగా విధ్వంసకమైనదని బ్రెజీలియన్ విద్యావేత్త, తత్వవేత్త %ఃఖ్ఖుబశ్రీశీ ఖీతీవఅతీవ% అన్నారు. ఈ విద్యా ధర్మాన్ని లిబరల్ ఆర్ట్స్ విద్య మరింత ముందుకు తీసుకెళుతుంది. తమ విమర్శనాత్మక ఆలోచనను సొంత జీవితాలకు, సమాజానికి వర్తింపచేసేలా విద్యార్థులను పురిగొల్పుతుంది. అందుకు అవసరమైన శిక్షణనిస్తుంది. తమలోను, తోటివారిలోను ఉన్న దురభిప్రాయాలు, సమాజంలోని ఆధిపత్యవర్గాల ప్రత్యేక హక్కులను ప్రశ్నించేలా చేస్తుంది. ప్రొఫెసర్ అలీఖాన్ మహమూదాబాద్ లాంటి రాజనీతి శాస్త్ర విద్యార్థులు, అధ్యాపకులు ఈ విషయంలో మరింత ముందుంటారు. రాజకీయ అధికార ప్రాబల్య ప్రాభవాలను నిత్యం నిశితంగా ప్రశ్నించడం వారి మేధో కర్తవ్యం కదా. లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం దేనికైనా వేయవలసిన ప్రశ్న ఇది: 'తన బోధనకు ముందున్న పరిస్థితులు, బోధన పర్యవసానాలతో విశ్వవిద్యాలయం ఎలా వ్యవహరించాలి? ఈ విద్యను బోధించేవారు విమర్శనాత్మకంగా, నిష్పాక్షికంగా, విశాల దృక్పథంతో ఆలోచించగలిగినవారు అయినప్పుడే నాణ్యమైన లిబరల్ ఆర్ట్స్ విద్య సమకూరుతుంది. బోధనా సంస్థ భావాల స్వేచ్ఛా వినిమయాన్ని ప్రోత్సహించడమనేది కూడా చాలా ముఖ్యం. మానవీయ శాస్త్రాల విద్య సొంత నిర్ణయాలు తీసుకోగల సామర్థ్యమున్నవారిని, తమ విశ్వాసాలకు అనుగుణంగా నిజజీవితంలో ప్రవర్తించగల దృఢ వ్యక్తిత్వమున్న వారిని రూపొందించేదిగా ఉండాలి. వ్యక్తుల వాస్తవ జీవితాలు, సమాజ సమష్టి జీవితం సంక్లిష్టమైనవి. అవి విసిరే సమస్యలు, సవాళ్లను క్రియాశీలంగా ఎదుర్కొనేందుకు అనుమతించకుండా, అందుకు దోహదం చేయకుండా ఒక లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంతో సహా ఏ విశ్వవిద్యాలయమైనా తన విద్యా బోధన విధ్యుక్త ధర్మాన్ని పరిపూర్తి చేయగలదా? సమాజ సమస్యల పరిష్కారానికి క్రియాశీల కృషిని పౌర ధర్మంగా గౌరవించాలి. ఇదే క్రియాశీలత అయితే లిబరల్ ఆర్ట్స్ విద్య, క్రియాశీలత మధ్య బొడ్డుతాడు సంబంధమున్నదని గుర్తించాలి, అంగీకరించాలి. ఒక విశ్వవిద్యాలయం ఏదో ఒక తరహా పక్షపాతాన్ని పెంపొందించాలని నేను చెప్పడం లేదు. పోటీ దృక్పథాలు, భావజాలాలకు సమ ప్రాధాన్యం లభించేలా చూడాలి. మహమూదాబాద్ లాంటి అధ్యాపకుల రాజకీయ విశ్వాసాలు చర్చనీయాంశాలుగా ఉన్నంతవరకు అవి విద్యకు ఆటంకం కాబోవు. పక్షపాత దృక్పథంతో సిద్ధాంతాలను విద్యార్థుల మనసుల్లోకి ఎక్కించడం, వాటిని సహజ వివేకంగా ఆమోదించడం సరికాదు, అటువంటి క్రియాశీలతకు నియమ నిబంధనలు ఉండాల్సిన అవసరమున్నది. సంస్థాగత ప్రదేశాలలో ఏ తరహా, ఏ రీతి క్రియాశీలతను అనుమతించాలి, ప్రోత్సహించాలి అనే విషయమై విశ్వవిద్యాలయాలు స్పష్టమైన హద్దులు ఏర్పరచుకోవచ్చు. అయితే విమర్శనాత్మక ఆలోచనను, పౌర చర్య (సివిక్ యాక్షన్)ను వేరుపరచడం వల్ల లిబరల్ ఆర్ట్స్ విద్య పరమ లక్ష్యమే నిష్ఫలమవుతుంది. ప్రత్యామ్నాయ దృక్కోణాలను

# ఎవరెంత చెడగొట్టాలని చూసినా..!



ఎమర్జెన్సీ విధింపులో కీలక పాత్రధారైన సిద్ధార్థ శంకర్ రే, షా కమిషన్ ముందు ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చి బయటకు వస్తూ, అదే రోజు విచారణకు హాజరవుతున్న మాజీ ప్రధానికి ఎదురుపడి 'ఇవాళ మీరెంతో అందంగా కనపడుతున్నార'ని అనగానే, 'అవును నువ్వు ఎంత చెడగొట్టాలని చూసినా కూడా..' అని ఇందిరా గాంధీ ఘాటుగా బదులిచ్చి కమిషన్ విచారణ గదిలోకి వెళ్లిపోయిందట. బుధవారం బూర్గుల భవన్ ముందున్న రోడ్లన్నింటినీ ముంచేసిన జన ప్రవాహాన్ని గమనించిన తర్వాత కుసంస్కార సర్కార్ ఎన్ని విశ్వప్రయత్నాలు చేసినా, కేసీఆర్ కీర్తికి ఇసుమంత కళంకం కూడా అంటించజాలదని అర్థమైపోయింది. ఎర్రవల్లి నుంచి కేసీఆర్ వెళ్లకముందే బీఆర్‌కే భవన్ ముందు ఇసుకేస్తే రాలనంత జనం పోగయ్యారు. నినాదాలు చేస్తూ, మధ్యలో సర్కార్‌కు శాపనార్థాలు పెడుతూ ఊగిపోతున్నారు. ఆ జనంలో నాకెదురుపడ్డ కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల గ్రామం నుంచి వచ్చిన జములయ్య 'రైతు రెక్కల కష్టం చూసే సీఎం ఎవడైనా ఇట్ల కోడీకలు లెక్క పెడతడా?, ఒకవేళ పది పైన పడ్డ అటీటైందాన్ని సరిచేస్తడు గాని' అని విషాచరణ నడిపిస్తున్న రేవంత్ సర్కార్‌ను ఈసడించుకున్నడు. శ్రీశైలం జలాశయ బ్యాక్ వాటర్ ముంపు గ్రామమైన, ఎన్నో పోరాటాలు, సంచలన విషాదాల గతాన్ని కలిగిన సోమశిల నుంచొచ్చిన సీఎం సొంత జిల్లా సామాన్యుడెంత లోతుగా ఆలోచిస్తున్నాడో కదా?. అదీ జీవితం నేర్పిన అనుభవం, సంఘర్షణ అలవర్చిన పరిజ్ఞానం. అందుకే నీటి అవసరాన్ని ఒక్క వాక్యంలో వెల్లడించాడు. కేసీఆర్ ఘోష్ కమిషన్ విచారణకు హాజరవుతాడా లేదా? హాజరైతే ఏం చెప్తాడు? ఈ ఉబలాటం కాంగ్రెస్ పార్టీ పెద్దలకు మాత్రమే ఉండింది. ఏడాదిన్నరగా కమిషన్‌లపై ఆశలు పెంచుకొని, కాంగ్రెస్ సర్కార్ పెంచుకున్న రాజకీయ ఊహలను గమనించిన రాష్ట్రంలోని రైతులు మాత్రం పూర్తిగా భిన్నాభిప్రాయాన్ని స్థిరపరుచుకొని ఉన్నారు. అదే బూర్గుల భవన్ పరిసరాల్లో, తెలంగాణ రాష్ట్ర పల్లెల్లో బుధవారం ప్రస్ఫుటంగా కనిపించింది. అసలు తెలంగాణ భౌగోళికంగానే కాక సామాజికంగా కూడా దేశంలో భిన్నమైన చారిత్రక వాస్తవికతను కలిగి ఉన్నదని అర్థం చేసుకునే లోతైన దృక్పథం కాంగ్రెస్ సర్కార్‌కు ఎక్కడిది? అందుకే ప్రభుత్వ లక్ష్యాలు, పాలనా వ్యవస్థ నిర్వహణ తదితర మౌలిక అంశాల్లోనే తప్పటడుగులు వేసింది. కాకతీయులు ముందుచూపుతో నిర్మించిన తెలంగాణలో గొలుసుకట్టు చెరువుల వంటి నీటి వనరుల నిర్మాణాలను మనం మరే ఇతర రాష్ట్రాల్లో చూడలేం. కాళేశ్వరంపై ఏడాదిన్నర కాలంగా అనేక కోణాల్లో చర్చ జరిగింది. అలాగే మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలపైనా సర్కార్ ఎంత విష ప్రచారం చెయ్యాలో అంతా చేసేసింది. అన్నీ విన్న తర్వాతే, రెండు ప్రభుత్వాలను పోల్చుకున్న తర్వాతే ప్రజలు స్పష్టాతి స్పష్టంగా మళ్లీ కేసీఆర్ కావాలనే నిర్ణయానికి వచ్చేశారు. చెరువులు, వాటి దీర్ఘకాలిక ఆర్థిక, సామాజిక లక్ష్యాల పట్ల స్పష్టమైన శాస్త్రీయ దృక్పథం ఉందికాబట్టే ఆనాడే వ్యయాలు, లాభాల అంచనాల పరిధిని దాటి గొలుసుకట్టు చెరువులు నిర్మించారు. అవి సాధించిన దీర్ఘకాలిక ఫలితాలను ఏ లెక్కల్లో ప్రస్తుత సర్కార్‌లు అంచనా వేయగలవు? అవి ఏ ప్రభుత్వాలకు అందని, ప్రజల జీవితానుభవంలో ఇమిడిపోయిన అనునిత్య ఆధారిత నిర్మాణాలుగా మారాయి. కానీ, తెగిపోయిన, పూడిపోయిన ఏ కొన్ని చెరువులనో పరిగణనలోకి తీసుకొని కాకతీయుల శ్రమ వెనుక మరేదో ప్రయోజనం దాగి ఉన్నదని నిందించడం మూర?త్వమే అవుతుంది కదా! విజ్ఞులైన, జనాల పట్ల పట్టింపున్న కేసీఆర్ లాంటి పాలకులు మిషన్ కాకతీయ లాంటి పథకం ద్వారా తిరిగి వాటికి జీవం పోసి, కాళేశ్వరం వంటి వాటితో అమరత్వం కల్పించి, సామాజిక శాశ్వత సంపదగా స్థిరపరుస్తారు.అంతేకానీ, రేవంత్ సర్కార్‌లా సాంకేతిక లోపాలనో, ఒకటో రెండో నిర్మాణానంతర ప్రమాదాలనో అడ్డం పెట్టుకొని ప్రజల వారసత్వ వనరులను, నిర్మాణాలను శిథిలమయ్యేలా కుట్రలు చేయరు. రేవంత్ సర్కార్ ఎంచుకున్న విధ్వంసక విధానమే స్వల్పకాలంలో హాస్యాస్పద సర్కార్‌గా నవ్వులపాలైపోవడానికి కారణమైంది. చరిత్రలో చాలా ప్రభుత్వాలు పాలనలో విఫలమవుతుంటాయి కానీ, కాంగ్రెస్ గవర్నమెంట్ మాత్రం ఫెయిల్యూర్ గానే కాక, జనం దృష్టిలో జోకర్ గవర్నమెంట్‌గా ముద్రపడిపోయింది. సుదీర్ఘకాలం అమానవీయ ధోరణితో ఏలిన సర్కార్‌లు, తెలంగాణలో అమలుచేసిన విధ్వంసక నమూనా వల్ల ఎంత నెత్తురు పారిందో, ఎన్ని వేలమంది విలువైన జీవితాలను కోల్పోయారో నాయకులు మరిచిపోయినా ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరు. కొన్నిసార్లు జనాభిప్రాయంలో తొట్రుపాటు దొర్లొచ్చు కానీ బేరీజు వేసుకున్న తర్వాత స్థిరమైన అభిప్రాయానికే వస్తారు. దానివల్లనే మొన్న బూర్గుల భవన్ ముందు హుస్నాబాద్ నుంచి వచ్చిన లక్ష్మీ నారాయణ 'చేతబడి చేసినట్టు చెరువులు పాడుపడ్డ నాడు పడిన కష్టాలు కాంగ్రెస్ సర్కారొల్లకేం ఎరుక? కేసీఆర్ రాకుంటే తెలంగాణ వల్లకాడయ్యేపోయేది' అని మా అందరితో గట్టిగా అరుస్తూ పంచుకున్నాడు. ఆ మాటకొస్తే వానకాలం పంట పనులు ప్రారంభమైన సందర్భంగా పొలాల్లో, అవసరాలల్లో కలుస్తున్న గ్రామాలు కేసీఆర్ పేరు తీయకుండా ఒళ్లు వంచడమే లేదు. అదే సమయంలో హీరో గురించి చర్చిస్తున్న సందర్భంలో విలన్ వికృతాలు కూడా మాటల్లో దొర్లినట్టు రేవంత్ ప్రభుత్వ పనితనంపై కూడా ముచ్చటించుకుంటున్నారు. ఎక్కడ గుమిగూడినా గుడ్డి సర్కార్‌ను దునుమాడుతూనే ఉన్నారు. ఇటీవల సర్కార్ సన్నబియ్యం కోసం క్యూలో నిలబడిన రైతులు మూకుమ్మడిగా రేవంత్ రెడ్డి సర్కార్‌పై ఎలా దుమ్మెత్తి పోస్తున్నారో వాళ్ల మధ్యలో ఉండి విన్నొచ్చిన హాలియా మండల వాసి సైదులు మొన్న ఒక మిత్రుడి పెళ్లిలో వివరిస్తుంటే ఆశ్చర్యం కలిగింది. ఈ హస్తం ప్రభుత్వం ఏ తాయిలాలు పంచినా, విరిగిన ప్రజల మనసులను తిరిగి గెలుచుకోలేదన్నది క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎవరికైనా సులభంగానే అర్థమైపోతున్నది. రాష్ట్ర రైతుల అవసరాలను పట్టించుకోకపోగా, కేసీఆర్‌పై కక్షసాధింపు చర్యలకు దిగుతుండటం కూడా తెలంగాణ పల్లెల్లో ప్రభుత్వంపై వికారాన్ని పెంచుతున్నది. పైగా తుమ్మల వంటి అహంకార, పొంగులేటి వంటి అక్రమార్జిత మంత్రులు కాళేశ్వరం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలపై నిత్యం నోరు పారేసుకోవడం వల్ల కూడా ప్రజల్లో కాంగ్రెస్ సర్కార్‌పై వెగటు పెరగటానికి కారణం అవుతున్నాయి. కాళేశ్వరంపై ఏడాదిన్నర కాలంగా అనేక కోణాల్లో చర్చ జరిగింది. అలాగే మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలపైనా సర్కార్ ఎంత విష ప్రచారం చెయ్యాలో అంతా చేసేసింది. అన్నీ విన్న తర్వాతే, రెండు ప్రభుత్వాలను పోల్చుకున్న తర్వాతే ప్రజలు స్పష్టాతి స్పష్టంగా మళ్లీ కేసీఆర్ కావాలనే నిర్ణయానికి వచ్చేశారు. దేశంలో ఇందిరాగాంధీ, అద్వానీ, పీవీ, కరుణానిధి, ఎన్టీఆర్ అంతెందుకు మోదీ, అమిత్ షా ఇలా అనేకమంది నేతలు వివాదాస్పద తీవ్ర ఆరోపణలపై కమిషన్‌ల విచారణకు హాజరయ్యారు. బహుశా తొలిసారి బహుళ ప్రజా ప్రయోజన భారీ చారిత్రక పథకం అమలుపరిచి కేసీఆర్ కమిషన్ విచారణకు హాజరయ్యారు. జస్టిస్ షా కమిషన్ నుంచి రంజిత్ సింగ్ సర్కారియా కమిషన్ వరకు సాగిన విచారణలు లక్ష్యాలు ప్రత్యేకమైనవి. కానీ, తెలంగాణ రాష్ట్రంలో ఘోష్ కమిషన్ విచారణే సామాజిక, సామూహిక ప్రయోజనానికి, నేరాన్ని ఆపాదించే దిశగా నడుస్తున్నది. ఘోష్ కమిషన్ ఘోస్ట్ గవర్నమెంట్ కనుసన్నల్లోనే ఒకవేళ తుది నివేదిక రూపొందిస్తే, భవిష్యత్ సర్కార్‌లకు ఫ్యాక్షన్ సంస్కారాన్ని అందించిన అన్యాయ ప్రక్రియగా అపఖ్యాతి మూటగట్టుకుంటుంది. ఘోష్ కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరైన బుధవారం సాయంత్రమే ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో వెళ్లగక్కిన అక్కసును పరిశీలిస్తే, సర్కార్ విషాచరణ ఎవరికైనా అసహ్యం కలిగించకమానదు. ఈ తతంగాలెన్ని నడిచినా, తెలంగాణ తలరాతను మార్చిన నిర్మాతగా కేసీఆర్ చరిత్రను ఇంకా బలంగా చర్చలో ఉంచగలవే గానీ పలుచన చెయ్యజాలవు.

ఎమర్జెన్సీ విధింపులో కీలక పాత్రధారైన సిద్ధార్థ శంకర్ రే, షా కమిషన్ ముందు ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చి బయటకు వస్తూ, అదే రోజు విచారణకు హాజరవుతున్న మాజీ ప్రధానికి ఎదురుపడి 'ఇవాళ మీరెంతో అందంగా కనపడుతున్నార'ని అనగానే, 'అవును నువ్వు ఎంత చెడగొట్టాలని చూసినా కూడా..' అని ఇందిరా గాంధీ ఘాటుగా బదులిచ్చి కమిషన్ విచారణ గదిలోకి వెళ్లిపోయిందట. బుధవారం బూర్గుల భవన్ ముందున్న రోడ్లన్నింటినీ ముంచేసిన జన ప్రవాహాన్ని గమనించిన తర్వాత కుసంస్కార సర్కార్ ఎన్ని విశ్వప్రయత్నాలు చేసినా, కేసీఆర్ కీర్తికి ఇసుమంత కళంకం కూడా అంటించజాలదని అర్థమైపోయింది. ఎర్రవల్లి నుంచి కేసీఆర్ వెళ్లకముందే బీఆర్‌కే భవన్ ముందు ఇసుకేస్తే రాలనంత జనం పోగయ్యారు. నినాదాలు చేస్తూ, మధ్యలో సర్కార్‌కు శాపనార్థాలు పెడుతూ ఊగిపోతున్నారు. ఆ జనంలో నాకెదురుపడ్డ కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల గ్రామం నుంచి వచ్చిన జములయ్య 'రైతు రెక్కల కష్టం చూసే సీఎం ఎవడైనా ఇట్ల కోడీకలు లెక్క పెడతడా?, ఒకవేళ పది పైన పడ్డ అటీటైందాన్ని సరిచేస్తడు గాని' అని విషాచరణ నడిపిస్తున్న రేవంత్ సర్కార్‌ను ఈసడించుకున్నడు. శ్రీశైలం జలాశయ బ్యాక్ వాటర్ ముంపు గ్రామమైన, ఎన్నో పోరాటాలు, సంచలన విషాదాల గతాన్ని కలిగిన సోమశిల నుంచొచ్చిన సీఎం సొంత జిల్లా సామాన్యుడెంత లోతుగా ఆలోచిస్తున్నాడో కదా?. అదీ జీవితం నేర్పిన అనుభవం, సంఘర్షణ అలవర్చిన పరిజ్ఞానం. అందుకే నీటి అవసరాన్ని ఒక్క వాక్యంలో వెల్లడించాడు. కేసీఆర్ ఘోష్ కమిషన్ విచారణకు హాజరవుతాడా లేదా? హాజరైతే ఏం చెప్తాడు? ఈ ఉబలాటం కాంగ్రెస్ పార్టీ పెద్దలకు మాత్రమే ఉండింది. ఏడాదిన్నరగా కమిషన్‌లపై ఆశలు పెంచుకొని, కాంగ్రెస్ సర్కార్ పెంచుకున్న రాజకీయ ఊహలను గమనించిన రాష్ట్రంలోని రైతులు మాత్రం పూర్తిగా భిన్నాభిప్రాయాన్ని స్థిరపరుచుకొని ఉన్నారు. అదే బూర్గుల భవన్ పరిసరాల్లో, తెలంగాణ రాష్ట్ర పల్లెల్లో బుధవారం ప్రస్ఫుటంగా కనిపించింది. అసలు తెలంగాణ భౌగోళికంగానే కాక సామాజికంగా కూడా దేశంలో భిన్నమైన చారిత్రక వాస్తవికతను కలిగి ఉన్నదని అర్థం చేసుకునే లోతైన దృక్పథం కాంగ్రెస్ సర్కార్‌కు ఎక్కడిది? అందుకే ప్రభుత్వ లక్ష్యాలు, పాలనా వ్యవస్థ నిర్వహణ తదితర మౌలిక అంశాల్లోనే తప్పటడుగులు వేసింది. కాకతీయులు ముందుచూపుతో నిర్మించిన తెలంగాణలో గొలుసుకట్టు చెరువుల వంటి నీటి వనరుల నిర్మాణాలను మనం మరే ఇతర రాష్ట్రాల్లో చూడలేం. కాళేశ్వరంపై ఏడాదిన్నర కాలంగా అనేక కోణాల్లో చర్చ జరిగింది. అలాగే మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలపైనా సర్కార్ ఎంత విష ప్రచారం చెయ్యాలో అంతా చేసేసింది. అన్నీ విన్న తర్వాతే, రెండు ప్రభుత్వాలను పోల్చుకున్న తర్వాతే ప్రజలు స్పష్టాతి స్పష్టంగా మళ్లీ కేసీఆర్ కావాలనే నిర్ణయానికి వచ్చేశారు. చెరువులు, వాటి దీర్ఘకాలిక ఆర్థిక, సామాజిక లక్ష్యాల పట్ల స్పష్టమైన శాస్త్రీయ దృక్పథం ఉందికాబట్టే ఆనాడే వ్యయాలు, లాభాల అంచనాల పరిధిని దాటి గొలుసుకట్టు చెరువులు నిర్మించారు. అవి సాధించిన దీర్ఘకాలిక ఫలితాలను ఏ లెక్కల్లో ప్రస్తుత సర్కార్‌లు అంచనా వేయగలవు? అవి ఏ ప్రభుత్వాలకు అందని, ప్రజల జీవితానుభవంలో ఇమిడిపోయిన అనునిత్య ఆధారిత నిర్మాణాలుగా మారాయి. కానీ, తెగిపోయిన, పూడిపోయిన ఏ కొన్ని చెరువులనో పరిగణనలోకి తీసుకొని కాకతీయుల శ్రమ వెనుక మరేదో ప్రయోజనం దాగి ఉన్నదని నిందించడం మూర?త్వమే అవుతుంది కదా!

# మళ్లీ చేయి చాపుడేనా?



ఈయేడు కాలం జర జల్దే జేసేటట్టున్నది. ఆయిటి పూనంగ మల్ల రైతులు పత్తిత్తనాలకు, మక్కిత్తనాలకు దుకాణాలల్లకు ఉరుకాలే. కాలానికి ఎనుకకు పోకుండా ముందుబడి ఇత్తనాలు తేవాలంటే జేబుల గవ్వక్కలు ఉండాలే! కానీ, మల్లొచ్చే పంటకు పెట్టుబడి ఎట్ల తేవాల్నో తెలియక తెలంగాణ రైతన్న తండ్లాడుతుండు. కష్ట సమయంలో రైతు పెట్టుబడిసాయం కోసం ప్రభుత్వం మీద ఆశ పెట్టుకుందామన్న ఆదున్నది కేసీఆర్ ప్రభుత్వం కాదాయె. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నన్ని నాళ్లు, కరోనా కష్టకాలంలోనూ రైతుబంధు వేసిన్రు. ఆశలు చూపి అందలమెక్కిన రేవంత్‌రెడ్డి పాలనలో రైతన్నలకు దిక్కుమొక్కు లేకుండాపోయింది. గత రెండుసార్లు ఇచ్చామా అంటే ఇచ్చామన్నట్టు రైతు బంధు సాయం చేశారు. ఈసారి మొత్తానికే మంగళం పాడేందుకు సిద్ధమయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పుల విషపు కోరల్లో చిక్కుకొని ఉరికొయ్యలకు వేలాడిన తెలంగాణ రైతున్నలు ఎందరో. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అప్పులోనికి సరిపోలేదనే ఆవేదనతో పురుగు మందు డబ్బాలకు బలైన రైతుల దుస్థితిని ఉద్యమ నాయకుడు కేసీఆర్ కండ్లారా చూశారు. అందుకే స్వరాష్ట్రాన్ని సాధించాక రైతుబంధు పథకాన్ని ప్రారంభించారు. మొత్తంగా 11 విడతల్లో లక్షల మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ.72,910 కోట్లు జమచేశారు. నాడు బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఈ పథకంపై అవాకులు, చెవాకులు పేలారు. బడా రైతులకు ఎక్కువగా సాయం అందుతున్నదని విమర్శలు చేసినా.. 90 శాతం (42 లక్షలు) ఉన్న రెండెకరాల్లోపు సన్నకారు రైతులకు జరుగుతున్న మేలు వైపే కేసీఆర్ మొగ్గుచూపారు కేసీఆర్ రైతు బంధు పథకం రైతుల విషయంలో ముమ్మాటికీ గేమ్ ఛేంజరే. రైతు బంధు పథకం అమలు ద్వారా తెలంగాణల రైతులకు అప్పుల బాధలు తప్పాయని అనేక సర్వేలు, నివేదికలు చెప్పినయి. ఇంకా చెప్పాలంటే ప్రపంచ దేశాల్లో రైతుల సంక్షేమం కోసం తీసుకొచ్చిన 20 వినూత్న పథకాల్లో మన రైతుబంధు పథకం కూడా ఒకటని ఐక్యరాజ్య సమితి గుర్తించడం గర్వకారణం. పరాయి పాలనలో తెలంగాణ ఎవుసం ఆకలి చావులు, అప్పులు, ఆత్మహత్యలకు నిలయంగా చేసింద్రనే గదా నాడు కేసీఆర్ పోరాడారు. రాష్ట్రాన్ని సాధించి ఎవుసాన్ని బాగుచేసిన్రు. అప్పులు తెచ్చుకునే కాడి నుంచి అప్పులు ఇచ్చే కాడికి రైతన్నలను చేర్చిన్రు. అట్లాంటి మన తెలంగాణ ఎవుసాన్ని మార్పు పేరుతో కాంగ్రెస్ ఏమార్చింది. 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా ఇస్తానని నమ్మబలికి మోసం చేసింది. ఆఖరుకు మాటమార్చి ఇస్తామన్న రూ.12 వేలకు ఎగనామం పెట్టి నయవంచన చేస్తున్నది. గత అర్ధ శతాబ్దానికి పైగా తెలంగాణ వెనుకబాటుకు కారణమైన కాంగ్రెస్ మళ్లా ఇప్పుడు సంక్షోభం వైపునకు నడిపిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో రాష్ట్ర రైతాంగం మళ్లీ అప్పుల మొఖాన చూడాల్సిన పరిస్థితి వచ్చింది. లక్షల రైతు కుటుంబాలకు ధీమాగా మారిన పెట్టుబడి సాయాన్ని స్వార్థ రాజకీయాలకు బలిచేయడం సరికాదు. ఈ సీజన్‌లోనైనా అదును దాటకముందే పెట్టుబడిసాయం అందించాలె.

# సంపన్న దేశం- నిరుపేద ప్రజలు




భారత్ ఈ ఏడాది ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఐఎంఎఫ్ అంచనా వేస్తున్నది. ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉన్న జపాన్‌ను భారత్ దాటేస్తుందని ఓ నివేదికలో వెల్లడించింది. ఇదిలా ఉండగా నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ ఈ సరికే దాటేసిందని గతవారం ఓ ప్రకటన ఇచ్చేశారు. దీనిపై ఆర్థిక నిపుణులలో ఏకాభిప్రాయం లేదన్నది వేరే సంగతి. మోదీ అనుకూల జాతీయ మీడియాకు ఈ శషభిషలు ఏమీ ఉండవు కదా! దేశం ఓ గొప్ప ఆర్థిక మైలురాయి దాటేసిందని, ఏకంగా జపాన్‌నే 'ఓడించిందని' టాంటాం వేస్తున్నది. మోదీ 'విజన్-47' అప్పుడే ప్రభావం చూపుతున్నదని చర్చలతో, విశ్లేషణలతో ఆకాశానికెత్తుతున్నది. ఇదంతా పదకొండేండ్ల బీజేపీ పాలన వల్లే సాధ్యమైందంటూ ఊదరగొడుతున్నది. నాలుగో సంఖ్య చెప్తున్నది ఎంత? దాస్తున్నది ఎంత? సగటు భారతీయునికి దీనివల్ల దక్కేదేమిటి? 'మాది ఇంత గొప్ప ఆర్థిక వ్యవస్థ' అని జబ్బలు చరుచుకోవడం వరకు సరే. తలసరి ఆదాయం, మానవాభివృద్ధి సూచీ వంటి అంశాల్లోకి తొంగిచూస్తే కనిపించే వాస్తవాలు వేరేగా ఉన్నాయి. మన తలసరి జీడీపీ 2,500 డాలర్ల కంటే తక్కువగానే ఉన్నది. అగ్రస్థాయి ఆర్థిక వ్యవస్థల్లో ఇదే కనిష్ఠం కావడం గమనార్హం. అదే శిశు మరణాల రేటులో మాత్రం (24.5 శాతం) ఐదు అగ్రస్థాయి దేశాల్లో శిఖరాగ్రంలో ఉన్నాం. ఈ మధ్యకాలంలో మోదీనామిక్స్ అనే పదబంధాన్ని కొందరు ఉపయోగిస్తున్నారు. మోదీ హయాంలో అమలైన ఆర్థిక విధానాల సారాంశంగా వారు దీన్ని ఎంచుకొని ఉండవచ్చు. ఇంతకూ ఆ విధానాల రూపురేఖలు ఏమిటనేది పరిశీలిస్తే నిరాశాజనకమైన దృశ్యమే ఆవిష్కృతమవుతుంది. ప్రపంచ కుబేరుల సంఖ్యలో అమెరికా, చైనా తర్వాత భారత్ మూడవ స్థానాన్ని ఆక్రమిస్తున్నది. మరి అంతరాల మాటేమిటి? కుబేరుల సంఖ్యను బట్టి దేశ ప్రజల స్థితిగతులను అంచనా వేయలేం. జీడీపీ తలసరిలో మన ర్యాంకు 144. కొనుగోలు శక్తి అంతరాల్లో 127. మనం ఓడించామని ప్రచారం చేస్తున్న జపాన్‌లో తలసరి జీడీపీని మనం ఇప్పట్లో అందుకునే అవకాశమే లేదు. ప్రపంచ దేశాలతో పోలిస్తే మన సంపద భారీగా కనిపించవచ్చు. కానీ, తలాపిడికెడు అంటే మాత్రం ఎక్కడా నిలవలేం. సంపన్నులు మరింత సంపన్నులవుతుంటే, పేదలు మరింత పేదలవుతున్నారు. భారతదేశంలో దుర్భర పేదరికం దశాబ్ద కాలంలో 27.1 శాతం నుంచి 5.3 శాతానికి తగ్గిందని తాజాగా ప్రపంచ బ్యాంకు ప్రకటించడాన్ని కూడా కేంద్రప్రభుత్వం గొప్పగా చెప్పుకొంటున్నది. కానీ, రోజుకు 3 డాలర్ల కనీస ఆదాయం ఆధారంగా ఈ అంచనా వేస్తారనే సంగతి దాచేస్తున్నారు. డాలర్ రూ.80కి అటిటుగా అనుకున్నా రోజుకు 250 రూపాయలతో గౌరవప్రదమైన జీవితం సాధ్యమేనా అనేది ప్రశ్న. శిఖరాగ్రంలో ఉన్న ఒక శాతం సంపన్నుల దగ్గర 40 శాతానికిపైగా దేశ సంపద మూలుగుతున్నది. 10 శాతం దగ్గర అయితే 77 శాతం సంపద ఉన్నది. అట్టడుగుస్థాయిలోని 50 శాతం జనాభా దగ్గర 11 శాతం సంపద మాత్రమే ఉన్నది. సంపద పంపిణీలో దారుణమైన వ్యత్యాసాలు ఇంకా కొనసాగుతుండటం సంబురాలు చేసుకునే విషయమైతే కాదు.

## ప్రభుత్వ భూములను కాపాడండి

# అంటూ తహసిల్దార్ కు వినతి పత్రం



నల్లబెల్లి (కదిలించే వార్త) జూన్ 13: భూభారతి రెవెన్యూ సదస్సులో ప్రభుత్వ భూములను కాపాడండి అంటూ నల్లబెల్లి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు, నల్లబెల్లి గ్రామపంచాయతీ నిధులతో కొనుగోలు చేసిన భూములు ఊరికి నలు దిక్కుల ఉన్నటువంటి గ్రామపంచాయతీ భూములకు గాను హద్దులు ఏర్పాటుచేసి ఆయా సర్వే నంబర్ల అమ్మిన యజమానుల పేరు నుండి ప్రభుత్వ ఖాతాకు మార్చి ప్రభుత్వ భూములను కాపాడాలని చెప్పి నల్లబెల్లి తాసిల్దార్ వినతి పత్రం సమర్పించడం జరిగింది. అదేవిధంగా నల్లబెల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి సాధన సెల్ఫ్ ధర్మేందర్ కూడా చొరవ తీసుకొని సాధ్యమైనంత తొందరలో ప్రభుత్వ భూములను ప్రభుత్వ ఖాతాలోకి ఎక్కించి సరిహద్దు హద్దులను ఏర్పాటు చేయాలని కోరారు , గత కొన్ని సంవత్సరాల నుండి వాటి పైన దృష్టి సారించడం అనేది జరగలం లేదని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని చెప్పి చుట్టూ ఉన్న సరిహద్దుల మూలాలు అవేవి కనపడకుండా పోయేలా ఉన్నాయని, 1)ఆరోగ్య ఉప కేంద్రం 2)ఓల్డ్ బావి దగ్గర గల భూమి 3) రేవులకుంట చెరువు పక్కన గల డంపింగ్ యార్డ్ భూమి 4) ముసుకుల చంద్రయ్య పల్లెకు వెళ్లే దారిలో వాటర్ ట్యాంక్ దగ్గర భూములు ఉన్న వాటిని పరిగణలోకి తీసుకొని సాధ్యమైనంత తొందరలో ప్రభుత్వ ఖాతాలోకి మరియు కబ్జాలోకి తీసుకోవాలని నల్లబెల్లి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సామల సునీల్,పరికిరత్నం, లక్ష్మయ్య,మారేడుగొండ సాదా చారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# ఉచిత కంటి వైద్య మెగా శిబిరం

### డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు





పామిడి (కదిలించే వార్త) జూన్ 13: మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని బావసార క్షత్రియ కళ్యాణ మండపంలో పామిడి (15-06-25) తేదీ ఆదివారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కంటి జబ్బు కలిగిన వారు శిబిరంలో పాల్గొని బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి వైద్య నిపుణులచే కంటిపరీక్షలు చేపించుకోవచ్చునని, ఇందులో పాల్గొనదలుచుకున్నవారు ఆధార్ కార్డు జిరాక్స్ కాఫీ, రెండు పాస్ పోటోలు తీసుకొని రావాలన్నారు. కంటి ఆపరేషన్ కు ఎంపికైన వారిని అదే రోజున బెంగుళూరుకు బస్సులో ఉచితముగా తీసుక వెళ్లి మరోసారి ఆపరేషన్ తరువాత అదే బస్సులో ఉచితముగా పామిడికి చేరుస్తామన్నారు. బెంగళూర్ శంకర కంటి ఆసుపత్రిలోనే భోజన సౌకర్యము ఇతర సదుపాయాలు అన్ని ఏర్పాటు చేయడమైనదన్నారు. పామిడి మండలం తో పాటు చుట్టూ ప్రక్కల మండలాల కంటి జబ్బు వారు పాల్గొనవచ్చును అన్నారు. శిబిరంలో పాల్గొని వారు శుభ్రముగా తలంటు స్నానం చేసి ఉతికిన దుస్తులు ధరించి మూతికి మాస్క్ పెట్టుకుని రావలెనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరుపతి నాయుడు,లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘువీర్, శ్రీనివాసులు మరియులైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పాళ్యంలో ప్రభుత్వం

# సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీ



పామిడి (కదిలించే వార్త) జూన్ 13: మండలపరిదిలోని పాళ్యం గ్రామంలో రైతు సేవ కేంద్రం నందు కూటమి నాయకులు ఆదినారాయణ, రైస్ మిల్ శర్మాష్ వలి ఆధ్వర్యంలో సచివాలయం అగ్రికల్చర్ అధికారి రాధారాణి సమక్షంలో విత్తనవేరుశనగ కాయలు శుక్రవారం రైతులకుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్నదని, రాష్ట్రానికి సూపరిపాలన అందించిందన్నారు. రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందాలన్నదే కూటమిప్రభుత్వం ధ్యేయమన్నారు. రైతు బాగుంటే దేశం బాగుంటుందని, రైతు బాగుండాలని విత్తన వేరుశెనగ 40% సబ్సిడీతో పంపిణీ చేస్తున్నదన్నారు.కూటమి అభివృద్ధి సంక్షేమానికి,మిక్కిలి ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. ఇచ్చిన హామీల ప్రకారం సూపర్ సిక్స్ లో భాగంగా తల్లికి వందనం పథకం విడుదల చేశారు. త్వరలో రైతులకు పెట్టుబడి సహాయం కింద అన్నదాత సుఖీభవ పథకం అమలు పరుస్తామన్నారు.గత ప్రభుత్వం మాదిరి కాకుండా ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి 13,00రూపాయలు ప్రకారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ చౌదరి,శర్మాష్ వలి, తిరుపతయ్య, జయ, శ్రీనివాసులు,మల్లికార్జున, అగ్రికల్చర్ అసిస్టెంట్ రాధారాణి, సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకుడిగా

# ఏకు రవికుమార్ ఏకగ్రీవ ఎన్నిక




పరకాల (కదిలించే వార్త) జూన్ 13: హనుమకొండ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులుగా ఏకు రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగినది. శుక్రవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన జిల్లా 3వ మహాసభల్లో ఏకు రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు రవికుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ టిడబ్ల్యూజేఎఫ్ బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. పరకాల పట్టణానికి చెందిన ఏకు రవికుమార్ జిల్లా నాయకుడిగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పలు జర్నలిస్ట్ సంఘాల నాయకులు రవికుమార్ కు అభినందనలు తెలియజేశారు.

# యాంత్రికరణ ద్వారా రైతులకు ఎంతో ఉపయోగం

### యువ రైతుల బృందానికి అభినందనలు.

### టిడిపి నాయకులు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి



పులివెందుల (కదిలించే వార్త) జూన్ 13: నూతన సాంకేతికత, వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా రైతులకు సమయాన్ని, ఖర్చులను తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం చూపుతున్న చొరవ ప్రోత్సాహం రైతులు, యువ రైతులు ఉపయోగించుకోవాలి. వేంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా 9.80 లక్షల విలువ గల వ్యవసాయ డ్రోన్ పొందేందుకు బ్యాంకు ఋణ సదుపాయం పొంది మరియు రైతువాటా చెల్లించిన లింగాల మండలం ఇప్పట్ల గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రైతు మిత్ర గ్రూప్ సభ్యులకు పులివెందుల ఆర్డిఓ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులు, ఏ డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కూటమి పార్టీల నాయకులతో కలసి "కిసాన్ డ్రోన్"( డ్రాగో డ్రోన్స్ క్రిషి 3ప్రో ) అందించడం జరిగింది.ప్రభుత్వం తలపెట్టిన వ్యవసాయ యాంత్రీకరణలో బాగస్వామ్యమై నూతన సాంకేతికను అందిపుచ్చుకునేందుకు ముందడుగు వేసిన యువ రైతుల బృందానికి అభినందనలు. ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ ప్రోత్సాహం నిమిత్తం 80% ( దాదాపు 7.84 లక్షలు) సబ్సిడీ వ్యవసాయ శాఖ నుండి సహకారం అందిస్తుంది. డ్రోన్ టెక్నాలజీతో రైతులకు అండగా నిలవాలని, వ్యవసాయాన్ని సులువుగా, లాభదాయకంగా మార్చేదిశగా రైతులను ప్రోత్సహించాలనే కూటమి ప్రభుత్వం లక్ష్యానికి తొలి అడుగులు వేసిందని కావున రైతు బృందాలు, రైతు సంఘాలు ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని కొరడమైనది తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కార్యాలయ సిబ్బంది టిడిపి నాయకులు కొరియర్ ప్రసాద్ వేంపల్లి టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా టిడబ్ల్యూజేఎఫ్

**ఘనంగా టిడబ్ల్యూజేఎఫ్ తృతీయ మహాసభలు.**

**ఏకగ్రీవంగా హనుమకొండ జిల్లా నూతన కమిటీ ఎన్నిక.**

**అధ్యక్ష కార్యదర్శులుగా టీవీ రాజు గౌడ్, అంతడుపుల శ్రీనివాస్.**



హనుమకొండ (కదిలించే వార్త) జూన్ 13: తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ అండగా ఉంటుందని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య బి అన్నారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మూడవ మహాసభలు జరిగినవి . ఈ సభకు హనుమకొండ టీ డబ్ల్యూ జె ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు టీవీ రాజు గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మామిడి సోమయ్య, బి బసవ పున్నయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టులకు సంక్షేమం కోసం పాటుపడుతున్న ఒకే ఒక్క ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో ఉన్న మిగతా రెండు యూనియన్లు కన్నా మా టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కొందరు యూనియన్ నాయకులు మా యూనియన్ బలపడుతుందని ఈర్షతో మాపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు ఆ రెండు యూనియన్ల గత ప్రభుత్వానికి వంతపడితే ప్రస్తుత ప్రభుత్వానికి మరొక యూనియన్ వంత పాడుతుందని ఎద్దేవా చేశారు. జిల్లాలోని టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలోపేతం చేస్తున్న జిల్లా నాయకులను అభినందించారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవ పున్నయ్య మాట్లాడుతూ జర్నలిస్టులకు గత ప్రభుత్వం నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని జర్నలిస్టులకు అనేక సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని అన్నారు. కనీసానికి వర్కింగ్ జర్నలిస్టులకు కొత్తగా అక్రిడేషన్ ఇవ్వకుండా మూడు నెలలకు ఒకసారి స్టిక్కర్ పేరుతో కాలావన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమం గురించి ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా వెంటనే జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్ జారీ చేసి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ జాతీయ కార్యదర్శి ఆనందం మాట్లాడుతూ రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు అందరికీ 20 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టి డ బ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వివిధ సంఘ నాయకులు వెంటనే క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్షులు టీ.వీ.రాజు, కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, కోశాధికారి ఈసంపల్లి రమేష్, ఉపాధ్యక్షుడు దామెర రాజేందర్, సంయుక్త కార్యదర్శి మంద రాజేష్, ఈర్ల తిలక్, కార్యవర్గ సభ్యులు కొండ్రు దయాకర్, ఎల్లంకి జగదీశ్వర్, మారుపెద్ద శంకర్, కే. ప్రదీప్, డి. రవీందర్, ఏకు రవికుమార్, ఎం. ఎస్. రావు, సయ్యద్ అలీ, బొల్లెబోయిన రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీనితోపాటుగా నేషనల్ కౌన్సిల్ సభ్యుడు చుంచు ఐలయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బొక్క దయ సాగర్, పోలమారి గోపాల్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ అధ్యక్షుడు గూడెల్లి నాగేందర్, కార్యదర్శి దాసరి విజయ్ కుమార్, కోశాధికారి బానోత్ దేవేందర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కమిటీ అధ్యక్షుడిగా గిరెడ్డి అనిల్ రెడ్డి కార్యదర్శి దామర వెంకటేష్ కోశాధికారి గూగులోతు హుస్సేన్ నాయక్ నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య ప్రకటించారు.

## మనిషి సంపూర్ణ ఆరోగ్యం

# పొందాలంటే యోగ తప్పనిసరి

### పులివెందుల పురపాలక కమిషనర్ రాముడు



పులివెందుల (కదిలించే వార్త) జూన్ 13: ప్రతి మనిషి మానవ జీవితంలో ఆరోగ్యంగా జీవించాలి అంటే యోగ ఆసనాలు యోగ చేయడం వంటి దినచర్యగా పాటిస్తే ఆరోగ్యవంతులుగా జీవించవచ్చునని యోగ గురుజి వెంకటరామిరెడ్డి మరియు మున్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొంటూ 14 వ తారీకు నిర్వహించబోయే డెమో యోగ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరుకావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భముగా ఈ నెల 21న అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల ఆదేశాల మేరకు ప్రజల్లో యోగాభ్యాసం పట్ల అవగాహనను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నెల రోజుల యోగాంధ్ర కార్యక్రమం తేదీ: 21.05.2025 నుండి 21.06.2025 వరకు జరుపుచున్నారు. అందులో భాగముగా డెమో యోగా కార్యక్రమం మన పులివెందుల పురపాలక సంఘ పరిధిలోని ముద్దనూరు రోడ్డులోని వై. యస్. ఆర్ క్రీడా ప్రాంగణం లోని హాకీ మైదానం నందు తేదీ:14.06.2925న ఉదయం 6.00 గంటల నుండి 8.00 గంటల వరకు పట్టణ పుర ప్రముఖులు, సచివాలయ సిబ్బంది మరియు పట్టణ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని కమిషనర్ రాముడు తెలిపారు.

# శ్రీసిటీ-నాఫ్ ఇండియా పరిశ్రమకు 'గ్రీన్' గుర్తింపు

### - గ్రీన్‌కో సమ్మిట్ 2025 కార్యక్రమంలో అవార్డు బహుకరణ




శ్రీసిటీ (కదిలించే వార్త) జూన్ 13: శ్రీసిటీలోని నాఫ్ ఇండియా పరిశ్రమకు ప్రతిష్టాత్మక 'గ్రీన్' (పర్యావరణ హిత సంస్థ) గుర్తింపు దక్కింది. ఈ నెల 12న హైదరాబాద్‌లో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ నిర్వహించిన 'గ్రీన్‌కో సమ్మిట్ 2025' కార్యక్రమంలో ఈ అవార్డును నాఫ్ ఇండియాకు అందచేశారు. 12, 13 వ తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ అంతర్జాతీయ సదస్సులో నికర-సున్నా పరివర్తన, వృత్తాకార ఆర్థిక వ్యవస్థ, సుస్థిర అభివృద్ధి, %ూ×% తదితర రంగాలకు సంబంధించిన అంతర్జాతీయ నిపుణులు, పరిశ్రమ ప్రముఖులు, విధాన నిర్ణేతలు, ఆవిష్కర్తలు పాల్గొన్నారు.ప్రపంచవ్యాప్త మార్గదర్శకాలకు అనుగుణంగా అభివృద్ధి చేసిన గ్రీన్‌కో రేటింగ్ వ్యవస్థ ద్వారా వివిధ సంస్థల పర్యావరణ పనితీరును అంచనా వేస్తుంది.మరియు సహజ వనరుల సమర్థవంతమైన వినియోగం, కాలుష్య తగ్గింపు, స్థిరమైన పద్ధతులను ప్రోత్సహిస్తుంది. ఈ మేరకు గుర్తింపు పొందిన నాఫ్ ఇండియా, గ్రీన్ తయారీ, పర్యావరణ నిర్వహణలో తన నిబద్ధతను చాటుకుంది. తక్కువ-కార్బన్ ఉత్పత్తి పద్ధతులను వినియోగించి నాణ్యమైన నిర్మాణ సామగ్రి వినియోగంతో పాటు శక్తి మరియు నీటిని సమర్థవంతంగా కంపెనీ ఉపయోగించింది.దేశంలో పర్యావరణ స్పృహతో కూడిన మౌళిక సదుపాయాల కల్పనకు ఇది అద్దం పడుతోంది.నాఫ్ బృందాన్ని అభినందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి,ఈ గుర్తింపు శ్రీసిటీకి గర్వకారణం అంటూ తన సందేశంలో పేర్కొన్నారు. తాము ప్రోత్సహించే సుస్థిర పారిశ్రామిక అభివృద్ధి స్ఫూర్తిని ఇది ప్రతిబింబిస్తుందని వ్యాఖ్యానించారు. గ్రీన్ తయారీకి కొత్త ప్రమాణాలను పాటించడంలో ఇతర సంస్థలకు నాఫ్ ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.ఫోటో: 01 - ప్రతిష్టాత్మకమైన 'గ్రీన్‌కో' అవార్డును అందుకుంటున్న నాఫ్ ఇండియా, తెలంగాణ మరియు ఒరిస్సా) సేల్స్ హెడ్ నాగరాజు కట్టా

# కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సుభిక్షం

### టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి




వేంపల్లె (కదిలించే వార్త) జూన్ 13: కూటమి ప్రభుత్వ పాలనలో ఏడాది నుండి ప్రజలు సుభిక్షంగా ఉన్నారని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని అమ్మ నాన్న అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నందిపల్లెకు చెందిన మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి వృద్ధాశ్రమంలోని అనాథ వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నట్లు చెప్పారు. రాక్షస పాలన నుండి ప్రజలు విముక్తి అయ్యి ఏడాది అయ్యిందని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబు పరిపాలనే ఉండాలని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. చంద్రబాబుకు ప్రజల సహకారం కూడ ఉండాలని కోరారు. గతంలో అభివృద్ధి పనులు జరగాలంటే వారి స్వలాభం ఆశించి పనులు చేయడం జరిగిందని చెప్పారు. కూటమిలోని నాయకులు ప్రజల కోసం ఆలోచించిస్తున్నట్లు చెప్పారు. మంచి ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. గాలేరి - నగరికి కూడ రూ 1000 కోట్లు చంద్రబాబు ఇటివల ప్రకటించడం జరిగిందని చెప్పారు. త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకొంటున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం పాలనకు చెందిన ఏడాది కాలంలో ప్రజలకు జరిగిన మంచి పనులను తెలియ జేసేందుకు సంబరాలు చేయాలని సిఎం ఆదేశించడం జరిగిందని చెప్పారు. ఇందులో భాగంగానే టిడిపి నేత రామగంగిరెడ్డి వృద్ధులకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని చెప్పారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, ఎస్పీ శివకృష్ణారెడ్డి, తక్కెల షరీఫ్, మహమ్మద్ ఇనాయతుల్లా, వేమా కుమార్, గోగుల మల్లికార్జున, యాసిన్, గంగాధర్ రెడ్డి, రాహుల్ తో పాటు టిడిపి నేతలు పాల్గొన్నారు.

# అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థికి నగదు అందజేత



వేంపల్లె (కదిలించే వార్త) జూన్ 13: మండలంలోని పాములూరు జిల్లా పరిషత్ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన అమరావతి అనే విద్యార్థికి దాత శివశంకర్ రెడ్డి నగదు అందజేశారు. పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో పాములూరు ప్రభుత్వ పాఠశాలలో చదివే అలవలపాడు గ్రామానికి చెందిన కేశవరెడ్డి కుమార్తె అమరావతి అత్యధిక మార్కులు సాధించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం పాములూరు గ్రామానికి చెందిన దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి అనే దాత ప్రధానోపాధ్యాయురాలు సౌభాగ్య లక్ష్మి చేతుల మీదుగా విద్యార్థి అమరావతికి ప్రోత్సహం కింద నగదు అందించారు. 1988 నుండి పాములూరు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు శివ శంకర్ రెడ్డి ప్రోత్సాహక బహుమతి కింద నగదును అందజేస్తున్నట్లు ప్రధానోపాధ్యారాలు సౌభాగ్య లక్ష్మి తెలిపారు. దాతల సహకారాన్ని విద్యార్థులు ఎన్నడూ మర్చిపోరాదని అన్నారు. ఇలాంటి దాతలు ఉండడం వల్లే ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఎంతో ఆసరా ఉందన్నారు. దాతృత్వం అనేది ప్రతి ఒక్కరిలో రావాలన్నారు. అమరావతి అనే విద్యార్థిని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకుని రాబోవు పదోతరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి ఉపాధ్యాయులు ఉన్నారని కాబట్టి ప్రతి విద్యార్థి ప్రతి రోజు పాఠశాలకు వచ్చి విద్యను అభ్యసించాలని దాత శివశంకర్ రెడ్డి కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేసి పాఠశాలకు మంచి పేరు తేవాలని చెప్పారు. విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు కూడా ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యుడు గంగాధర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు నియోజకవర్గంలో విద్యుత్ సరఫరాల అంతరాయం



పులివెందుల (కదిలించే వార్త) జూన్ 13: పులివెందుల పట్టణం లోని 33/11 కె వి గవర్నమెంట్ హాస్పిటల్ సబ్ స్టేషన్ లో సబ్టేషన్ మెయింటినెన్స్ ఉన్న సందర్భంగా ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుంది. దయచేసి వినియోగదారులు సహకరించవలసినదిగా కోరుతున్నాను. విద్యుత్ శాఖ అధికారి ఏ ఈ ఈ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం ఉదయం 8 గంటల నుండి 12.00 గంటల వరకు 11 కె వి లైన్స్ క్రింద చెట్టు కటింగ్ కార్యక్రమం వున్నందున పెద్ద రంగాపురం సబ్ స్టేషన్ నుండి ఆర్ తుమ్మలపల్లి ఫీడర్, ఇండస్ట్రియల్ ఫీడర్. ఈ కొత్తపల్లి సబ్టేషన్ నుండి మోట్నూతలపల్లి ఫీడర్. నల్లపురెడ్డిపల్లి సబ్ స్టేషన్ నుండి నల్లగొండ వారి పల్లి పరిధిలోని గ్రామాలకు మరియు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు సప్లై లో అంతరాయం కలుగును, కావున దయచేసి ప్రజలు మరియు రైతులందరూ సహకరించవలసినదిగా విద్యుత్ శాఖ ఏఈ కే.రమేష్ తెలిపారు

## విద్యార్థుల అభ్యాసంలో

# ఉత్తమ మార్పు తీసుకురావడమే లక్ష్యం

### టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్



కడప (కదిలించే వార్త) జూన్ 13: కడప నగరంలోని గాంధీనగర్ మున్సిపల్ హై స్కూల్ నందు విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లను ప్రధానోపాధ్యాయులు నాగమణితో కలిసి టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల అభ్యున్నతి కోసం"సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర" పేరిట యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, బ్యాగ్, బెల్ట్, టై, షూ, డిక్షనరీతో కూడిన కిట్టు పంపిణీకి శ్రీకారం చుట్టడం సంతోషకరమని అన్నారు. నారా లోకేష్ విద్యాశాఖ మంత్రి అయ్యాక విద్యా వ్యవస్థలో నూతన సంస్కరణలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచారన్నారు. విద్యా సంవత్సర ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేసి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సౌకర్యాలు కల్పించారని కొనియాడారు. ప్రాథమిక పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టారన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం తల్లికి వందనం పథకం అమలు చేశామన్నారు.కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సాయి రెడ్డి, వంశీ, సుమంత్, హరి, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అనుమతులు లేకుండా నడుపుతున్న

# శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలి



### జిల్లా ఇంటర్మీడియట్

### కార్యాలయం ముందు ధర్నా

### ప్రోగ్రెస్ స్టూడెంట్స్ ఫెడరేషన్

కడప (కదిలించే వార్త) జూన్ 13: కడప జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయం ముందు ప్రోగ్రెస్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రోగ్రెస్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (పి.ఎస్.ఎఫ్ )రాష్ట్ర అధ్యక్షుడు కొండవటికంటినాగరాజు తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మాట్లాడుతూ కడపజిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి కార్పొరేట్ విద్యాసంస్థలుచదువు వ్యాపార కేంద్రంగా మార్చుకొని విద్యార్థులకు ఎటువంటి మౌలిక వసతులు కల్పించకుండా చదువును అంగట్లో అంగడి సరుకుల అమ్ముకుంటూ ఉంటే కనీసం ఇంటర్మీడియట్ అధికారులు అటువైపు చేసిన పాపానా పోలేదు. కడప నగరంలోని కోటిరెడ్డి సర్కిల్ దగ్గర ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ కనీసం పార్కింగ్ ప్లేస్, క్రీడా మైదానం, కూడా లేకుండా నిబంధనలకు విరుద్ధంగా కళాశాల ముగిసిన వెంటనే విద్యార్థులు తమ ఇళ్లకు వెళ్లాలి అనుకుంటే అక్కడ చిన్న దారిలో నుండి విద్యార్థులు రావడానికి చాలా కష్టం అవుతుంది నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం అయినందువలన మరియు వాణిజ్య కార్యకర్తలు ఉన్నచోట కళాశాలలు నడుపుతూ ఉంటే అధికారులు పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్న తీరు చాలా ఆశ్చర్యానికి గురిచేస్తుంది శ్రీ చైతన్య,నారాయణ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలి అని విద్యార్థులను క్రీడల వైపు కన్నెత్తి చూడకుండా యంత్రాల్లాగా తయారు చేస్తున్న శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థలకు విద్యాశాఖ అధికారులు అమ్ముడుపోయారా అని ఈ సందర్భంగా మేము అడుగుతున్నాం. విద్యా సంవత్సరం మొదలయ్యి దాదాపు పది రోజులైనా కూడా ఇంతవరకు ఏ కళాశాలకు వెళ్లి తొంగి చూసిన దాఖలాలు లేవు. విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకపోతే శ్రీ చైతన్య విద్యాసంస్థలపై జిల్లా వ్యాప్తంగా ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పి.ఎస్.ఎఫ్. నాయకులు శ్రీనాథ్, వెంకటేష్, ప్రవీణ్, నరసింహ హరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గాయపడిన పారిశుద్ధ్య కార్మికుని పరామర్శించిన ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) జూన్ 13:** అనంతపురం నగరపాలక సంస్థలో పారిశుద్ధ్య కార్మికుడు సుంకన్న ప్రమాదవశాత్తు జరిగిన ఆక్సిడెంట్ లో గాయపడి ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, విషయం తెలుసుకున్న వెంటనే అనంతపురం నియోజకవర్గ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆసుపత్రిలో పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. పారిశుధ్య కార్మికుడికి భరోసా కల్పిస్తూ అండగా ఉంటానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ ఇచ్చారు.

# శాంత్రి భద్రతలు, అరాచక శక్తుల విషయంలో రాజీ వద్దు

## 4వ పట్టణ నూతన సీఐ జగదీష్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన

### ఎమ్మెల్యే దగ్గుపాటితో మర్యాదపూర్వకంగా భేటి అయిన సీఐ జగదీష్



అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) జూన్ 13:** శాంతి భద్రతల పరిరక్షణ, అరాచక శక్తులను కట్టడి చేయడంలో ఎక్కడా రాజీ పడవద్దని 4వ పట్టణ సీఐ జగదీష్ కు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. తాజాగా ఆయన సీఐగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వచ్చి.. మర్యాదపూర్వకంగా కలిశారు. 4వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న అంశాల గురించి చర్చించారు. ఎక్కడైనా సరే అధికార పార్టీ పేరు, నా పేరు చెప్పి హద్దులు మీరితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తి స్వేచ్ఛగా పని చేయవచ్చన్నారు. నేరాల నియంత్రణపై ప్రత్యేక ఫోకస్ చేయాలని సీఐ జగదీష్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

# హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్



ఆత్మకూర్ /**(కదిలించే వార్త) జూన్ 13:** హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా స్నేహ శబరీష్ శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన నూతన కలెక్టర్ స్నేహ శబరీష్ కు జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జడ్పీ సీఈవో విద్యాలత, ఇతర శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా..చల్లా ధర్మారెడ్డి..



ఆత్మకూరు /**(కదిలించే వార్త) జూన్ 13:** పరకాల నియోజకవర్గం గీసుగొండ మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పసుల పరశురాములు కొద్దిరోజుల క్రితం రోడ్డుప్రమాదంలో గాయపడగా నేడు వారి నివాసంకి వెళ్ళి పరామర్శించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి .ఈ సందర్భంగా ప్రమాదం గల కారణాలను,ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని మాజీ ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న సుభాష్ గాయత్రి కళాశాలపై చర్యలు తీసుకోవాలి

## ఏ.ఐ.ఎస్.బి, పి.ఎస్.యూ



కడప **(కదిలించే వార్త) జూన్ 13:** బద్వేల్ పట్టణంలో ఉన్న సుభాష్ గాయత్రి కళాశాల నిబంధనలకు విరుద్ధంగా కో ఎడ్యుకేషన్ కళాశాల అయితే కేవలం గర్ల్స్ కళాశాల అని ప్రచారం చేస్తూ బాలికలకు మాత్రమే తరగతులు నిర్వహించడం ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలకు విరుద్ధం అని కావున ఆ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఏ.ఐ.ఎస్.బి, పి.ఎస్.యూ ఆధ్వర్యంలో కడప అర్.ఐ.ఓ వెంకట సుబ్బయ్య గారికి పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్, పి.ఎస్.యూ జిల్లా కార్యదర్శి గోపి లు మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలోని సుభాష్ గాయత్రి కళాశాల కు కో-ఎడ్యుకేషన్ అనుమతి ఉంటే కళాశాల యాజమాన్యం అందుకు భిన్నంగా గర్ల్స్ కళాశాల అంటూ ప్రచారం చేస్తూ అడ్మిషన్లు నిర్వహిస్తూ తరగతులు నిర్వహిస్తున్న కూడా ఇంటర్మీడియట్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. గతంలో కూడా ఈ కళాశాలపై ఫిర్యాదు చేసిన కూడా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే కళాశాల యాజమాన్యం యదేచ్ఛగా గర్ల్స్ కళాశాల అని ప్రచారం చేస్తూ తరగతులు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా గర్ల్స్ కి తరగతులు నిర్వహిస్తున్న సుభాష్ గాయత్రి కళాశాల పై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

# కమలాపురం నియోజకవర్గాని సింగపూర్ సిటీ చేస్తా అన్నావు.. ఏం చేశావు

## టిడిపి ఎస్సీ సెల్ నాయకులు....



కడప **(కదిలించే వార్త) జూన్ 13:** 10 సంవత్సరాలుగా రవీంద్రనాథ్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉండి ప్రజలకు నీవేం చేశావు. కమలాపురాని సింగపూర్ సిటీ చేస్తా అన్నావు చేసావని టిడిపి ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు పుల్లగూర శ్రీనివాసులు విమర్శించారు. శుక్రవారం ఈ సందర్భంగా కమలాపురం టిడిపి పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో మోసం చేసింది అని చెప్పడానికి రవీంద్రనాథ్ రెడ్డి సిగ్గుండాలి అన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో మీ మేనల్లుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దళితులను చంపడం తప్ప దళిత అభివృద్ధికి ఏమన్నా చేశారా చెప్పండన్నారు.కమలాపురం నియోజకవర్గం అభివృద్ధి చేసి సింగపూర్ సిటీ చేస్తా అన్నావు. ఎంతవరకు చేశావని ప్రశ్నించారు. మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన మాట నిలెట్టుకోవాలని అన్ని విధాల కృషి చేసి ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. ఏమీ చేయలేదని రవీంద్రనాథ్ రెడ్డికి సిగ్గుండాలి విమర్శించారు. మీ మేనల్లుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కమలాపురం నియోజకవర్గాన్ని ఎంత అభివృద్ధి చేశారో మీరు చెప్పగలరా అని పుల్లగూర శ్రీనివాసులు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మేనల్లుడు అని చెప్పుకొని అధికారులను భయభ్రాంతులకు చేయడం తప్ప నియోజకవర్గ ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు.మా నాయకులు ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, లక్ష్మారెడ్డిలు నియోజకవర్గంకు తాగు, సాగు నీరు తెచ్చారన్నారు. ఇప్పటికీ ప్రజల పక్షాన ఉండే మా నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్, ఉపాధ్యక్షులు మెరైన్ కమలాపురం మండలం ఎంపీసీఎల్ అధ్యక్షులు రఘు, కార్యదర్శి బాబు, యస్సి నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల జాతర...

### అనంతపురంలో మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

### యువతీ యువకులతో కిక్కిరిసిన ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం

### 5వేల ఉద్యోగాలకు రిజిష్ట్రేషన్, 3500మంది హాజరు, 1450మందికి ఉద్యోగాలు

### నియామక పత్రాలతో సంబరంగా యువత

### ప్రభుత్వానికి, ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞతలు

### ఇక నుంచి ప్రతి 3నెలలకు ఒకసారి జాబ్ మేళా

### 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమన్న ఎమ్మెల్యే దగ్గుపాటి





అనంతపురం అర్బన్,**(కదిలించే వార్త) జూన్ 13:** అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఉద్యోగాల జాతర కనిపించింది. ఎమ్మెల్యే దగ్గుపాటి సారథ్యంలో స్కిల్ డెవలప్మెంట్, సీడాప్ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం కిక్కిరిసిపోయి కనిపించింది. ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని ముందుగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. మొత్తం 5వేల ఉద్యోగాలకు యువతీ, యువకులు రిజిస్ట్రేషన్ చేసుకోగా.. 3500మంది జాబ్ మేళాలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. కేవలం అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచే కాకుండా ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. మొత్తం



60 కంపెనీలు ఉద్యోగాల కల్పనకు ముందుకొచ్చాయి. ఉదయం నుంచి సాయంత్రం ఇంటర్వ్యూల ప్రక్రియ వేగంగా సాగింది. మొత్తం 1450మందికి ఉద్యోగాలు వచ్చాయి. జాబ్ మేళా అనంతరం సాయంత్రం ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రతి ఒక్క అభ్యర్థి భోజన సౌకర్యం కల్పించారు. అలాగే కంపెనీ ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలతో పాటు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదల, తపన ఉంటే ఏదైనా సాధించవచ్చని.. 1998లో నేను రెండున్నర వేల వేతనంలో ఉద్యోగంలో చేరానని.. ఇప్పుడు 1500మంది ఉద్యోగులు పని చేస్తున్నారన్నారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన తాను ఇంత సాధించానన్నారు. విధి నిర్వహణంలో రాత్రి 1గంట వరకు మేల్కొన్న తెల్లవారుజామున 4.45కి లేచి తన కార్యకలాపాలు ప్రారంభిస్తానన్నారు. గత ఐదేళ్లలో జరిగిన నష్టాన్ని నివారిస్తూ రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. అందుకే ఈ ఏడాది కాలంలోనే 7లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయని 7 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఐటీ, ఫార్మా, మ్యానిఫ్యాక్చరింగ్ యూనిట్లు ఏర్పాటు చేశారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 20లక్షల ఉద్యోగాల కల్పిస్తామన్నారు. కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాకు ఆటోమొబైల్, సోలార్ ఇతర పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో ఇంటింటికీ ఒక సాఫ్ట్ వేర్ ఉండేలా చేశారని.. ఇప్పుడు ఇంటింటికీ ఒక ఎంటర్ ప్రెన్యూర్ కావాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. జిల్లాలో ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించి పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు వివరించారు. జిల్లా కేంద్రంలో నిరుద్యోగ యువత ఎక్కువగా ఉన్నారని అందుకే సుమారు



60కంపెనీలతో ఈ జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. ఇక నుంచి ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీడీఎం సూర్యనారాయణ, ప్రతాపరెడ్డి, నారాయణస్వామి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ, డి ఆర్ డి ఏ పి డి శైలజ, కమిషనర్ బాలస్వామి, కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



**వాయిస్ లు**

లక్ష్మీ( రెడ్డీస్ ల్యాబ్ ప్రతినిధి) - మేము చాలా చోట్ల జాబ్ మేళాలకు హాజరవుతుంటాం. కానీ ఈ స్థాయిలో జాబ్ మేళా ఎక్కడా నిర్వహించలేదు. ఇక్కడికి వచ్చిన యువతతో పాటు తమకు కూడా అన్ని సౌకర్యాలు కల్పించారు. ఇలాంటి ఏర్పాట్లు ఉంటే మేము ఎప్పుడైనా జాబ్ మేళాలో పాల్గొనేందుకు ముందుకొస్తాం. ఇంతటి చక్కటి ఏర్పాట్లు చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు కృతజ్ఞతలు వరలక్ష్మి(ఉద్యోగం వచ్చిన చంద్రహసిని తల్లి) మా కుమార్తెకు ఉద్యోగం రావాలని చాలా కోరుకున్నాను. ఇక్కడికి వచ్చిన తర్వాత ఎలా ఉంటుందో అనుకున్నాను. కానీ చక్కటి ఏర్పాట్లు చేయడమే కాకుండా చాలా కంపెనీలు వచ్చాయి. మా కుమార్తెకు ఉద్యోగం కూడా వచ్చింది. ఇంత మందికి భోజనం పెట్టి.. జాబ్ మేళా నిర్వహించడం మామూలు



విషయం కాదు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు పవన్ కుమార్ (నార్పల మండలం) నేను నార్పల మండలం నుంచి వచ్చాను. గతంలో చాలా చోట్ల ఉద్యోగాల కోసం ప్రయత్నించాను కానీ రాలేదు. ఇక్కడ మంచి కంపెనీలు వచ్చాయి. తొలి ఇంటర్వ్యూలోనే ఉద్యోగం వచ్చింది. బెంగళూరులో ఉద్యోగం అని చెప్పారు. చాలా సంతోషంగా ఉంది. ఇలాంటి అవకాశం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు రవిచంద్ర-(కళ్యాణదుర్గం) నేను కళ్యాణదుర్గం మండలం నుంచి వచ్చాను. ఇక్కడ ఆల్ట్రస్ట్ కంపెనీలో ఉద్యోగం కోసం ఇంటర్వ్యూలో పాల్గొన్నాను. నాకు ఉద్యోగం వచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది. కరవు ప్రాంతంలో ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. ఎంతో మంది యువతకు ఉపయోగపడే విధంగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు. చంద్రహాసిని- నేను గతంలో ఉద్యోగాల కోసం చెన్నై, బెంగళూరుకు వెళ్లాను. కానీ ఉద్యోగం రాలేదు. డబ్బు కూడా బాగా ఖర్చైంది. మా క్వాలిఫికేషన్ తగిన విధంగా రెడ్డీస్ ల్యాబ్ లో ఉద్యోగం వచ్చింది. ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు. రేఖ- నేను డిగ్రీ పూర్తి చేశాను. గత కొన్ని రోజులు ఉద్యోగం ప్రయత్నిస్తున్నాను. ఆర్ట్స్ కళాశాలలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో జాబ్ మేళా ఉందని పేపర్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్నాను. ఇక్కడికి వచ్చాక మంచి కంపెనీలో ఉద్యోగం వచ్చింది. ఎమ్మెల్యే దగ్గుపాటికి మా ప్రత్యేక కృతజ్ఞతలు. ఇలాంటి మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి మా లాంటి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుకుంటున్నాను.

# రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరములకు పెంపు,

### గ్రాడ్యుటి 1,50,000/-లకు

### మెటర్నటీ సెలవులకు జీవో ఇవ్వాలి.

### జిల్లా గౌరవాధ్యక్షులు గుంటి వేణుగోపాల్,

### శ్రామిక మహిళా ఫోరం జిల్లా కన్వీనర్ ఎన్ విజయలక్ష్మి, డిమాండ్.





కడప **(కదిలించే వార్త) జూన్ 13:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వాటికి జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా సమితి పిలుపుమేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరిగినది. నిరా హారదీక్ష శిబిరాన్ని జిల్లా శ్రామిక మహిళాపురం కన్వీనర్ ఎన్. విజయలక్ష్మి , ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగ సుబ్బారెడ్డి దీక్షలోకూర్చున్న ఆశా కార్యకర్తలకు రిబ్బన్ కండువాలు వేసి శిబిరాన్ని ప్రారంభించి అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఎన్ విజయలక్ష్మి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి , ఏఐటియు జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 62 సంవత్సరములకు రిటైర్మెంట్ వయసు పెంపు, గ్రాడ్యుటి లక్షల 50 వేల రూపాయలు, మెటర్నిటీ సెలవులు వాటికి మూడు నెలలు అయినా ఇంతవరకు జీవోలు జారీ చేయ లేదని జీవోలును జారీ చేయాలని డిమాండ్ చేశారు. జీవోలు జారీ అయ్యేంతవరకు ఆశా కార్యకర్తలను రిటైర్మెంట్ చేయకూడదని విధులలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ చేసిన ఎడల ప్రకటించిన తేదీ నుండి జీవో ఇచ్చిన తర్వాత వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు, కోశాధికారి యు. మరియమ్మ , సి అమ్ములు గార్లు మాట్లాడుతూ లెప్రసీ అలవెన్స్ మొత్తం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి విడుదలైనప్పటికీ ఆశాలకు ఇవ్వలేదని కష్టపడి పనిచేసిన ఫలితం లేదని తక్షణం లెప్రసీ మొత్తాన్ని తెప్పించి ఆశాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీకే.సి బాదుల్లా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు మెరుగైన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. దీక్షా శిబిరాన్ని లెప్రసీ జిల్లా అధికారి సందర్శించి లెప్రచి అలవెన్సు విడుదల అవుతున్నాయని రెండు మూడు రోజులలో జిల్లా కలెక్టర్ సంతకం పెట్టి ఇస్తారని తెలియజేయడం జరిగినది. అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీమతి అతిథిశన్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈనెల ఆఖరునాటికి జీవోలు విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ నిరాహార దీక్షలలో యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఏ.ఎల్. నరసమ్మ, బి. శాంతమ్మ జిల్లా ఉపాధ్యక్షులు శోభారాణి, జయమ్మ, వెంకట కుమారి, మల్లేశ్వరి,రాణి, మంజులవాణి, సుబ్బలక్షమ్మ, జమీనా, భారతి, శ్రీదేవి, వరలక్ష్మి, కళ్యాణి, టీ.వీ రవణమ్మ,. రాజకుమారి, నిర్మల ప్రియదర్శిని ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల

## 10వ రోజ యోగాంధ్ర



కడప **(కదిలించే వార్త) జూన్ 13:** కడప పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో 10వరోజు యోగాంధ్ర గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినది. యోగా టీచర్లు కృష్ణయ్య, అమృత రాజు, చంద్రమౌళి, విద్యార్థినీ విద్యార్థుల యోగాసనములు గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడమైనది. యోగాంధ్ర లో భాగంగా ఆసనాలు విద్యార్థులతో వేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ అధ్యాపకులు హబీబుల్లా, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ రాజారావు, శ్రీరాములు రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి , సుజాత, పద్మావతి, రోజమ్మ, సుధాకర్ రాజా అధ్యాపకులు ,హరికృష్ణ, విద్యావతి,శ్రీనివాసశర్మ, లైబ్రరీ రామసుబ్బయ్య తదితర అధ్యాపకులతో పాటు,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పలుగురాళ్లపల్లి బీసీ హాస్టల్ తెరవాలి :

### శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ చొరవ చూపాలి

### అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్



కడప **(కదిలించే వార్త) జూన్ 13:** గత ప్రభుత్వా హయాంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల బ్రహ్మంగారిమఠం పలుగురాళ్లపల్లెలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహం మూతపడటం వల్ల చుట్టుపక్కల ప్రాంతాలలోని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పిడుగురాళ్లపల్లె బీసీ హాస్టల్ ను తెరిపించే విధంగా కృషి చేయాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ సొంత పంచాయతీ అయినా పలుగురాళ్లపల్లెలో బీసీ హాస్టల్ అనేక సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులు చదువుకోవడానికి వీలుగా ఉండేదని, గత ప్రభుత్వ హయాంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల మూత వేయడం జరిగిందని, దీనివల్ల చుట్టుపక్కల గ్రామాలలోని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పలుగు రాళ్లపల్లి హైస్కూల్లో సుమారుగా 250 నుండి 300 మంది విద్యార్థులు, మరియు చుట్టుపక్కల ప్రాథమిక పాఠశాలల నుండి అనేకమంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తూ ఉంటే అన్యాయంగా హాస్టల్లో మూత వేసి పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర జరుగుతుందని వారు వాపోయారు. ఇప్పటికైనా మైదుకూరు శాసనసభ్యులు పుట్ట సుధాకర్ యాదవ్ గారు తన సొంత పంచాయతీలో ఉన్న పలుగురాళ్లపల్లి బీసీ హాస్టల్ లో తెరిపించే విధంగా కృషి చేయాలని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని హాస్టల్ రీఓపెనింగ్ కు ప్రభుత్వాన్ని,అధికారులను ఆదేశించేలా చూడాలని వారు డిమాండ్ చేశారు.

# అహ్మదాబాద్ లో విమాన ప్రమాదం అత్యంత విషాదకరమైనది.



## తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయ జ్యోతి

కడప **(కదిలించే వార్త) జూన్ 13:** అహ్మదాబాదులో విమాన ప్రమాదం అత్యంత విషాదకరమైనది తీవ్రమైన దిగ్భ్రాంతిక లోనయ్యాను. ఎంతో బాధపడ్డాను విమానంలో ఉన్నవారు వారి కుటుంబ సభ్యులు క్షేమంగా ఉండాలని ప్రార్థిస్తున్నాను.

# ధరలకు అనుకూలంగా మెస్ చార్జీలు పెంచాలి....

## ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్



కడప **(కదిలించే వార్త) జూన్ 13:** ధరలకు అనుకూలంగా మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని అలాగే హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో కడప నగరంలోని స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం నాడు ధర్నా అనంతరం డిఆర్ఓ విశ్వనాధ్ నాయుడు కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రభుత్వ ఎస్సి. బిసి.ఎస్టి. మైనార్టీ హాస్టల్లో ఈ విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా పెండింగ్ లో ఉన్న మెస్ చార్జీలు మరియు కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని ఆయన అన్నారు. మెస్ ఛార్జీలు విడుదల చేయలేకపోతే హాస్టల్ వార్డెన్లు విద్యార్థులకు పోషక ఆహారం అందించలేక పోతున్నారని ఇప్పటికే గత 10 నెలలుగా హాస్టళ్లకు డబ్బులు ఖర్చు పెడుతున్నారని ఇప్పటికీ మెస్ చార్జీలు విడుదల కాలేకపోతే విద్యార్థులకు పోషక ఆహారం అందదని కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మెస్ చార్జీలు విడుదల చేయాలి.అలాగే ఖాళీగా ఉన్న హెచ్ డబ్ల్యూ ఓ. అర్హత కలిగిన వంట మనిషి, కమాటి, వాచ్మెన్ పోస్టు భర్తీ చేయాలి. ప్రతి విద్యార్థికి ట్రంకు పెట్టె, ప్లేట్లు, గ్లాసులు, దుప్పట్లు, పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో హాస్టల్లో చదివే విద్యార్థులకు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి హాస్టల్లో మినరల్ వాటర్ సౌకర్యం లేక విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని పూర్తిస్థాయిలో ప్రతి హాస్టల్లో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచినీరు కల్పించే విధంగా చూడాలన్నారు. గతం కంటే ఇప్పుడు హాస్టల్ విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా జిల్లాలో ఉన్నటువంటి ఎస్ డబ్ల్యూ ఓ. ఏ బి సి డబ్ల్యూ ఓ. హెచ్ డబ్ల్యూ ఓ తో కలిపి ఉన్నత



అధికారులు సమావేశం ఏర్పాటు చేసి ఎక్కడ విద్యార్థులకు ఇబ్బంది. కలగకుండా చూడాలని ఆయన అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టు ప్రతి విద్యార్థికి పూర్తిస్థాయిలో సన్నబియ్యంతో భోజనం అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు గురు ప్రసాద్, కళ్యాణ్, ప్రమోద్, కళ్యాణ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సామూహిక యోగ సాధన

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్




అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జూన్ 13: అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో ఈరోజు జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలతో ఏ.ఆర్ %డ% స్పెషల్ పార్టీ పోలీసులకు మరియు హెూంగార్డులకు సామూహిక యోగ సాధన చేయించారు. రాష్ట్ర ప్రభుత్వం మే 21 నుండి జూన్ 21 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర" వేడుకలలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని... మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణకు ఎంతగానో ఉపయోగపడుతుందనే జిల్లా ఎస్పీ పిలుపుతో చేపట్టిన ఈకార్యక్రమంలో వివిధ యోగాసనాలను సుశిక్షితులైన వలపతి ద్వారా సాధన చేయించారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ లు పవన్ కుమార్, రాముడు, ఆర్ ఎస్ ఐ లు బాబ్జాన్, మగ్బుల్, రమేష్ నాయక్, ఏ.ఆర్ % స్పెషల్ పార్టీ పోలీసులు, హెూంగార్డులు, తదితరులు పాల్గొన్నారు.

# కర్నాటక సరిహద్దు ప్రాంతమైన డి.హీరేహాళ్ శివారు ప్రదేశాలు, నిర్మానుష్య ప్రాంతాలలో నేరాలకు తావు లేకుండా డ్రోన్లతో నిఘా

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలతో డి.హీరేహాళ్ పోలీసు స్టేషన్ పరిధిలో డ్రోన్ ఎగురవేత



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జూన్ 13: జిల్లాలోని డి.హీరేహాళ్ మండల కేంద్రం శివారు ప్రదేశాలు, నిర్మానుష్య ప్రాంతాలలో నేరాలకు తావు లేకుండా పోలీసులు డ్రోన్లతో నిఘా వేశారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలతో ఆ పోలీసు స్టేషన్ పరిధిలో డ్రోన్ ఎగురవేశారు. ఓపెన్ డ్రింకింగ్, పేకాట, గంజాయి సేవించడం, ఈవ్ టీజింగ్, తదితర నేరాలు జరుగకుండా శివారు ప్రాంతాలతో పాటు తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి డ్రోన్ పంపి నిఘా ఏర్పాటు చేశారు.

## జిల్లా కేంద్రంలో విజిబుల్ పోలీసింగ్ ...

# వాహనాల తనిఖీలు ముమ్మరం

జిల్లా ఎస్పీ ఆదేశాలతో వాహనాల తనిఖీలలో పాల్గొన్న నగర సి.ఐ లు, ఎస్సైలు



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జూన్ 13: జిల్లా కేంద్రంలో పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలతో వాహనాల తనిఖీలలో నగర సి.ఐ లు, ఎస్సైలు పాల్గొన్నారు. గంజాయి, అక్రమ మద్యం, తదితరాలు అక్రమ రవాణా జరుగకుండా లోతుగా తనిఖీ చేశారు. అంతేకాకుండా... రోడ్డు భద్రతపై దృష్టి సారించారు. ఆటోలలో అధిక లోడ్ తో ప్రయాణీకులు తరలించకుండా, మద్యం సేవించి వాహనాలు నడపకుండా, ట్రిబుల్ రైడింగ్ వెళ్లకుండా తనిఖీ చేశారు. అనంతపురం ఒన్ టౌన్, టూటౌన్ , త్రీటౌన్, ఫోర్త్ టౌన్ రూరల్, ట్రాఫిక్ పోలీసులుముఖ్య కూడళ్ళ, ప్రధాన రహదారులపై వాహనాల తనిఖీ నిర్వహించి ట్రాఫిక్ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. నగరంలో వాహనాల రాకపోకలు సులువుగా సాగేలా చర్యలు చేపట్టారు.

# ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టిన సిఐ కౌలుట్లయ్య



గార్లదిన్నె (కదిలించే వార్త) జూన్ 13: శింగనమల నియోజకవర్గంలోని శింగనమల,నార్పల, గార్లదిన్నె మండలాల వ్యాప్తంగా అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐపిఎస్ గారి ఆదేశాలతో వాహన తనిఖీలు చేపట్టినట్లు శింగనమల సిఐ కౌలుట్లయ్య తెలియజేశారు.మూడు మండలాలలోను ఎస్సైలు విజయ్ కుమార్ ,సాగర్ ,గౌస్ మహమ్మద్ భాషా వారి సిబ్బంది వారి పరిధుల్లో విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు.రాత్రి సమయంలోను తెల్లవారుజామున డ్రైవర్లు వాహనం నడిపే సమయంలో నిద్రమత్తు నుండి రక్షించుకోవడానికి నీటితో ముఖం తుడుచుకోవడంతో పాటు టీ,కాఫీ సేవించి నిదానంగా వాహనాలు నడుపుకుంటూ వెళ్లాలని సూచించారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కావున తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలియజేశారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డిఫెక్టివ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు విధించినట్లు సిఐ తెలియజేశారు.

# కళ్యాణదుర్గం మండలం గోళ్లలో ప్రజలతో సమావేశమైన పోలీసులు

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలతో వివిధ అంశాలపై అవగాహన




అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జూన్ 13: జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలతో ... కళ్యాణదుర్గం మండలం గోళ్ల గ్రామంలో పోలీసులు ప్రజలతో సమావేశమయ్యారు. సి.ఐ వంశీకృష్ణ పర్యవేక్షణలో పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ చేపట్టి అనంతరం వివిధ అంశాలపై అవగాహన చేశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, సైబర్ మోసాలు- అవగాహన, దొంగతనాలు జరుగకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలో తీసుకోవాలో గ్రామస్తులను చైతన్యం చేశారు. శక్తి మొబైల్ యాప్ సేవలు, బాల్య వివాహాలు- అనర్థాలు,చట్టపరమైన చర్యలు, సిసి కెమేరాల ప్రాముఖ్యతపై వివరించారు.

# తాడిపత్రి రూరల్ యు.పి.ఎస్ పోలీస్ స్టేషన్ పరిధిలో 102 కింద సీజ్ చేసిన వాహనాల వేలం

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలతో తాడిపత్రి రూరల్ యు.పి.ఎస్ పోలీసు స్టేషన్ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహణ



తాడిపత్రి రూరల్, (కదిలించే వార్త) జూన్ 13: అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలు... తాడిపత్రి ఏఎస్పీ శ్రీ రోహిత్ కుమార్ చౌదరి పర్యవేక్షణలో ఈ రోజు తాడిపత్రి రూరల్ యు.పి.ఎస్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రదేశాలలో అనుమానస్పదంగా మరియు ఎటువంటి ఆధారాలు లేని ద్విచక్ర వాహనాలకు వేలం నిర్వహించారు. ఈ బహిరంగ వేలంలో ...తాడిపత్రి రూరల్ యు.పి.ఎస్ పోలీస్టేషన్లోని 15 ద్విచక్ర వాహనాలకు తో కలిపి. 57,820/- రూపాయలకు విక్రయించి ప్రభుత్వ ఖజానా లో డిపాజిట్ చేశారు ఈకార్యక్రమంలో తాడిపత్రి రూరల్ యు.పి.ఎస్ పోలీస్ స్టేషన్ సి.ఐ శివ గంగాధర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది మరియు జిలాన్, డిప్యూటీ తహశీల్దార్ సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సిఐని కలిసిన డివిజన్ నాయకులు



వరంగల్ (కదిలించే వార్త) జూన్ 13: వరంగల్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ పరిధిలోని ఏనుమాముల పోలీస్ స్టేషన్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన సురేష్ ను శుక్రవారం 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా స్టేషన్ పరిధిలోని శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కాంగ్రెస్ నాయకులను సిఐ కోరారు. సిఐని కలిసిన వారిలో ఎన్టీఆర్ నగర్, ఇందిరమ్మ కాలనీ, రెడ్డిపాలెం, ఎస్సార్ నగర్, బాలాజీ నగర్ శాఖల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్, గొలుసుల సంతోష్, రామ్ రెడ్డి, మచ్చర్ల స్టాలిన్, కడెం కుమార్ సీనియర్ నాయకులు బండ్ల సురేందర్, పిట్ట నగేష్, పురాణం రవి, మోటం సురేష్, ల్యాగల బిక్షపతి, ఉబిది సారంగం, గంధం సారంగపాణి, అధ్యక్షుడు కస్తూరి భారత్, అఖిల్, పిట్ట సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నలకు చంద్రన్న గుడ్ న్యూస్

వేతనాలు, ప్రాసెసింగ్ చార్జీల పెంపు

రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి వెల్లడి

నెలకు రూ.3 వేల అదనపు వేతనం రాక

ఈ ఏడాది ఆప్కో ద్వారా రూ.7 వేల కోట్ల చేనేత వస్త్రాల కొనుగోలు

ఆప్కో బలోపేతానికి ఐఐఎం-వీ ఒప్పందం

చేనేత, హస్త కళాకారులకు నూతన డిజైన్ల పోటీ

ఉత్తమ డిజైన్లు రూపొందించిన విజేతలకు నగదు బహుమతులు

పీపీపీ మోడళ్లలో ఇతర రాష్ట్రాలో

లేపాక్షి షో రూమ్ ల ఏర్పాటు : మంత్రి సవిత




అమరావతి, (కదిలించే వార్త) జూన్ 13: వేలాది మంది నేతన్నలకు లబ్ధిచేకూర్చే విధంగా వేతనాలు, ప్రాసెసింగ్ చార్జీలను పెంచే కీలక నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకున్నట్లు రాష్ట్ర బి.సి., ఇ.డబ్ల్యు.ఎస్. సంక్షేమం, చేనేత మరియు టెక్స్టైల్స్ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ సాంప్రదాయ చేనేత రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఈ కీలక నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో దాదాపుగా 1,036 చేనేత సహకార సంఘాలున్నాయని, వాటిలో 89 వేల మగ్గం నేత కార్మికులు ఉన్నారని అన్నారు. వీరందరికీ ఆర్థికంగా ఊతం ఇచ్చే విధంగా, వారి జీవనోపాధి మెరుగుపడే విధంగా వేతనాలు, ప్రాసెసింగ్ ఛార్జీలను గణనీయంగా పెంచడం జరిగిందన్నారు. %ఆ్రూజూ% కు ఉత్పత్తులను సరఫరా చేసే ప్రాథమిక చేనేత కార్మికుల సహకార సంఘాల (%ూఎఔజూ%లు) కింద పనిచేసే నేత కార్మికులకు వేతనాలు మరియు ఛార్జీల పెంపు వర్తిస్తుందన్నారు. బ్లీచింగ్ ఛార్జీలు బండిల్‌కు రూ.129 నుంచి రూ.148లకు (15%), డైయింగ్ ఛార్జీనలు బండిల్‌కు రూ.362 నుంచి రూ.434లకు (20%), బెడ్‌షీట్ నేత మజూరి రూ.83 నుంచి రూ.100లకు (20%) మరియు టవల్ నేత మజూరి రూ.31 నుంచి రూ.40లకు (30%) పెంచడం జరిగిందని ఆమె తెలిపారు. ఫలితంగా ఒక్కో నేతన్నకు నెలకు అదనంగా రూ.3 వేల ఆదాయం రానున్నదన్నారు. ఈ విధంగా వేతనాలు, ప్రాసెసింగ్ ఛార్జీల పెంపుదలతో నేతన్నలకు ఆర్థిక భరోసా కలగడమే కాకుండా నేతన్నల సంక్షేమం, అభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. ఈ ఏడాది ఆప్కో ద్వారా రూ.7 కోట్ల చేనేత వస్త్రాలు కొనుగోలు చేయాలని నిర్ణయించామని మంత్రి సవిత వెల్లడించారు. ఇందుకు ఏడాదిలో కాలాన్ని 4 నెలలు చొప్పున్న మూడు క్వార్టర్లగా కొనుగోలు సమాయాన్ని నిర్ణయించామన్నారు. దేశంలోను, రాష్ట్రంలోను గ్రామీణ ఉపాధిలో వ్యవసాయం తర్వాత చేనేత రంగంపైనే ఎక్కువ మంది ఆధారపడి ఉన్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నేతన్నల సంక్షేమానికి పెద్ద పీఠ వేయడం జరిగిందన్నారు. అధికారంలోకి రాగానే నేతన్నలకు చేదోడుగా ఉండేందుకై ఎగ్జిబిషన్లు, విక్రయదారులు, కొనుగోలు దారుల సమావేశాలు నిర్వహించడం జరిగిందని, ఆధునిక డిజైన్లపై నేతన్నలకు శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. అదే విధంగా ఎన్నికల సమయంలో చేనేతలకు 50 సంవత్సరాలకే ఫించను ఇస్తామని ఇచ్చిన హామీని నిలపెట్టుకోవడం జరిగిందని, ప్రతి నెలా రూ.4 వేల చొప్పున దాదాపు 92,274 మంది నేతన్నలకు ఫించను అందజేయడం జరుగుచున్నదన్నారు. నేతన్న మగ్గాలకు ఉచితంగా విద్యుత్ను అందజేయడం జరుగుచున్నదని, మర మగ్గాలకు 500 యూనిట్లు, చేతి మగ్గాలకు 200 యూనిట్లు, పవర్ లూమ్ లకు 500 యూనిట్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. గృహ నిర్మాణ పథకం క్రింద కూడా నేతన్నలకు రూ.50 వేలు అదనంగా అందజేయడం జరుగుచున్నదన్నారు.

## చేనేత, హస్తకళల నూతన డిజైన్ల పోటీలు......

రాష్ట్రంలోని నేత కార్మికులతో పాటు హస్తకళాకారుల ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో నూతన డిజైన్ల కోసం పోటీలు నిర్వహించబోతున్నామని మంత్రి తెలిపారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ ఆంధ్రప్రదేశ్ (%చీ×ణ-ూూ%) సహకారంతో ఆప్కో, లేపాక్షి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ నెల 17 నుంచి 30 రోజుల పాటు నూతన డిజైన్లను కళాకారుల నుంచి స్వీకరిస్తున్నామన్నారు. పలు కేటగిరీల్లో ఉత్తమ డిజైన్లను ఎంపిక చేసి విజేతలకు రూ.5 లక్షల నగదు బహుమతులు అందజేయనున్నామని ఆమె తెలిపారు. ఆప్కో, లేపాక్షి పనితీరు మరింత మెరుగుపరచడానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, విశాఖపట్నం )తో ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. ఆప్కో, లేపాక్షిలో జవాబుదారీతనం, పారదర్శకతను బలోపేతం చేయడం, లాభాల బాటలో పయనించేలా చేయడం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం అన్నారు. పబ్లిక్-ప్రైవేటు- పార్టనర్ షిప్(%ూూూ%) మోడల్ ద్వారా ఇతర రాష్ట్రాల్లో లేపాక్షి షోరూమ్ లను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. రాష్ట్ర చేనేత మరియు టెక్స్టైల్స్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా మాట్లాడుతూ చేనేత మరియు జౌళి శాఖలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు పలు సూచనలు, ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. విద్యుత్ మగ్గాలు, పలు కంపెనీలు రావడం వల్ల రాష్ట్రంలోని నేత కార్మికులు, హస్తకళాకారులు ఎటు వంటి సంక్షోభానికి గురి కాకుండా వారిని ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆ దిశలో నేతకార్మికుల కష్టానికి తగ్గట్టుగా వారికి ఆదాయం ఉండాలనే లక్ష్యంతో వేతనాలు, ప్రాసెసింగ్ చార్జీలు పెంచేందుకై రాష్ట్ర స్థాయి కమిటీని నియమించి, ఆ కమిటీ సూచనలు మేరకు తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఆప్కో మరియు లేపాక్షి మేనేజింగ్ డైరెక్టర్ విశ్వ మాట్లాడుతూ ఆప్కో మరియు లేపాక్షి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, విశాఖపట్నం (%××వీ%)తో మరియు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ ఆంధ్రప్రదేశ్ ) ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని తెలిపారు. ఆప్కో నష్టాలను ఏ విధంగా నియంత్రించాలి, ఉత్తమ ఆర్థిక నిర్వహణ ఏ విధంగా చేయాలనే అంశంపై ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీ చేస్తుందని తెలిపారు. పిపిపి విధానంలో ఏ విధంగా లేపాక్షి షోరూమ్ లను విస్తరించాలన అనే అంశంపై కూడా స్టడీచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆప్కో 93 షోరూమ్లు మరియు 19 లేపాక్షి షోరూమ్లు ఉన్నాయని, ఆప్కో ఉత్పత్తులు లేపాక్షి షోమ్ లలోను, లేపాక్షి ఉత్పత్తులు ఆప్కోషోరూమ్లలోను అందుబాటులో ఉండే విధంగా కుడా ఒప్పందం చేస్తుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.

# కెవిపిఎస్ జిల్లా సామాజిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

అరూరి కుమార్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి




వరంగల్ (కదిలించే వార్త) జూన్ 13: కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 22, 23 తేదీలలో జిల్లాస్థాయి సామాజిక శిక్షణ తరగతులు జరగబోతున్నాయని ఈ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ ఉర్సు గుట్ట రోడ్ లో గల రామా సురేందర్ భవన్ హాల్లో కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో,సామాజిక శిక్షణ తరగతుల కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. జిల్లా ఉపాధ్యక్షుడు ఉసిల్ల కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ పాల్గొని మాట్లాడుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం 1998 అక్టోబర్ 2న ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన అనే లక్ష్యాల సాధన కోసం ఒక చారిత్రక అవసరంగా ఏర్పడిందని 27 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో అనేక సమరశీల పోరాటాలు నిర్వహించింది. 2004 నుండి 2013 వరకు సుదీర్ఘంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధన కోసం రాష్ట్రంలో 102 సామాజిక ప్రజా సంఘాల ఐక్యం చేసే విషయాల ఐక్య ఉద్యమాన్ని నిర్వహించింది ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించిందని అన్నారు. నేడు కేంద్రంలో బిజెపి అధికారం వచ్చిన తర్వాత దళితులపై దాడులు రోజురోజు పెరుగుతున్నాయని అదేవిధంగా భారత రాజ్యాంగం బడుగు బలహీన వర్గాల,భావి భారత భవిష్యత్తుఅని, రాజ్యాంగం యొక్క ప్రాధాన్యతని హక్కులని నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నారని, రాజ్యాంగ హక్కుల్ని ఉల్లంఘించే విధంగా అనేకమైన విధానాల తో ముందుకొస్తున్నారని భారత రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని దానికి అనుగుణమైన చైతన్యవంతమైన, ఉద్యమాలు పోరాటాలు చేయడం ఎంతైనా అవసరం ఉందని అన్నారు. దళితులపై బడుగు బలహీన వర్గాలపై కుల దురాహంకార హత్యలు దాడులు కొనసాగుతూనే ఉన్నాయని కులవృక్ష అంటరానితనం ఆధునిక పోకడ లతో రోజురోజుకు కొత్త పుంతలు తొక్కుతున్నదని వీటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు ఈ నేపథ్యంలో కెవిపిఎస్ సామాజిక చైతన్య శిక్షణ తరగతులను నిర్వహిస్తుందని ఈ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ సహాయ కార్యదర్శులు ఆవుల ఉదయ్, మాదాసి దివ్య, మేకల లింగయ్య, వరుణ్ కుమార్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# వర్ల రామయ్య ని మర్యాద పూర్వకంగా కలిసిన...టిడిపి నాయకులు



శింగనమల నియోజకవర్గం, (కదిలించే వార్త) జూన్ 13: అమరావతి రాజధాని లోని టిడిపి కార్యాలయంలో టిడిపి సీనియర్ నాయకులు బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్

# ఫలించిన ట్రైబల్ జర్నలిస్టులా కృషి

ట్రైబల్ జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ.

సర్క్యులర్ జారీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి.



హనుమకొండ (కదిలించే వార్త) జూన్ 13: హన్మకొండ జిల్లాలో పనిచేస్తున్న ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు వివిధ పత్రికలలో, చానల్స్ లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి బుధవారం సర్క్యులర్ జారీ చేశారు. ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ,హన్మకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రయివేట్ పాఠశాల లో 50% రాయితీ ఇవ్వాలని కోరుతూ సోమవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం స్పందించిన డిఇఓ వాసంతి సర్క్యులర్ జారీ ఆదేశాలు చేశారు. ఈరోజు సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వెంకట్ నాయక్ మాట్లాడుతూ సమాజం లో బాధ్యతయుతంగా పని చేస్తున్నా జర్నలిస్ట్ ల పిల్లలకు రాష్ట్ర వ్యాప్తంగా రాయితీ కల్పించే దిశగా ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ కృషి చేస్తున్నదని అన్నారు. హన్మకొండ జిల్లా జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించిన, డీఈవో వాసంతికి ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకట్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి భానోత్ భాస్కర్ నాయక్, జిల్లా నాయకుడు లావుడియా రాజు నాయక్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు గూగులోతు హుస్సేన్, హైదరాబాద్ అధ్యక్షుడు రామ్ కుమార్, , అజ్మీర వెంకట్ లకావత్ సుమన్ నాయక్ భూక్య మోహన్ నాయక్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# తల్లికి వందనం పథకంపై అధికారులతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమావేశం



అమరావతి, (కదిలించే వార్త) జూన్ 13: అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తిఅయిన నేపథ్యంలో సూపర్ సిక్స్ హామీల్లో ప్రధానమైన "తల్లికి వందనం" పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. తల్లికి వందనం పథకం నిధులు విడుదల నేపథ్యంలో శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఆర్థిక %ు% ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లికి వందనం పథకంను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.

# సుప్రీం కోర్టు తీర్పు చంద్రబాబుకు చెంపపెట్టు

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేలా సుప్రీంకోర్టు వ్యాఖ్యలు

సాక్షి కార్యాలయాలపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

రాష్ట్రంలో ఏడాదిగా కొనసాగుతున్న నియంత పాలన

వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జూన్ 13: సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ విషయంలో సుప్రీం కోర్టు తీర్పు సీఎం చంద్రబాబుకు చెంపపెట్టు అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. సాక్షి టీవీ డిబేట్‌లో విశ్లేషకులు వ్యాఖ్యలు చేస్తే కొమ్మినేనిపై కేసు ఎలా పెడతారంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడమేనని అన్నారు. ఇటీవల డిబేట్‌లో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలతో సాక్షికి, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేనికి ఏ సంబంధం లేకపోయినా.. వాటిని ఆపాదిస్తూ తెలుగుదేశం పార్టీ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా అలజడి సృష్టించారని పేర్కొన్నారు. ఇదే సమయంలో మాజీ సీఎం జగన్, ఆయన సతీమణి భారతిపై కూడా దుష్ప్రచారం చేశారన్నారు. కుట్రపూరితంగా వ్యవహరించి రాష్ట్ర వ్యాప్తంగా సాక్షి కార్యాలయాలు పై దాడి చేశారని, తక్షణం వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులు, అక్రమ కేసులతో ఏడాదిగా రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని మండిపడ్డారు. కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టులో కూటమి ప్రభుత్వం కనీస నిబంధనలు పాటించలేదన్న విషయం సుప్రీం కోర్టు తీర్పు ద్వారా స్పష్టమైందని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న రెడ్ బుక్ రాజ్యాంగానికి ఈ తీర్పు కచ్చితంగా చెంపపెట్టని, కోర్టు తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వం చేసింది ముమ్మాటికీ అక్రమ అరెస్టే అని తేలిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్న సుప్రీం వ్యాఖ్యలు రాష్ట్రంలో పరిస్థితికి అద్దం పడుతున్నాయని.. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు.

# పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించే పనులు మొదలు పెట్టండి

జలవనరుల శాఖ మంత్రికి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

హంద్రీనీవా కాలువ డిస్ట్రిబ్యూటరీలు, పండమేరు బ్రిడ్జి నిర్మించాలన్న సునీత

సానుకూలంగా స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడు




రాప్తాడు నియోజకవర్గం, (కదిలించే వార్త) జూన్ 13: రాప్తాడు నియోజకవర్గంలో కీలకంగా ఉన్న అప్పర్ పెన్నార్ (పేరూరు) ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించే పనులు ప్రారంభించాలని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రితో ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో ప్రధానంగా.. అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ (పేరూరు) పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఇందు కోసం పెండింగ్ లో ఉన్న భూసేకరణ మొదలు పెట్టాలని.. గతంలో భూములిచ్చిన రైతులకు పరిహారం మంజూరు చేయాలన్నారు. హంద్రీనీవా కాలువ పరిధిలో 1.10లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయం మేరకు డిస్ట్రిబ్యూటరీలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం 17కోట్లతో తయారుచేసిన అంచనాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు. అలాగే పండమేరు వాగుపై రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి 4.90కోట్లు నిధులు మంజూరు చేయాలన్నారు. - గత ఏడాది భారీ వర్షాలకు తెగిపోయిన కనగానపల్లి సాగునీటి చెరువు మరమ్మతుకు నిధులు ఇవ్వాలన్నారు. నడిమివంకకు రక్షణ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు గురించి చర్చించారు. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు. ఇప్పటికే ఈ అంశాలు తన దృష్టికి వచ్చాయని.. వెంటనే అధికారులకు ఇందుకు సంబంధించిన ఆదేశాలిస్తామన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబుతో కూడా చర్చించి.. పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు చేపడతామని హామీ ఇచ్చారు.

# ప్రతిరోజు యోగా చేస్తే మానసిక ఒత్తిడి దూరం - డియంహెచ్ఓ డా.ఈబి.దేవి




అనంతపురం, (కదిలించే వార్త) జూన్ 13: యోగాసనాలు క్రమ పద్ధతిలో చేస్తే మన ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతిరోజు యోగా చేస్తే మానసిక ఒత్తిడి దూరం అవుతుందని డియంహెచ్ఓ డా.ఈబి.దేవి తెలిపారు. శుక్రవారం ఉదయం యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా అనంతపురం పట్టణంలోని ఆర్టిసి బస్టాండ్ ఆవరణంలో డిపో మేనేజర్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డియంహెచ్ఓ మాట్లాడుతూ యోగాసనాలు, మన సంస్కృతి సాంప్రదాయాల గురించి భవిష్యత్తు తరాలకు తెలియజేయాలన్నారు. ప్రతిరోజు యోగా చేయడం వలన సంతోషంగా ఆరోగ్యంగా ఉంటూ హాస్పిటల్ వెళ్లే పని తగ్గుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ నెల 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి తప్పకుండా హాజరు హాజరుకావాలని పిలుపునిచ్చారు. దైనందిక కార్యక్రమాల్లో భాగంగా ప్రతిరోజు 45 నిమిషాలు యోగా మెడిటేషన్ కు కేటాయించి యోగాసనాలు మెడిటేషన్ చేయడం వలన మిగిలిన టైం రోజంతా సంతోషంగా ప్రశాంతతతో ఉంటారన్నారు. - ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ నాగభూపాల్, లా ఆఫీసర్ చంద్రశేఖర్, ఆయుష్ డాక్టర్స్ డా.రామ్ కుమార్, డాక్టర్ లాల్యానాయక్, డెమో త్యాగరాజ్, ఆరోగ్య బోధన అధికారి గంగాధర్, యోగా గురువులు కృష్ణవేణి, గురురాజారావు, ఆర్టిసి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక



## “లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

## ‘ఆర్డిఓ కేశవ నాయుడు అనంతపురం




అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జూన్ 13: అనంతపురం నందు ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ కేశవ నాయుడు అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం డివిజనల్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం గురించి గ్రామ స్థాయిలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులకు మొదటిగా అవగాహన కల్పించాలని వారి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఈ చట్టంపై అవగాహన కల్పించాలని కోరారు అలాగే లింగ నిర్ధారణ కు పాల్పడే స్కానింగ్ సెంటర్ లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని డిఖాయి ఆపరేషన్స్ నిర్వహించి లింగ నిర్ధారణకు పాల్పడేటువంటి డాక్టర్లను మరియు చట్టాన్ని ఉల్లంఘించిన ఆసుపత్రి వారిని శిక్షించాలని ఆదేశించారు ఇదే సమయంలో నిపుణులైన డాక్టర్ల సూచనలు ప్రిస్క్రిప్షన్ లేకుండా అబార్షన్స్ కు సంబంధించిన మందులు అమ్మేటువంటి మందులు షాపులను గుర్తించి వాటిపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమాన్ అన్నకు సూచించారు,అలాగే తనిఖీలు నిర్వహించవలసినదిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది, ప్రభుత్వ సరోజన ఆసుపత్రి డాక్టర్ పార్వతి గైనకాలజిస్ట్ మాట్లాడుతూ అబార్షన్లకు మందులు వేసుకుని గవర్నమెంట్ ఆసుపత్రులకు చివరి నిమిషము నకు వచ్చి గర్భస్రావం అవుతున్నారు అని ఆర్డిఓ కి వివరించారు ఎవరైతే గర్భస్రావం మాత్రలు మందుల షాపులలో తీసుకుంటారో ఆ షాపులపై ఆకస్మిక దాడులు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పార్వతి గైనకాలజిస్ట్,డాక్టర్ శంకర్ నాయక్ పీడియాట్రిస్ట్,డాక్టర్ శ్రావణి పేథాలజిస్ట్,డాక్టర్ దుర్గేష్ ఆర్డిటి, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ హనుమన్న, డెమో త్యాగరాజు,డిప్యూటీ హెచ్ ఓ గంగాధర్,కే శాంతి లాల్ సిఐ,ఎన్జీవో రెడ్స్ నుంచి అనిత, డి ఐ వీఆర్వో ప్రభావతి, ఐసిడిఎస్ నుంచి సంధ్యారాణి, మానిటరింగ్ కన్సల్టెంట్ ఎం ఆషారాణి, సి వెంకటేష్ డిప్యూటీ హెచ్ ఈ ఓ పాల్గొన్నారు.

## అంగన్వాడి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం

రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 16 కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

పని భారం తగ్గించాలి

సంక్షేమ పథకాలు వర్తింపు చేయాలి

పెరిగిన ధరలు కనుగొనగ వేతనాలు పెంచాలి

అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జూన్ 13: అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జూన్ 16వ తేదీ అనంతపురం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు నాగేంద్ర కుమార్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారి శకుంతల రమాదేవి, కాత్యాయని ప్రకటన విడుదల చేశారు.అంగన్వాడీలకు పని భారం ఎక్కువ అతి తక్కువ వేతనాలతో బతుకుల సాగదీస్తున్నారు. అలాంటి అంగన్వాడీలకు ఈరోజు ప్రభుత్వం ప్రకటించిన తల్లికి వందనం పథకము వర్తించలేదు 12,000 వేతనము వచ్చేవారికి వర్తించదు అని చెప్తున్నారు అంగన్వాడీలకు 11,500 మినీ వర్కర్లకు, ఆయాలకు 7000 ప్రకారం గౌరవ వేతనం ఇస్తున్నారు. అంగన్వాడి కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తించకపోవడం సమంజసం కాదు, రేషన్ కార్డులు ఇవ్వాలని పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని గృహ నిర్మాణం స్థలాలు ఇవ్వాలని అలాగే అంగన్వాడీలకు పని చేయని ఫోన్ ఇచ్చి ఆన్లైన్ పనులు చేయాలి అనే ఒత్తిడి ఎక్కువ అవడం వలన అంగన్వాడీలు మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ యాప్ ల ఒత్తిడి తగ్గించాలని ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా ఇవ్వాలి అంటే యాప్ పని చేయక లబ్ధిదారులను పదేపదే అంగన్వాడి కేంద్రానికి పిలవడం వలన విసిగించుకోవడం జరుగుతోంది. ఫేస్ రికగ్నైజ్ అనేది తొలగించాలి, ఆన్లైన్ పనిచేయడానికి మంచిర్యామ్ ఉన్న ట్యాబ్లు ఇవ్వాలని అంగన్వాడి సెంటర్లకు వచ్చే సరుకులు నేరుగా అంగన్వాడీ కేంద్రాలకు డిపార్ట్మెంట్ సరఫరా చేయాలని తదితర డిమాండ్లతో జూన్ 16వ తేదీ కలెక్టర్ ఆఫీస్ ముందర జరిగే ధర్నాకు జిల్లాలో అంగన్వాడి వర్కర్లందరూ హాజరయ్యి ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా కమిటీ తరపున పిలుపునిచ్చారు.

## సర్వేపల్లి రాధాకృష్ణ పుస్తకాలు పంపిణీ...







కనేకల్ న్యూస్ (కదిలించే వార్త) జూన్ 13: కనేకల్ మండల పరిధిలోని మాల్యం గ్రామంలో జడ్పిహెచ్ఎస్ స్కూల్ నందు ఉన్నత పాఠశాలలో ఆవరణలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కార్యక్రమం లో పాల్గొన్న చైర్మన్ రామన్న వైస్ చైర్మన్ కృష్ణవేణి హెడమాస్టర్ ఫయాజ్ మరియు మాల్యం టీడీపీ -జనసేన - బీజేపీ నాయకులు ప్రభాకర్. యువరాజ్ గౌడ్. శరభనాగౌడ్ కృష్ణ రెడ్డి. చంద్ర శేఖర్ గౌడ్. వద్దే కిష్టప్ప. కురబ వన్నూరుస్వామి. చిన్న మాబు. కురబ సూరి. మరెన్న. మరియు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది

## రేపే సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో జేష్ఠభిషేకం

సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా వైకుంఠ వాసన సేవలో ఒకరోజు కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు




అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జూన్ 13: ఈ సంవత్సరం జేష్ట మాసాని పురస్కరించుకొని హౌసింగ్ బోర్డ్ లోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో రేపు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు చిన్న జీయర్ స్వామివారి శిష్య బృందం బృందం చే ష్ఠభిషేకం జేష్ఠభిషేకం , తిరూ కల్యాణోత్సవం, తిరుప్పాడ సేవ 108 రకాల హారతులు అనంతరం నారాయణ సేవ జరుగుతాయని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరుచున్నాము అన్నారు.

## బట్ట సంచి ఉద్యమానికి నాంది పలికిన డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్

ప్లాస్టిక్ సంచులకు ప్రత్యా మ్నాయ గత సంవత్సరం సుమారు 150000 బట్ట సంచులు ఉచితంగా పంచిన అనిల్ కుమార్ ఇప్పుడు ఒక వినూత్న బట్ట సంచుల ఉద్యమానికి నాంది పలికారు



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జూన్ 13: నగరంలో ఉన్న మహిళా కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్లతో చేతులు కలిపి అక్కడ పని నేర్చుకుంటున్న మహిళల ద్వారా చీరలతో బట్ట సంచులు తయారు చేయిస్తూ కాన్సెప్ట్ ఏఎంసి తో కలిపి రియూస్ అనే నినాదంతో చీరలతో బట్ట సంచులు కుట్టిస్తున్నారు ఇందులో భాగంగా ప్లాస్టిక్ సంచులు హరి కట్టడమే కాకుండా ఎందరో మహిళలకు ఉపాధి కలిగే విధంగా ఒక ప్రణాళిక తో ఈ కార్యక్రమం రూపాంతరం చేసుకుంది రోజుకు సుమారు 1000 సంచిలో ఈ గ్రూపు మహిళలు చీరలనుండి సంచులు తయారు చేయడం ఒక వినూత్న ప్రయత్నం తద్వారా ప్రతిరోజు సుమారు ఈ మహిళలకు 8000 రూపాయల సంపాదన అనంతపురం అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి మహిళలు 15000 మంది ఉన్నారని వీరందరూ ఈ బట్ట సంచల ఉద్యమంలో భాగస్వాములు కాగలిగితే వారిని నగరపాలక సంస్థ మెప్మా ఈ మహిళలకు తోడ్పాటు ఇవ్వగలిగితే మన జిల్లాలో ఒక్క ప్లాస్టిక్ సంచి కూడా అవసరం ఉండదని తద్వారా కోట్ల రూపాయలు విలువచేసే బట్ట సంచిలో ఈ మహిళలే తయారు చేసి వారి కాళ్ళ మీద వాళ్లు నిలబడగలరని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ కి మొదటి నుండి అండగా నిలబడిన కమిషనర్ కి డిప్యూటీ కమిషనర్ కి మెప్మా పీడీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని తీసుకువెళ్లేందుకు తాను ఎప్పుడూ ముందుంటామని చెప్పారు ఈరోజు జరిగిన కార్యక్రమంలో కమిషనర్ డిప్యూటీ కమిషనర్ పాల్గొని ఈ గ్రూపులోని మహిళలకు తాము సంపాదించిన రెండు రోజుల సంపాదన 15000 అందజేసి అలాగే తమ ఆలోచనతో మూడు వినూత్న డిజైన్స్ చేసిన ముగ్గురు మహిళలకు ప్రత్యేక నగదు బహుమతి కూడా అందజేశారు కమిషనర్ మాట్లాడుతూ ఒక పర్యావరణ ప్రేమికుడు కేవలం సమస్యలను లేవనెత్తడమే కాకుండా ఆ సమస్యలకు పరిష్కారం ఇది అని చూపడం ఆ పరిష్కారాన్ని అమలులో పెట్టి తద్వారా ఎందరో మహిళలకు జీవనోపాధి చూపించడం హర్షనీయమని అనిల్ కుమార్ ని అభినందించారు ఈ బట్టసంచుల ఉద్యమంలో అనంతపురం పురపాలక సంస్థ కూడా భాగస్వాములు అవుతామని ఇది పెద్ద ఎత్తున తీసుకువెళ్తామని కమిషనర్ తెలియజేశారు



# రేపు అనంతలో దివ్యాంగుల రాష్ట్ర స్థాయి యోగా

పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శనివారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు కార్యక్రమం నిర్వహణ

లోటుపాట్లు లేకుండా తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలి

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



అనంతపురం, (కదిలించే వార్త) జూన్ 13: ఈనెల 14న అనంతపురం నగరంలో దివ్యాంగులతో రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమం కోసం లోటుపాట్లు లేకుండా తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం రాత్రి అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈనెల 14వ తేదీన దివ్యాంగులతో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమంపై మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఆయా శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. - ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్రలో భాగంగా నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శనివారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు దివ్యాంగులతో నిర్వహించే రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. యోగా చేసేందుకు వీలుగా పెరేడ్ గ్రౌండ్లో మ్యాట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకోసం దివ్యాంగులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, ఆయా మండలాలు, గ్రామాల నుంచి దివ్యాంగులను తీసుకువచ్చేందుకోసం రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని, వారిని జాగ్రత్తగా తీసుకువచ్చి, తీసుకువెళ్లేలా ఎక్కడ సమస్య రాకుండా అధికారులు పక్కా ప్రణాళికతో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే జిల్లా అధికారులు, సిబ్బంది అందరూ ఐడి కార్డులను ధరించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కార్యచరణ ప్రణాళిక పూర్తిగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఉదయం 6:30 గంటలకల్లా పెరేడ్ గ్రౌండ్ కి చేరుకోవాలన్నారు. ఎలాంటి పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూసుకోవాలని, సెక్యూరిటీ పకడ్బందీగా ఉండాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులకు వ్యక్తిగతంగా సమాచారం ఇచ్చి కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని, ప్రోటోకాల్ ఏర్పాట్లు జాగ్రత్తగా చేయాలన్నారు. గ్రౌండ్ లో 4 ఎల్ఈడి స్క్రీన్స్, 10 మొబైల్ టాయిలెట్స్, మైక్ అరేంజ్మెంట్స్ చేయాలని సూచించారు. ఒకవేళ వర్షం వస్తే నగరంలోని ఇండోర్ స్టేడియంలో కార్యక్రమం నిర్వహించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యోగా చేయడం ద్వారా కలిగే ఉపయోగాలు గురించి దివ్యాంగులకు, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు అర్థమయ్యేలా తెలియజేసేలా యోగాసనాలు చేయించాలన్నారు. కార్యక్రమానికి వచ్చే వారికోసం టిఫిన్, తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. గ్రౌండ్లో మెడికల్ క్యాంపులు, 108 వాహనం ఏర్పాటు చేయాలని, కార్యక్రమంలో పాల్గొనే వారికి అందించేందుకు సర్టిఫికెట్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం కోసం నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు. రాష్ట్రస్థాయి దివ్యాంగుల యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సర్వం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనేందుకు కోసం ఈనెల 14వ తేదీన మండలాలు, మున్సిపాలిటీలలోని సచివాలయాల్లో ట్రయల్ రన్ గా వెన్యూ రిహార్సల్స్ చేయాలని, ఈ విషయమై నియోజకవర్గ ప్రత్యేక అధికారులు మానిటర్ చేయాలని సూచించారు. - ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఆయుష్ అధికారులు, యోగా గురువులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలి.

కొత్త న్యాయ చట్టాల మీద ప్రతి ఒక్కరూ పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలి.

నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం.వెంకటాద్రి.



రాయచోటి(కదిలించే వార్త) జూన్ 13: శుక్రవారం నాడు మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నెలవారీ “నేర సమీక్షా” సమావేశం నిర్వహించిన జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం.వెంకటాద్రి. ఈ సమావేశంలో ఇటీవల జిల్లా పరిధిలో చోటు చేసుకున్న ముఖ్య నేర సంఘటనలు,వాటిపై చేపట్టిన విచారణలు, పరిష్కారాల పురోగతి పెండింగ్ లో ఉన్న గ్రేవ్ మరియు నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, 174 సిఆర్పీసీ కేసులు, మిస్సింగ్, చీటింగ్ కేసులు, సైబర్ నేరాలు తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించబడింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ పోలీసు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా సిసిటీఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు. అలా అన్ని వివరాలు నమోదు చేయడం వలన కేసులు మరియు వ్యక్తుల పూర్తి సమాచారం తెలుస్తుందని అది అందరికీ ఉపయోగపడేలా దోహదం చేస్తుందని తెలిపారు.ఈ నేర సమీక్షా సమావేశంలో ప్రతి పోలీస్ స్టేషన్ కు సంభందించిన అధికారులను వారి యొక్క కేసుల వివరాలు సిసిటీఎన్ఎస్ లో నమోదు చేశారో లేదో అని అరా తీశారు. సిసిటీఎన్ఎస్ లో ముఖ్యంగా గ్రేవ్ కేసులు నాన్ గ్రేవ్ కేసుల లో పార్ట్ 1, పార్ట్ 2 సీడీలు అప్డేట్ గా ఉండేటట్టు చూసుకోవాలన్నారు, మర్డర్ కేసుల్లో, 174 %ఎతీజూ౩% కేసుల్లో త్వరితగతిన పురోగతి పొందే విధంగా చూసుకుంటూ అభియోగ పత్రాలను వీలైనంత త్వరగా కోర్ట్ లో దాఖలు చేయాలన్నారు. గంజాయి వినియోగించే వారి వివరాలను బట్టి వారికి కౌన్సిలింగ్ లేదా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. మహిళా సంబంధిత నేరాలపై ప్రత్యేక శ్రద్ధతో దర్యాప్తు జరపాలి, దొంగతనాలు జరగకుండా చూడాలని, నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త న్యాయ చట్టాల మీద అవగాహన కలిగివుండాలని, నాన్ బెయిలబుల్ వారెంట్లు అమలయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కాప్స్ పైన అందరూ దృష్టి పెట్టాలని, ఆల్టర్నేషన్ రిపోర్ట్స్ సరిగా ఉందో లేదో చూసుకోవాలన్నారు. ఐటీ యాక్ట్ కేసుల్లో కోర్ట్ వారికి అభియోగపత్రం సమర్పించారో లేదో, లేదంటే ఎందుకు వేయలేదు, ఒకవేళ కోర్టు వారు సీసీ నెంబర్ లేదా పిఆర్ సి ఇవ్వకపోతే, సంబంధిత కోర్టు కానిస్టేబుల్ తో సమన్వయం అయ్యి సీసీ నెంబర్ లేదా పిఆర్ సి నెంబర్ వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని తెలియజేశారు. అందరు అధికారులు సీడీ ఫైల్స్ సిసిటీఎన్ఎస్ లో అప్లోడ్ అవుతున్నాయో లేదో అనేది తప్పనిసరిగా చూసుకోవాలని అలా అయితే మనం ఖచ్చితంగా సమాచారాన్ని పొందగలమని అదనపు ఎస్పీ సూచించారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని స్పష్టం చేశారు. సమావేశానికి హాజరైన పోలీసు అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలో నేరాల స్థితిగతులు, పట్టుబడిన నిందితుల వివరాలు, విచారణ పురోగతి, నేర నివారణకు చేపట్టిన చర్యలపై అదనపు ఎస్పీ కి వివరించారు. సమిష్టి కృషి, సమన్వయంతో పనిచేసి జిల్లాలో నేరనియంత్రణకు, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని అదనపు ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మదనపల్లి డిఎస్పీ శ్రీ.ఎస్. మహేంద్ర, స్థానిక పోలీసు అధికారులు, మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## గౌరవనీయులు రాష్ట్ర డిజిపి శ్రీ.హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్.ని మర్యాదపూర్వకంగా కలిసిన అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపిఎస్.



అన్నమయ్య జిల్లా, (కదిలించే వార్త) జూన్ 13: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీగా పూర్తిస్థాయి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గౌరవనీయులు శ్రీ. హరీష్ కుమార్ గుప్తా ఐ.పీ.ఎస్.ని శుక్రవారం రోజు అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ. వి.విద్యాసాగర్ నాయుడు ఐ.పీ.ఎస్. డిజిపి ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వర్షాకాలంలో బొప్పాయి పండ్లను తప్పనిసరిగా తినాల్సిందే.. ఎందుకో తెలుసా..?

ఎ బొప్పాయి పండ్లు మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. కానీ బొప్పాయి పండ్లను మనం వర్షాకాలంలో ఎక్కువగా తినాల్సి ఉంటుంది. బొప్పాయి పండ్లను తినడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. వర్షాకాలంలో ఈ పండ్లను తినాలా, వద్దా అని చాలా మంది సందేహిస్తుంటారు. కానీ ఈ పండ్లను ఈ సీజన్‌లోనే కచ్చితంగా తినాలని వైద్యులు సూచిస్తున్నారు. బొప్పాయి పండ్లలో అనేక ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. బొప్పాయి పండ్లలో పపైన్, కైమో పపైన్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి జీర్ణ రసాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. మనం తిన్న ఆహారంలో ఉండే ప్రోటీన్లు, కొవ్వులను జీర్ణం చేయడంలో ఇవి సహాయం చేస్తాయి. వర్షాకాలంలో మన జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. కానీ బొప్పాయి పండ్లను తింటే జీర్ణ వ్యవస్థను యాక్టివ్‌గా ఉండేలా చేయవచ్చు. దీంతో ఆహారం సులభంగా జీర్ణం అవడమే కాదు, గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం వంటి సమస్యలు తగ్గుతాయి.

ఇన్ఫెక్షన్లకు చెక్..

వర్షాకాలంలో ఫుడ్ పాయిజనింగ్ జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కానీ బొప్పాయి పండును తింటే ఫుడ్ పాయిజనింగ్‌ను నివారిస్తుంది. ఇందుకు కారణం అయ్యే బ్యాక్టీరియా, ఇతర క్రిములను నాశనం చేసే గుణాలు బొప్పాయి పండ్లలో ఉంటాయి. ఈ పండ్లను తింటే విరేచనాలు తగ్గుతాయి. పొట్టలో ఉండే నులి పురుగులు సైతం నశిస్తాయి. మలబద్దకం ఉన్నవారు బొప్పాయి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. విరేచనం సాఫీగా అవుతుంది. పేగుల్లో ఉండే మలం పూర్తిగా బయటకు వస్తుంది. బొప్పాయి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. విటమిన్ ఎ, విటమిన్ ఇ, ఫ్లేవనాయిడ్స్ తదితర యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఈ పండులో అధికంగా ఉంటాయి. ఇవి వర్షాకాలంలో సహజంగానే మనకు వచ్చే ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయం చేస్తాయి. ఈ సీజన్‌లో వచ్చే ఫ్లూ, దగ్గు, జలుబు వంటి ఇన్‌ఫెక్షన్లను తగ్గేలా చేస్తాయి. ఈ పండులోని విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచి వ్యాధులను తగ్గేలా చేస్తాయి. కనుక ఈ సీజన్‌లో బొప్పాయి పండ్లను విడిచిపెట్టకుండా తినాలని వైద్యులు సూచిస్తున్నారు.

నొప్పులు, వాపులకు..


బొప్పాయి పండ్లను తినడం వల్ల శరీరంలోని వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి బొప్పాయి పండ్లు ఎంతగానో మేలు చేస్తాయి. బొప్పాయి పండ్లలో ఉండే విటమిన్లు ఎ, సి, ఇ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయం చేస్తాయి. వర్షాకాలం కారణంగా గాలిలో తేమ అధికంగా ఉంటుంది. దీంతో చర్మం డల్‌గా మారుతుంది. కొందరికి దురదలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు బొప్పాయి పండ్లను తింటుండాలి. లేదా వీటిని గుజ్జుగా చేసి ఫేస్ ప్యాక్‌లా కూడా ఉపయోగించవచ్చు. బొప్పాయి పండు ఫేస్ ప్యాక్‌ను వాడితే ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. మొటిమలు, మచ్చలు సైతం పోతాయి.

రువు తగ్గేందుకు..


వర్షాకాలంలో తలెత్తే విరేచనాల సమస్య వంటి వాటి కారణంగా కొందరికి శరీరంలో ద్రవాలు త్వరగా బయటకు పోతాయి. అలాంటి వారు బొప్పాయి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. ఈ పండ్లలో ఉండే ఎంజైమ్‌లు జీవక్రియలను సరిగ్గా నిర్వహించడంలో సహాయం చేస్తాయి. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనే డైట్‌లో ఉన్నవారు బొప్పాయి పండ్లను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. ఈ పండ్లలో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లను రక్షిస్తుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే శుక్లాల సమస్య రాకుండా చూస్తుంది. బొప్పాయి పండ్ల గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల షుగర్ ఉన్నవారు ఈ పండ్లను తిన్నా షుగర్ లెవల్స్ పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ పండ్లను తింటే ఎంతో మేలు జరుగుతుంది.

## సామాన్య ప్రజలపై కక్షగట్టిన ప్రభుత్వాలు

అబద్ధాలతో అమాయక ప్రజలను నమ్మించి ఎన్నికలలో గెలిచాక ఊసరవెల్లులు కూడా సిగ్గుపడేటట్టు ఈ నాయకులు ఎందుకు తయారవుతున్నారు? వారిలో కనీస మానవ విలువలు లేకనా, లేక ప్రజల బుద్ధి మందగిస్తున్నదా? దీనికి ఏది కారణమైనా, బలయ్యేది మాత్రం నిస్సహాయులైన సామాన్య ప్రజలే!ప్రస్తుతం మన దేశ పరిస్థితి గమనిస్తే ఈ నరబలి ఏ స్థాయిలో జరుగుతుందో తెలుస్తుంది. గుజరాత్‌ను అప్రతిహతంగా మూడు సార్లు గెలిచి పాలించిన ప్రస్తుత ప్రధానమంత్రి పాలన ఆ రాష్ట్రంలో ఎలా జరిగిందో ఇతర రాష్ట్రాల ప్రజలకు తెలిసే అవకాశం లేదు. ఎందుకంటే ఇప్పుడు దేశంలో చేస్తున్నట్టే ప్రజాధనం కోట్లల్లో ఖర్చుపెట్టి మోదీ మానియా సృష్టించి తప్పుడు ప్రచారాలు చేసి ఉంటారాయన. సాంకేతికత అభివృద్ధిని స్వార్థ ప్రయోజనాలకు ఎలా ఉపయోగించుకోవచ్చో పాశ్చాత్య రాజకీయ నాయకులు మన ప్రధానమంత్రి దగ్గర నేర్చుకోవాలి. అసలు ఇది మౌఖికంగా మొదలుపెట్టినది ఆయన కంటే సీనియర్‌ని, యాభై ఏండ్ల రాజకీయ అనుభవం ఉన్నవాడినని ప్రచారం చేసుకునే నారా చంద్రబాబు నాయుడు. పదే పదే చెయ్యని పనులు తానే చేశానని చెప్పడంతో దేశంలో, రాష్ట్రంలో నిరక్షరాస్య, అమాయక పల్లెటూరి ప్రజలు, ఆయన వలన లబ్ధి పొందిన ఇతర అక్రమ వ్యాపారాలు చేసేవాళ్లూ నమ్మే పరిస్థితి వస్తుంది. నిన్న మొన్న కడపలో బాబు చేసిన ప్రసంగం విన్నాం. తను 1999 నుంచీ 2004 వరకు వేసిన పునాదుల మీద కేసీఆర్ నడిచి తెలంగాణ రాష్ట్రంలో సంపద సృష్టించగలిగారని పాపం ఆ అమాయక ప్రజలకు చెప్పారు. మానవ చరిత్రలో ఇప్పటిదాకా అత్యంత ధనవంతుడు హైదరాబాద్ రాష్ట్ర అధిపతి నిజాం అన్న సంగతి పాపం ఆంధ్ర ప్రాంతం వారికి ఏమి తెలుస్తుంది? అయితే ఇప్పుడున్న భారతదేశ రాజకీయ నాయకులలో బాబు గారు అత్యంత ధనవంతుడన్న విషయం అందరికీ తెలిసిందే! మరి 1978లో రాజకీయాలలో అడుగుపెట్టినప్పుడు ఈయన ఉమ్మడి ఆస్తి రెండెకరాలు మాత్రమే ఉన్నవాడు. బాబు సంపద తాను అధికారంలో ఉన్న పద్నాలుగేండ్లలోనే సంపాదించారన్నది తేటతెల్లం, ఎలా సంపాదించాడో అన్నదానికి మనకు రుజువులు దొరకకపోయినా! ప్రస్తుతం మోదీ, అదానీ, అంబానీ సాలెగూడు ప్రజలను కీటకాలని చేసి మింగేస్తుందన్న విషయాలు ఒక్కొక్కటీ బయట పడుతున్నాయి. 2014 ఎన్నికలకు ఆయన ఇస్తానన్న రూ.15 లక్షల ధనం 11 ఏండ్లయినా ప్రజలకు పైసా కూడా అందలేదు. కానీ, ఈ 11 ఏండ్లలో మోదీ వేల కోట్లు ప్రజా ధనం వెచ్చించి 154 విదేశీయాత్రలు చేశారన్నది మాత్రం సత్యం. పాపం 10 లక్షల డ్రెస్సు, 2 లక్షల నల్ల కళ్లజోడు, ఒక లక్ష రూపాయల బూట్లు ధరించి ఆ యాత్రలు చేసినా ఫలితం దక్కలేదు. పాకిస్థాన్ ఉగ్రవాదులు భారతీయులని నిర్దాక్షిణ్యంగా చంపినా, ఈ విశ్వ గురువు అనుకుంటున్న వారికి ఏ ఒక్క దేశమూ అండగా నిలవలేదు, రష్యాతో సహా. మరి ఈ పదకొండేండ్లు ఇటు ప్రజలకు ఏమి చెయ్యక, అటు విదేశాలలో పేరు ప్రఖ్యాతులు, ప్రతిష్టలు సంపాదించక ఈయన ఏమి ఉద్ధరించినట్టు? ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను పడగొట్టడం, గెలిచిన విపక్ష నాయకులను భయపెట్టో, డబ్బిచ్చో కొనేయడం తప్ప ఈయన ఏమి సాధించినట్టు. అత్యంత వైవిధ్యం కలిగిన దేశంలో మత విద్వేషాలను రగిలించి, ప్రజలను విడదీయటం, విపక్షాల మీద అధికారం ఉపయోగించి కక్ష తీర్చుకోవటం తప్ప ఈయన ఆత్మకథలో ఇంకేముంటుంది? ఇక యాభై ఏండ్ల రాజకీయ అనుభవజ్ఞుడు, తెలంగాణలో సర్‌ప్లస్ ధనం దోచుకొని, ఉద్యోగాలు, వ్యాపారాలు, తన వర్గం వారికి దోచిపెట్టి, భూములు ఆక్రమించి, ఏ సంక్షేమమూ తెలంగాణ వారికి రాకుండా జాగ్రత్త వహించి, 58 ఏండ్ల వలస పాలనలో జరిగిన 35 వేల రైతు ఆత్మహత్యలలో సింహభాగం ఆయన పాలనలో జరగగా నేతన్నల కడుపులు మాడ్చి, వేలమంది యువకులను నక్సలైట్ల నెపంతో చంపించి, కేవలం ఆంధ్ర వ్యాపారస్థులను అపర కుబేరులని చేసినది ఈయన ప్రజా పాలనే. రెండు కండ్ల సిద్ధాంతం వల్లిస్తూ, తెలంగాణ అన్న పదాన్ని అసెంబ్లీలో వాడొద్దని నిషేధించిన నియంత ఈయన. పోనీ తెలివి ఉందా అంటే మోసపూరిత విధానాలే కానీ ప్రగతికి కావలసిన మేధ లేదు. మూడేండ్లలో కట్టబడిన తెలంగాణ సచివాలయం లాంటి భవనం తన అమరావతిలో ఒక్కటీ కట్టలేకపోయారు. పదేండ్లలో వెనుకబడిన తెలంగాణ అని ముద్రవేసిన ఈ రాష్ట్రం ఒక మేధావంతుడి చేతిలో అన్నిరంగాలలో దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఇక మన రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి మోసపూరిత విధానాలలో చంద్రబాబు గురుకులంలోనూ, కక్ష సాధింపు విధానాలలో గుజరాతీ గురుకులంలోనూ ఉన్నతస్థాయి శిక్షణ పొందిన నాయకుడు. సామాన్య ప్రజలను పీడించటానికి బహుశా ఏ నియంతకూ ఈయనకు వచ్చినన్ని ఆలోచనలు వచ్చి ఉండవు. చెరువుల పరిరక్షణ పేరిట బీదవారి ఇండ్లు కూల్చడం, ట్రాఫిక్ నియంత్రణ కోసమని చిరు వ్యాపారులను తరిమెయ్యడం, స్వపక్ష నాయకులను కాపాడుతూ, విపక్ష నాయకుల నిర్మాణాలు కూల్చేయటం, పచ్చని పొలాలలో ఫార్మా కంపెనీ పేరిట విధ్వంసం, ప్రమాదకర కెమికల్ ఫ్యాక్టరీల కోసం బక్క రైతుల భూములు లాక్కోవటం, బడుగు రైతుల భూములలో గోశాలలు వంటివి సామాన్యులకు ప్రత్యక్షంగా నష్టం కలిగిస్తే, కాళేశ్వరం వంటి ప్రాజెక్టును బద్నాం చేసి, ఇతర ప్రాజెక్టులు పూర్తిచెయ్యకుండా, తెలంగాణను అత్యంత నష్టపరిచే బనకచర్ల వంటి ప్రాజెక్టుల మీద, నీటి చౌర్యం మీద నోరు మెదపకపోవటం తెలంగాణ వ్యతిరేక విధానాలకు అద్దం పడుతున్నాయి. ఓ వైపు అడుక్కు తినాల్సిన పరిస్థితి అంటూనే ప్రపంచ అందాల పోటీలు, రాష్ట్రంలో కరెంటు ఇవ్వకుండా ఎక్కడో ఉన్న హిమాచల్‌ప్రదేశ్‌లో రెండు విద్యుత్తు ప్లాంట్లు పెడతామనడం ఏ రకమైన తెలివో ప్రజలే తేల్చుకోవాలి.




## జాయ సేనాపతి.. చారిత్రక కాల్పనిక నవల



కాకతీయ రాజధానిలో తిరుగుబాటు! సూత్రధారి మురారిదేవుడు!! తను ఎప్పుడూ చూడనిది, విననిది ఈ ముదిమి వయసులో చూస్తున్నాడు జాయసేనాపతి. తన బొందిలో ప్రాణం ఉండగా గణపతిదేవుని మాటకు ఎదురు ఎవ్వరు చెప్పినా బతకనివ్వనని తీర్మానించుకున్నాడు. పౌరులందరినీ ఏకం చేసి.. రాతికోట మహాద్వారం వద్దకు చేరుకున్నాడు. అక్కడున్న మురారిదేవుడు.. జాయసేనాపతిని, ఆయన వెంట ఉన్న పౌరసైన్యాన్ని చూసి తత్తరపడ్డాడు. రెండు చేతులతో కరవాలాన్ని గట్టిగా బిగించి పట్టుకున్నాడు జాయసేనాపతి. 'కాకతీయ సామ్రాజ్యంలో పుట్టిన కలుపుమొక్కను తొలగించాల్సిందే!' జీవితంలో తొలిసారి తనవారిపై.. తను ఎత్తుకుపెంచిన మేనల్లుడిపై కత్తి దూయక తప్పలేదు జాయసేనాపతికి. జాయప, మురారి.. ఇద్దరూ కత్తులతో తలపడ్డారు. ద్వారం లోపల జాయపుడు మురారితో యుద్ధం.. ద్వారం బయట రుద్రమ, మురారి సేనానులతో యుద్ధం. ప్రజలు నిబిడాశ్చర్యంతో మేనమామ, మేనల్లుళ్ల యుద్ధాన్ని చూస్తున్నారు. నాట్యకళ, యుద్ధకళ సమపాళ్లలో రంగరించిన డబ్బు ఐదేళ్ల జాయసేనాపతి మహా కౌశలం.. దుర్మార్గమూ, అర్హతలేని సింహాసనం కోసం అర్రులు చాస్తున్న కుటిలత్వమూ కలబోసిన మురారి కౌశలం ముందు గెలవలేకపోతోంది. హరిహరుణ్ని చంపిన ఉద్రేకంలో ఉన్న పురజనులు ఉద్వేగంతో మామ అల్లుళ్ల యుద్ధాన్ని ఉత్కంఠతో చూస్తున్నారు. అవతల రుద్రమ యుద్ధం.. ఇవతల జాయసేనాపతి యుద్ధం.. న్యాయంకోసం.. నీతి కోసం.. కాకతీయ సామ్రాజ్యం కోసం. పోరాడుతున్న వృద్ధ సింహం జాయసేనాపతి.. యువ దుర్మార్గం మురారిదేవుని ముందు నిలబడలేకున్నాడు. అంతా గమనిస్తున్న ప్రజలు అరిచారు. "జాయసేనాపతి.. రక్షించు.. కాకతీయ సామ్రాజ్యాన్ని రక్షించు!" "రుద్రమదేవిని రక్షించు.." "గణపతిదేవుణ్ని రక్షించు.." "కాకతీయ సామ్రాజ్యాన్ని రక్షించు" "ఆంధ్ర సామ్రాజ్యాన్ని రక్షించు" "తెలుగు సామ్రాజ్యాన్ని రక్షించు" మళ్లీ మళ్లీ అదే హోరు.. అదే పిలుపు.. ముక్తకంఠంతో.. దిక్కులు పిక్కటిల్లేలా.. ప్రజల నినాదాలు ఇస్తున్న శక్తితో ఓపిక తెచ్చుకుని వేగంగా కత్తి తిప్పుతున్నాడు జాయసేనాపతి. అప్పటికే తన కరవాలంతో ఆయన మీదికి దగ్గరగా వచ్చాడు మురారి. జాయపునికి శక్తి సరిపోవడం లేదు. పైచేయి సాధిస్తున్నాడు మురారి.. ఏదైనా చేయాలి.. హరహర మహాదేవ.. నటరాజా.. కరుణించు! హఠాత్తుగా ఏదో కొత్త శక్తి ఆవహించినట్లు చటుక్కున నడికట్టులో ఉన్న చురికను మరోచేతితో తీసి.. లిప్తపాటులో మురారి గుండెల్లో పొడిచాడు జాయపుడు. చివ్వున పొంగుతోంది రక్తం. మురారితోపాటు రక్తసిక్తం అయిపోతోంది జాయపుని శరీరం. ఏదో అయిపోతోందని.. ప్రాణాలు తనను వదలిపోతున్నట్లు గుర్తించాడు మురారి. గజగజ వణుకుతున్న చేతులను ఓపిక కూడదీసుకుని రెండు చేతులతో ఖడ్గం పట్టి ఎత్తి జాయసేనాపతి మీదికి ప్రహారం చేశాడు. అది తగలకుండా తప్పుకొని కరవాలంతో లాఘవంగా మురారి డొక్కలో గుచ్చాడు జాయపుడు. గుండెలోంచి, కడుపులోంచి ఉవ్వెత్తున రక్తం ఉబుకుతుంటే.. మురారి శరీరం నిలబడలేక తూలి, వణుకుతూ కూలిపోయింది. రెండు మూడు క్షణాలు గిలగిల కొట్టుకుని అచేతనమయ్యింది. పౌరులు వేగంగాపోయి కోట ప్రధాన ద్వారం తీశారు. పూర్తి రక్తసిక్తమైన శరీరంతో తడిసిన కరవాలం పట్టి నిలబడి ఉంది రుద్రమదేవి! చుట్టూ పది పదిహేను శవాలు!! మహాద్వారం అవతల రుద్రమ.. ఇవతల జాయసేనాపతి!! శత్రువుల రక్తంతో తడిసి ఉన్న శరీరాలు.. ఒకరినొకరు చూసుకుని విజయచిహ్నంగా కత్తులు ఎత్తి పట్టారు. జనులు జయజయధ్వానాలు చేశారు. జనం ప్రవాహంలా పరుగుపరుగున వస్తున్నారు. కొందరు పిడికిళ్లు పట్టి రుద్రమదేవి వైపుగా పోతూ జయజయధ్వానాలు చేస్తున్నారు. ఆంధ్రనగరి సింహద్వారం వద్ద పిడికిళ్లు గాలితో ఎగసిపడుతుండగా.. కాకతీయ ప్రజానీకపు సింహనాదాలు మారుమోగుతున్నాయి. "కాకతీయ సామ్రాజ్యానికి.. జై..' "తెలుగు రాజ్యానికి.. జయ జయ.." "ఆంధ్ర నగరి.. జయ జయ జయ" అప్పటికి యుద్ధావేశం కొంత తగ్గింది. కాళ్ల వద్ద కింద పడి ఉన్న ముద్దుల మేనల్లుడి పార్థివ శరీరం చూడలేక కళ్లు మూసుకున్నాడు. మురారి ఊపిరి తీసిన చురకత్తిని బుగ్గకు ఆనించుకుని తలవొంచుకుని గుండెలు పగిలేలా ఏడుస్తున్నాడు మేనమామ జాయచోడ మహారాజు. రుద్రమదేవి పరుగున వచ్చి వచ్చి కత్తి పారవేసి జాయసేనాపతి కాళ్లపై పడిపోయింది రొప్పుతూ. ఆమె కన్నీరు ఆయన పాదాలను తడుపుతున్నాయి. "కాకతీయ యోధుడివి నువ్వే మామా.. నేను కాదు.. నువ్వే!!" గుండెలు పగిలేలా పెద్దపెట్టున ఏడుస్తున్నారు ఇద్దరూ.. వారితో గొంతు కలిపి ఏడుస్తోంది అనుమకొండ!! నిశ్శబ్దంగా ఉంది అంతఃపురం. విశాలమైన మందిరాలు విషాదంగా.. చెప్పలేని బాధ అంతటా వ్యాపించినట్లు.. లోలోపలి బడబాగ్ని ఏదో పెటిల్లున పగిలినట్లు.. వ్యాకులిత అంతరంగం కల్లోలితమవుతూ తల్లడిల్లిపోతున్నట్లు.. వేల శవాలు కాలుతున్న శ్మశానమేదో లోలోపల మండుతున్నట్లు.. మెల్లగా నిశ్శబ్దంగా లోపలికి వచ్చాడు జాయసేనాపతి. శరీరమంతా రక్తసిక్తం. చెయ్యరానిది చేసినట్లు.. రక్తంతో తడిసిన చేతులు, వేళ్లు వణుకుతున్నాయి. కాళ్లు స్వాధీనంలో లేవు. అయినా బలవంతంగా నడిచివచ్చినట్లు నిస్సత్తువుగా కూలబడి తల్పం వైపు చూశాడు. కుడ్యానికి శరీరాన్ని ఆనించి శూన్యంలోకి చూస్తూ గణపతిదేవుడు. నిశ్శబ్దంగా పడుకుని ఊర్ధ్వముఖంగా చూస్తోన్న నారాంబ.. ఒక్కొక్క మాటే కూడబలుక్కుంటూ ఊపిరితో కలగలిసిన అక్క నారాంబ మాటలు.. "రా జాయా! అక్కడే ఆగిపోయావేం తమ్ముడా.. నా కొడుక్కి ఎవ్వరూ శిక్ష వెయ్యకూడదని.. వేస్తే నువ్వే వెయ్యి అన్నాను. నాకు గుర్తుంది జాయా.. గుర్తుంది. 'అక్కా! నీ ఆజ్ఞను పాటించి నీ కొడుక్కి శిక్షవేశాను అక్కా!' అని చెప్పడానికి వచ్చావేమో జాయా.. ఆ శిక్ష నాకు తెలిసింది. నాకు.. తెలి.." నారాంబ ఆఖరివాక్యం పూర్తవ్వలేదు. పూర్తి నిశ్శబ్దం. భర్త గణపతిదేవుడు, తమ్ముడు జాయసేనాపతి.. ఇద్దరూ కదలలేదు. తల్పం వంక తలతిప్పి చూడలేదు. ఎవరికి వారు కుమిలికుమిలి ఏడుస్తున్న శబ్దం.. వారిద్దరికీ తప్ప మరొకరికి వినిపించడం లేదు. అన్నిటికంటే కాలం గొప్పది. దానికి విజయాలు అపజయాలు ఒక్కటే.. అన్నిటికీ మరపు అనే మందు పూసి ఊరడిస్తుంది. మురారి చేసిన రాజ్యద్రోహం, తన చేతులతో ఎత్తుకుని పెంచిన తన మేనల్లుడిని కాకతీయ రాజ్యం కోసం స్వహస్తాలతో ఆంధ్రనగరి ప్రధానద్వారం వద్ద పొడిచి చంపిన జాయసేనాపతి మహోన్నత త్యాగం.. చివరికి.. కేతకిపురం వద్ద తనపై దాడి చేసిన దుండగులతో పోరాడుతూ వచ్చి అనుమకొండ కోట మహాద్వారం బయట రాణి రుద్రమ మట్టుపెట్టడం.. గర్భశోకంతో నారాంబ మరణం.. అన్నీ కాలం రెక్కల కింద ముడుచుకుంటున్న వేళ.. రుద్రమదేవికి అధికారికంగా పట్టాభిషేకం నిర్వహించాలని గణపతిదేవుడు నిర్ణయించాడు. ఈసారి కూడా రుద్రమ అంగీకరించలేదు. "ఇంతకాలం నేను సింహాసనంపై కూర్చునే యుద్ధాలు చెయ్యలేదు. పరిపాలన చెయ్యలేదు. ఇప్పుడు మాత్రం సింహాసనం అవసరమా తండ్రీ.." "నిజమే బిడ్డా! స్పష్టమైన నిర్ణయం తీసుకోలేని మా అశక్తతను ఆ రుద్రదేవుడు కోపగించుకున్నాడేమో. ఇన్ని ఘోరాలు మేము బతికి ఉండగానే చూశాం తల్లీ. చాలమ్మా.. ఇక చాలు. ఈ ఘోరాలు ఇక చాలు!" అంతకుమించి ఏమీ అనలేక పోయాడు. వారసత్వ పోరులో మురారిదేవుడు మరణించడం తెలిసి తీవ్రంగా బాధపడ్డవాడు దేవగిరి మహాదేవుడు! కాకతీయ సామ్రాజ్య నాశనాన్ని నరనరానా కోరుకునే ఆగర్భశత్రువు దేవగిరి మహాదేవుడు! ముత్తుకూరు యుద్ధంలో గెలిచినా కూడా రాణిరుద్రమ బతికే ఉండటం.. తమ విజయానికి సహకరించిన ప్రాణమిత్రుడు మురారిదేవుడు మరణించడం.. మహాదేవుడు భరించలేకపోతున్నాడు. ఏది ఏమైనా ఆమెను తుదముట్టించాలని.. కాకతీయ రాజధాని అనుమకొండపై దండెత్తి వస్తున్నాడు. కనీస సంధివిగ్రహి మర్యాదలను కూడా తోసిరాజని మహాసైనిక పారావారంతో బయలుదేరాడు. అనుమకొండ కోటపైకి సరాసరి దాడి చేయడానికి కదలి వస్తున్నాడు. వేగులు చెప్పిన సమాచారంతో రాణి రుద్రమ కూడా అందుకు సంతోషించింది. "రా.. రా.. నీ చావు ఇక్కడ నా కోటలో ఉంది!" "సింహాసనం అధిష్టించినా లేకున్నా నువ్వే కాకతీయ సామ్రాజ్ఞివి. మా వారసురాలివి. ఆంధ్రప్రజల ధన మాన ప్రాణాలను కాపాడాల్సిన మహానేతవు, యుద్ధయోధవు నువ్వే. ఏం చేస్తావో చెయ్యి. ఇంతకాలం మనం వెళ్లి యుద్ధం చేశాం. ఇప్పుడు మనం బలహీనపడ్డామని, ఆడది పాలిస్తున్నదని, చులకనగా భావిస్తూ మనపైకే దండెత్తి వస్తున్నాడు ఆగర్భశత్రువు దేవగిరి రాజ్యపు ప్రస్తుత పాలకుడు మహాదేవుడు. ఏం చేస్తావో చెయ్యి. నిన్ను నువ్వు నిరూపించుకో! పోరాడు. చరిత్రలో నీకొక స్థానాన్ని సృష్టించుకో.." తల్పానికే పరిమితమైన చక్రవర్తి గణపతిదేవుడు కలిగించిన ఉద్వేగం రాణిరుద్రమలో ఉద్రేకమయ్యింది. తన ముఖ్య అనుచరులతో మంతనాలు జరిపింది. తదితర మహాయోధులు. స్కంధావారం నిర్మించి యుద్ధస్తంభం పాతి తాంబూలాలు ఇచ్చిపుచ్చుకుని ధర్మయుద్ధం చేయడం వేరు, స్థల దుర్గాలైన రాజధానులపై దాడిచేయడం వేరు. ఎలాంటి చర్చలు లేకుండా వచ్చి పడుతున్నాడు మహాదేవుడు. సేనానులకు, సాహిణులకు, మందడిలకు వారివారి స్థానాలను చెప్పింది. చతురంగ బలగాలతో దళాలను నిర్మించింది. ప్రజలను సమాయత్తపరచింది. అంచె దళాలను హెచ్చరించింది. కోట ద్వారాలు ఎప్పుడు మూసివేయాలో, ఎప్పుడు తెరవాలో ప్రణాళిక రచించింది. నిర్మాణంలో ఉన్న సౌకర్యాలనన్నింటినీ ఎలా ఉపయోగించుకోవాలో నగర దండనాయకులతో చర్చించి తగిన ఏర్పాట్లు చేసింది. ఆంధ్రనగరి ఓరుగల్లు నగరం ప్రణాళిక ప్రకారం నిర్మించిన మహానగరం. మూడు తరాలుగా నిర్మిస్తోన్న మహాసృష్టి. మొత్తంగా ఏడుకోటలతో బలిష్టమై దుర్భేద్యమైనది. ఇటుకకోట, కంపకోట, కంచుకోట, ఇనుపకోట, మట్టికోట, గవని కోట, రాతికోట అనే ఈ ఏడుకోటల మధ్యలో సమాజం ఉంటుంది. కోట అంటే ప్రాకారం. ప్రతి ప్రాకారం దాదాపు పది గవ్యూతుల ఆవృత్తంలో ఉంటుంది. బయటి ప్రాకారం మట్టికోట అయితే.. లోపల చివరి ప్రాకారం రాతికోట. ప్రతి ప్రాకారానికి నాలుగు ద్వారాలు, డబ్బు రెండు బురుజులు ఉన్నాయి. బురుజులపై ప్రత్యేక సైనికదళం. ఒంటరులు అంటారు వాళ్లను. ఒంటరిగా పోరాడటంలో వారు నిష్ణాతులు. అన్నిరకాల ఆయుధాలనూ ఉపయోగించగలరు. మొత్తం అన్ని ప్రాకారాలు అభేద్యమైన రక్షణ వ్యవస్థలతో ఉన్నాయి. ప్రతి కోటకు బయటవైపు అగడ్త ఉంటుంది. దానిలో ఉన్న మొసళ్లు నాలుగడుగులు ఎగిరి.. మొత్తం మనిషిని పట్టి మింగివేయగలవు. వాటిని దాటి ప్రాకారం ఎక్కడం కలలో కూడా సాధ్యం కాదు. లోపలివైపు మెట్లు ఉంటాయి. వాటి వెంట వేడినీళ్లు మరిగించే ఏర్పాట్లున్నాయి. ఆ నీటిని పట్టి శత్రువులపై పోయగల వసతులున్నాయి. అత్యంత కట్టుదిట్టమైన ఏడు ప్రాకారాలు దాటి మహారాజును పట్టి బంధించడం దేవతలరాజు ఇంద్రుడి తరం కూడా కాదు. ఎవడైనా శత్రువులాంటి వాడు లోపలికి ప్రవేశిస్తే గందర

# జల్ జో న హెూతా తో ఏ జగ్ జాతా జల్



రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని రేవంత్‌రెడ్డి సర్కారు కొలువుదీరాక కాళేశ్వరం ప్రాజెక్టుకు మకిలిపట్టింది. ఆ ప్రభుత్వం కక్షపూరితంగా ప్రాజెక్టును పండబెట్టడంతో పంటలన్నీ ఎండిపోయాయి. తత్ఫలితంగా ఈ ఏడాది సాగు విస్తీర్ణం భారీగా పడిపోయింది. పంటలు ఎండిపోయి తెలంగాణ తల్లి తల్లడిల్లుతున్నది. అన్నపూర్ణగా వెలుగొందిన రాష్ట్రం కాస్త రైతన్న కన్నీటితో, ఆకలితో అల్లాడే దుస్థితికి చేరుకున్నది. కేసీఆర్ పేరును చెరిపివేయాలనే కుట్రలో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక వైఖరిని అవలంబిస్తున్నది. పానీకి హర్ ఏక్ బూంద్ దేతీహై జిందగాని జల్ జో నహెూతా తో ఏ జగ్ జాతా జల్'అంటే ప్రతీ నీటి చుక్క మనకు జీవితాన్నిస్తుంది. జలం లేకపోతే జగం ఎండిపోతది, మండిపోతది' అని దీనర్థం. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన గోదావరి గురించి పెద్దాయన సుందిల్ల రాజన్న రాసిన ఓ పాట గుర్తువస్తున్నది. 'పుష్కరాలకొకసారి నీ వాడిలో స్నానమాడి పసివాన్నను కుంటా తల్లి, జలాశయాలకు నిలయం జలచరాసుల సహవాసం పశువులు పక్షులకే కాదు జీవకోటికాధారం పుడమిని తరియింపజేసి పుష్కలంగ పారుతల్లి గోదారమ్మ ఓ గోదారమ్మ..' జీవనది పుష్కలంగా పారుతూ బంగాళాఖాతంలో కలిసి వృథా కాకుండా ప్రతీ బొట్టును ఒడిసిపట్టుకొనే దృఢసంకల్పమే ఈ పాజెక్ట్. కానీ, పుడమి ఏం పాపం జేసిందని నిర్దాక్షిణ్యంగా చుక్క చుక్క ఒడిసిపట్టుకున్న నీటిని వదిలేసిండు రేవంత్‌రెడ్డి. సహజమైన సర్వకోటి జీవరాశికి ఆధారమైన జలసంపదను నాశనం జేశాడు రేవంత్ రెడ్డి. అదీ కేసీఆర్ ఆనవాళ్లు ఉన్నాయనే గదా. రేవంత్ ప్రభుత్వానికి చేతనైతే ప్రజాపాలనలో ప్రజల యోగక్షేమాలే పరమావధి అయినప్పుడు నీళ్లిచ్చి నిరూపించుకోవచ్చు గదా ఈ రేవంత్. రైతుల ఆత్మహత్యలను ఆపాలని, ప్రజాసంక్షేమం కోసం చారిత్రక నిర్ణయంతో కేసీఆర్ నీరిచ్చారు. మరి రేవంత్ ప్రభుత్వమేం జేసింది? వ్యక్తిగత, రాజకీయ కక్ష కోసం నిండు గోదావరినే ఎండబెట్టింది కదా. దానిపై సవాలక్ష అభియోగాలు మోపుతుంది గదా. బహుళార్థ సాధక ప్రాజెక్టుల నిర్మాణాల్లో ఆటంకాలు, అవరోధాలు, విధివంచితాలు, కష్టనష్టాలు అనివార్యంగా సంభవిస్తాయనేది చరిత్ర ఎరిగిన సత్యం. గత ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయాలను గాని, నిర్మించిన ఏ ప్రాజెక్టులను గాని పరిరక్షించి అనునిత్యం ప్రజలకు ఉపయోగంలో ఉంచే బాధ్యత ప్రస్తుత ప్రభుత్వానిదే. కానీ, ఈ ప్రభుత్వం అలా చేయడం లేదు. ఇది పేరుకే ప్రజాపాలన. నిజానికి అప్రజాపాలనే గాని ఇంకోటికాదు. ఓ దిక్కు పక్కరాష్ట్ర ముఖ్యమంత్రి గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీల గోదావరి జలాలను మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారు. అందుకోసం 150 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో బొల్లపల్లి వద్ద ఒక భారీ కృత్రిమ బరాజ్‌ను నిర్మించడానికి ప్రతిపాదించారు. రూ.80 వేల కోట్ల ఖర్చుతో కూడుకున్న ఈ ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం అందించాలని చంద్రబాబు కోరిన వెంటనే మోదీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు వార్తలు వస్తున్నాయి. ఏపీకి దీన్నొక గేమ్‌ఛేంజర్‌గా చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలు అంతాఇంతా కాదు. కొంచెం నిగూఢంగా ఆలోచిస్తే పేరుకే 200 టీఎంసీల వరద నీళ్లని అంటున్నారు. కానీ, దీని ద్వారా ఊహించలేని జలదోపిడీ జరుగబోతుందన్నది వాస్తవం. ఒకవేళ చంద్రబాబు చెప్తున్నట్టుగానే జీబీ లింక్ పూర్తయితే ఏపీలోని నలుమూలలకు గోదావరి వరదలు తొక్కుతుంది. అందుకు అవసరమైన కెనాల్ వ్యవస్థను కూడా ఎప్పుడో సిద్ధం చేసుకున్నారు. ఒక విధంగా చెప్పాలంటే చంద్రబాబు-మోదీ జతకట్టి మన నీటి హక్కులను హరించేందుకు విఫలయత్నం చేస్తున్నారు. ఒక జల గజ దోపిడీ. కానీ, ఏ మాటకామాట చెప్పుకోవాలి. ప్రజల ఆకాంక్షల ప్రకారం పాలన చేయడమనేది నాయకుడి లక్షణం. కానీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహారం మాత్రం ఇలా ఉంది. స్వరాష్ట్ర ప్రజలు నీరులేక కటకటలాడినా ఆయనకు పట్టదు. అంతేగాక, కాళేశ్వరం విషయంలో కేసీఆర్‌కు నోటీసులు పంపుతూ, తన సీటును కాపాడుకునేందుకు ధీటైన మాటలు మోసుకెళ్లడమే తప్ప అక్కడ నుంచి చిల్లిగవ్వ తెచ్చిన దాఖలాల్లేవు.

# పని ఆవగింజంత.. ప్రచారం గుమ్మడికాయంత!



'రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. అయినప్పటికీ ఉద్యోగులకు సాధ్యమైనంత మేరకు మేలు చేయాలి, వారి సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచనతోనే మా ప్రభుత్వం ఉన్నది. మొదటి తారీఖునే జీతాలు చెల్లిస్తున్నాం. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, కొత్త పథకాలూ తీసుకొచ్చాం. ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా ప్రభుత్వ బాధ్యత. ఉద్యోగుల సమస్యలకు క్యాబినెట్ సమావేశంలో పరిష్కార మార్గాన్ని కనుగొంటాం' అని ఉద్యోగ సంఘాల జేఏసీ సమావేశంలో సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగులను నమ్మబలికారు. అంతకుముందు ఉద్యోగుల సమస్యలపై నియమించిన త్రీమెన్ కమిటీ ఉద్యోగ సంఘాలతో పలుమార్లు సమావేశమై, స్వీకరించిన విజ్ఞప్తులను మంత్రుల కమిటీకి నివేదించింది. కానీ, ఇప్పుడు ఉద్యోగులకు ఒరిగిందేమిటి? అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు చేసింది. ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న మూడు డీఏల తక్షణ చెల్లింపు, మొదటి తారీఖున వేతనాలు, సప్లిమెంటరీ బిల్లులను 15 పని దినాల్లో చెల్లించడం, సీపీఎస్ విధానం స్థానంలో ఓపీఎస్, సకాలంలో డీఏ ప్రకటన, జీవో 317ను సమీక్షించడం, ఏటా వేసవిలో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు, ఆరు నెలల్లోపు కొత్త వేతన సవరణ కమిషన్ సిఫారసుల అమలు, అన్ని దవాఖానల్లో, అన్ని రోగాలకు వైద్య సదుపాయం అందేలా హెల్త్‌కార్డులు లాంటి అనేక హామీలను అభయహస్తం పేరిట విడుదల చేసిన మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పొందుపరిచింది. కానీ, 16 నెలలైనా డిమాండ్లపై ఉలుకుపలుకు లేదు. ఈ నేపథ్యంలో 205 ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో కూడిన ఉద్యోగుల జేఏసీ 2024 ఆగస్టు 29న ఏర్పాటైంది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు సహా 57 డిమాండ్లను (అందులో 12 మాత్రమే ఆర్థికపరమైనవి) ప్రభుత్వం ముందుంచింది. కానీ, ఉద్యోగులకు దక్కింది ఒక డీఏ, మిగతా ఆర్థిక డిమాండ్లను మార్చి తర్వాత పరిష్కరిస్తామనే హామీ మాత్రమే. నిజానికి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే ఆర్థిక భారం లేని 45 డిమాండ్లకు పరిష్కారం దొరికేది. వాస్తవానికి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 16 నెలల వరకు ఉద్యోగులు వేచిచూశారు. అయినప్పటికీ ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదు. ఆందోళనకు సిద్ధమైన ఉద్యోగులతో చర్చించకుండా ముఖ్యమంత్రి తన హోదాను మరచి అసహనంతో 'నన్ను కాల్చుకు తిన్నా.. కోసుకుతిన్నా, జీతాలివ్వడానికి డబ్బులు లేవు. జీతాలివ్వడం కోసం ఏ సంక్షేమ పథకాన్ని ఆపమంటారో చెప్పండి' అని ప్రకటించారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని, ప్రజలకు, ఉద్యోగులకు మధ్య చిచ్చుపెట్టే కుట్ర ఆ వ్యాఖ్యల వెనుక దాగి ఉన్నదని జేఏసీ స్పందించింది. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని మాత్రమే తాము కోరుతున్నామని జేఏసీ బదులిచ్చింది. అయితే, తాజాగా క్యాబినెట్ ఆమోదించిన డిమాండ్లు ఉద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేశాయి. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలలో ప్రస్తుతం ఒక్క డీఏ మాత్రమే చెల్లిస్తామని, ఆరునెలల తర్వాత ఏప్రిల్‌లో మరో డీఏ ఇస్తామని క్యాబినెట్ ప్రకటించింది. ప్రతినెలా రూ.700 కోట్లను ఉద్యోగుల బకాయిల చెల్లింపు కోసం విడుదల చేస్తామని చెప్పింది. ఉద్యోగి భాగస్వామ్య చెల్లింపుతో వైద్య చికిత్సలకు అనుమతిస్తూ ఆరోగ్య ట్రస్టు ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, ఇందులో ఆర్థిక భారం లేని డిమాండ్లను వెంటనే ఆమోదిస్తున్నామనే ప్రకటన లేదు. మరి అభయహస్తం హామీల సంగతేమిటి? వెంటనే మూడు డీఏలు, ఆరు నెలల్లో పీఆర్సీ, సీపీఎస్ రద్దు వంటి హామీలను క్యాబినెట్ బుట్టదాఖలు చేసిందా? అనే అనుమానాలు ఉద్యోగుల్లో మొదలయ్యాయి. 2025 జూలై, 2026 జనవరిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించే డీఏలతో కలిపి మళ్లీ 5 డీఏలు పెండింగులో ఉంటాయి. 5 డీఏలు ఏ రాష్ట్రంలోనూ పెండింగ్‌లో లేవు. డీఏ ఇవ్వడానికే బడ్జెట్ లేకపోతే ఇంకా పీఆర్సీ అటకెక్కినట్టేనా? క్యాబినెట్ చర్చలో పీఆర్సీ ప్రస్తావనే లేదు. 2023 జూలై 1 నుంచి ఇవ్వాల్సిన పీఆర్సీకి ఇప్పటికే 24 నెలలు గడిచిపోయింది. ఈ పీఆర్సీ ప్రకటనతో ఇంకెన్ని నెలలు నష్టపోవాలో? నగదు రహిత చికిత్స కోసం ప్రతి ఉద్యోగి, పెన్షనర్ నుంచి నెలకు రూ.500 తీసుకునే ప్రతిపాదన వల్ల లాస్ట్ గ్రేడ్ ఉద్యోగులకు, పెన్షనర్లకు, గెజిటెడ్ ఉద్యోగులకు మధ్య తేడా ఉండదు. గుడ్డిలో మెల్లలాగా ఉద్యోగులు ఎదురుచూస్తున్న గరిష్ఠ పరిమితి లేని నగదు రహిత వైద్యం అందుబాటులోకి రావడం సంతోషకరం. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి చైర్మన్‌గా అధికారులతోపాటు ఉద్యోగులతో ట్రస్ట్ ఏర్పాటు చేయడం ఆహ్వానించదగినది. ఇక నెలకు రూ.700 కోట్ల చొప్పున బకాయిలు చెల్లిస్తే రూ.11 వేల కోట్లు చెల్లించడానికి ఎన్ని సంవత్సరాలు పడతాయో ఆలోచించాలి? ప్రతి నెల ఉద్యోగులు రిటైర్ అవుతుంటారు. ఏ నెలలో రిటైర్ అయినవారికి ఆ నెలలోనే బెనిఫిట్స్ చెల్లించడం కోసం ఇంకా ఎంత కాలం ఎదురుచూడాలో? ఇచ్చేది ఆవగింజంత, చేసుకునే ప్రచారం మాత్రం గుమ్మడి కాయంత! ప్రభుత్వం ఒక డీఏ ఇస్తూ, 2 డీఏలు ఇస్తున్నట్టు ప్రచారం చేసుకుంటున్నది. ఈ మాత్రం దానికే ఘనత వహించిన జేఏసీ హర్షం వ్యక్తం చేస్తున్నది. ప్రభుత్వానికి కృతజ్ఞతలూ చెప్పింది. ఆందోళన చేస్తారా, లేదా అన్నది స్పష్టత లేదు. ఉద్యోగుల్లో పోరాట పటిమను పెంచి, ఆందోళనను తీవ్రతరం చేయాల్సిన నాయకత్వం చేష్టలుడిగి, ఇచ్చిందే మహాభాగ్యమని సంతోషపడటం శోచనీయం. ఇప్పటికైనా జేఏసీ నాయకత్వం మేల్కొని ఉద్యోగులను పోరాట పథంలో నడిపించాలి. ఆర్థిక, ఆర్థికేతర డిమాండ్ల సాధనలో కీలకపాత్ర పోషించాలి. లేకపోతే ఉద్యోగుల ప్రయోజనాలు అపరిష్కృతంగా ఉండి, తీవ్రంగా నష్టపోతారు.

# తక్కిన వారికైనా వివేకం వద్దా?

కాంగ్రెస్, ప్రజాస్వామిక సంప్రదాయాలు గల పార్టీ అయినప్పుడు, ముఖ్యమంత్రికి వివేకం లేకున్నా తక్కినవారికైనా ఉండనక్కరలేదా? తక్కిన అందరికీ కాకపోయినా కొందరికైనా? కొందరు మంత్రులు, కొందరు పార్టీ నాయకులకు? వీరందరికి మించి ఢిల్లీ పెద్దలకు? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరు వల్ల ప్రభుత్వ పాలన భ్రష్టమవుతూ, కాంగ్రెస్ ప్రతిష్ఠ నానాటికి అడుగంటుతుండగా వీరంతా ఏమి చేస్తున్నట్టు? పరిస్థితులు ఇదేవిధంగా కొనసాగితే, ఆ ముఖ్యమంత్రి అనే అతిథి పాత్రధారుని మాట ఎట్లున్నా చివరికి పార్టీతో పాటు తమ పడవ కూడా మునుగుతుందనే ప్రమాదాన్ని గ్రహించలేని వారా వీరంతా? గత ఏడాదిన్నరగా రేవంత్‌రెడ్డి పరిపాలన, వ్యక్తిగత వ్యవహరణ ఏ విధంగా ఉన్నాయో రాష్ట్ర ప్రజలతో పాటు కాంగ్రెస్ వాదులు, పార్టీ అధిష్ఠానం గమనిస్తున్న విషయమే. వారు గమనిస్తున్నారనేందుకు అనేక సూచనలు కనిపిస్తున్నాయి కూడా. మంత్రులు ఆయనతో క్యాబినెట్‌లోనే విభేదించటం, బయట తమ వారి మధ్య విమర్శించటం, ఎమ్మెల్యేలు తలలు పట్టుకోవటం, కార్యకర్తలూ పార్టీ అభిమానులైతే నిట్టూర్పులూ, ప్రజల వద్ద తాము సైతం వాపోవటం వంటివి ఈ సరికి సాధారణ దృశ్యాలైపోయాయి. రేవంత్‌రెడ్డి వంటి స్వభావం గలవారు, అధికారాన్ని ఆశ్రయించి లాభపడటం తప్ప పార్టీతో ఎటువంటి అనుబంధం లేనివర్గాలు మాత్రం ఆయన కోసం గొంతులు చింపుకొని చిందులు వేయటం కనిపిస్తున్నది. ఇక ఢిల్లీ నాయకత్వం విషయానికి వస్తే, పార్టీకి రేవంత్‌రెడ్డి ఒక గుదిబండగా మారారన్నది వారికి అర్థమైందని చెప్పేందుకు రెండే రెండు దృష్టాంతాలు మాత్రం చెప్తే సరిపోతుంది. ఒకటి, పార్టీకి మకుటం లేని మహారాజైన రాహుల్‌గాంధీ తనకు ఎన్నిసార్లు ఢిల్లీకి తిరిగినా కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవటం. ఆ స్థితి, లేదా దుస్థితి కూడా అంతకుముందు కూడా ఉండగా, ఇటీవల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఆయన కుటుంబంతో సహా ఆహ్వానించి, తెలంగాణ భవన్‌లో చెమటలు కక్కుతూ ఎదురుచూస్తుండిన ముఖ్యమంత్రికి ఆహ్వాన తిరస్కార సత్కారం చేయటం పుండు మీద కారం చల్లినట్టు చేసింది. ఆయనకు గల గౌరవం, స్థానం ఎటువంటివో ప్రజలకు సరేసరి కాగా, కాంగ్రెస్‌లో ఆబాలగోపాలానికి ఇన్నాళ్లలో మరెప్పుడూ లేనంతగా కొట్టవచ్చినట్టు అర్థమైంది. ఇప్పుడు మంత్రివర్గ విస్తరణలోనూ తన మాట చెల్లలేదు. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టెడ్ కంపెనీల స్టాక్ సూచీల ఎగుడు దిగుడులు మనకు రోజువారీగా రిపోర్టు అయినట్టు, నాయకుల స్టాక్ సూచీలు తెలిసే పద్ధతి లేదుగానీ, ఉండి ఉంటే ఆ రోజున రేవంత్ రెడ్డి సూచీ ఎంత పతనమైందో తెలిసేది. పాశ్చాత్య దేశాలలో 'ప్యూ' (పీఈడబ్ల్యూ) వంటి ప్రజాభిప్రాయ సేకరణ సంస్థలు ప్రతి ముఖ్యమైన అంశంపై, పరిణామంపై ఎప్పటికప్పుడు సేకరణలు జరిపి ఫలితాలను ప్రకటిస్తుంటాయి. భారతదేశంలో రకరకాల సంస్థలు అనేకం ఉన్నాయి. ఎన్నికలతో సంబంధం గలవి



కూడా ఉన్నాయి. కానీ, ఎందువల్లనో 'ప్యూ' తరహావి లేవు. ఉండినట్టయితే, రేవంత్ రెడ్డి స్టాక్ ఆ రోజున ఎంత పతనమైందో తెలిసేది. అసాంఘిక శక్తుల వ్యక్తిత్వాలు ఎప్పుడైనా బలమైనవే అయినట్టు, రేవంత్‌రెడ్డి వంటి నేపథ్యం గల రాజకీయ నాయకులలోనూ అటువంటి బలం కనిపిస్తుంటుంది. తమ వల్ల ప్రభుత్వానికి, పార్టీకి, ప్రజలకు ఎన్ని నష్టాలు జరిగినా, ఎన్ని విమర్శలు వచ్చినా, రేవంత్‌రెడ్డి వంటివారు తమను తాము మార్చుకోకపోవటం, లేదా మార్చుకోలేకపోవటం అటువంటి వ్యక్తిత్వాలకు గల బలంలోని బలహీనత. ఇక్కడ అర్థం కావలసిన విషయాలు రెండున్నాయి. అటువంటి బలం కాంగ్రెస్ పార్టీకి ఒక ప్రత్యేక పరిస్థితిలో అవసరమైంది. తెలంగాణలో పార్టీ వరుసగా రెండు సార్లు అధికారంలోకి రాలేకపోయిన సమయంలో, రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులలో ఒక దాదా వలె మాట్లాడి ప్రవర్తించి అధికారం ఆశ కల్పించగల వారు ఎవరూ కనిపించలేదు అధిష్ఠానానికి. హిమాచల్, కర్ణాటక తర్వాత ఇంకొక రాష్ట్రంలోనైనా అధికారం రాకపోతే పరువు నిలిచేటట్టు లేదు. అందుకోసం 'ఎటువంటి' వాడైనా సరేననుకున్నారు. అట్లా అనుకోవటానికి, రేవంత్ రెడ్డి తరహా 'బలా'నికి సరిపోయింది. అందుకు అలవిగాని హామీలను హిమాచల్, కర్ణాటక తరహాలో తోడు చేసుకున్నారు. అంతవరకు అంతా బాగున్నది. లక్ష్యం నెరవేరింది. ఆ తర్వాత రేవంత్‌రెడ్డి పరిపాలన, వ్యక్తిగత వ్యవహరణ సవ్యంగా ఉండినట్టయితే ఎవరికీ ఏ సమస్య ఉండకపోయేది. రెండవ కోణం రుణాంశ అయినందున మొదటి కోణపు ధనాంశను నెగేట్ చేసి శూన్యస్థితికి నెట్టివేసింది.. కానీ ఆయన దిద్దుబాటుకు బదులు మరింత రెచ్చిపోయారు. పైన చెప్పుకొన్న తరహాలో ఆయన వంటి వ్య క్తిత్వం గలవారు సర్వసాధారణంగా అనుభవాల ను బట్టి దిద్దుబాటు చేసుకునే బదులు మరింత రెచ్చిపోతుంటారు. తమ 'బలా'నికి అదే నిదర్శనమని నమ్ముతారు. మానసికతలు, వ్యక్తిత్వాల రీ త్యా ఇటువంటి వారు ఒక తరగతి. వారు ఒక వయసు తర్వాత మారటం చాలా అరుదు. రేవం త్ ఇక మారడని కాంగ్రెస్ వారే అంటున్నారు. అందువల్ల, నిర్ణయించుకోవలసింది వారి ఉనికికి బాధ్యులైనవారు. మరొక విధంగా చెప్పాలంటే వారిని భరించేవారు. ప్రజలను ఎక్కడ కదిలించినా ఒక్క రోజు కూడా భరించలేమని అంటున్నారు. ఇంకా మూడేండ్లు భరించాలా అని బాధపడుతున్నారు. నిర్ణయం అంతవరకు వారి చేతుల్లో లేదు. కానీ, పార్టీ చేతిలో ఉంది. ఉద్దేశం తనను తప్పించాలని కాదు. కానీ, సరిదిద్దాలని. ఆయన తనను తాను సరిదిద్దుకోనప్పుడు, కనీసం అటువంటి ఆలోచనైనా ఉన్నట్టు కనిపించనప్పుడు, ఆ బాధ్యతను పార్టీ తీసుకోక తప్పదు. పార్టీ అనే మాటలోకి మంత్రివర్గ సభ్యులు, పీసీసీ, సీనియర్ నాయకులు, ఇతర నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానుల నుంచి అంతిమంగా ఏఐసీసీ నాయకత్వం వరకు వస్తారు. వివేకం రేవంత్‌రెడ్డికి లేకపోయినా, పార్టీ శ్రేయస్సు దృష్ట్యా తక్కినవారికైనా ఉండాలి. కానీ, కనిపిస్తున్నదేమంటే, పైన అన్నట్టు కొందరు రేవంత్‌రెడ్డి వల్ల, పార్టీ అధికారంలో ఉండటం వల్ల కలిగే రకరకాల ప్రయోజనాలు పొందటం కోసమని అసలేమీ మాట్లాడటం లేదు, లేదా తనకు మద్దతుగా గొంతులు చించుకొని చిందులు వేస్తున్నారు. కొందరు రేవంత్‌రెడ్డి ఎంత అప్రతిష్టపాలై తొందరగా పోతే తమకంత అవకాశాలు వస్తాయనుకుంటున్నారు. కొందరు జనాంతికంగా మాట్లాడుకోవడం తప్ప మౌనం వహిస్తున్నారు. ఢిల్లీ నాయకులేమో ఈయన వల్ల కలిగే ప్రయోజనాల కారణంగా సగం సగం మాట్లాడటం, తమ నిరసనను సగం సగం చూపడం తప్ప, విషయం చేయి దాటకుండా ఉండేందుకు, చివరికి పుట్టి మునగకుండా జాగ్రత్త పడటానికి చేయవలసిందేమిటో చేయడం లేదు. సాధారణ ప్రజల్లో అనేకులు మాత్రం, రేవంత్‌రెడ్డి ఇట్లాగే ఉండాలని, మళ్లీ ఎన్నికల దాకా పాలించాలని, అట్లయితేనే తను, కాంగ్రెస్ పార్టీ కూడా చిత్తు చిత్తుగా ఓడటం ఖాయమవుతుందని కోరుకుంటున్నారు. మరొక స్థాయిలో ఆలోచిస్తే, 140 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీలో నాయకులను, ముఖ్యమంత్రులను, చివరికి ప్రధానమంత్రులను, ఏఐసీసీ అధ్యక్షులను కూడా విమర్శలతో, అవసరమైన చర్యలతో క్రమశిక్షణలో పెట్టిన గొప్ప సంప్రదాయం ఉంది. ఇందిరాగాంధీ కాలం నుంచి అది జాతీయ స్థాయిలో భంగపడింది. ఆ తర్వాత పార్టీ బలహీనపడి అధికారాన్ని కోల్పోతూ, చీలుతూ కొత్త దశ ఆరంభమైంది. రాష్ట్రాల్లో పార్టీని గెలిపించగలవారి మాటకు దాదాపు ఎదురులేకుండా పోయింది. నిధుల సేకరణకు కూడా వారే ఆధారం కావడంతో వారు మరింత బలవంతులయ్యారు. ఇవే అనుపాతాల్లో కేంద్ర నాయకత్వాలు బలహీనపడసాగాయి. రేవంత్‌రెడ్డి వంటి వారిని అనీ అనలేని పరిస్థితి ఎదురుకావడం వెనుక ఈ పరిస్థితులన్నీ ఉన్నాయి. అవెట్లున్నా అంతిమ విశ్లేషణలో వివే కం లేని తనం వివేకం లేకపోవడమే.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710